ఫన్‌డే
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
16-7-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 167 పేజీలు: 12 వెల: 6.50

నేపాల్ ప్రధానిగా నాలుగోసారి కెపి శర్మ ఓలి ప్రమాణం

మళ్లీ మరుగుతున్న 'కావేరి': నేడు అఖిలపక్షం

5లో


డాక్టర్ కెఎల్‌రావు విగ్రహానికి నివాళులర్పిస్తున్న రామానాయుడు

## నదుల అనుసంధానానికి ఆద్యుడు కెఎల్ రావు

### 120వ జయంతి సభలో మంత్రి నిమ్మల

**విజయవాడ, జులై15,ప్రభాతవార్తప్రతినిధి:** నదుల అనుసంధానం ద్వారా దేశాన్ని సశ్యశ్యామలం చేయ వచ్చని చెప్పిన మహోన్నీయుడు డాక్టర్ కెఎల్‌రావు అని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు శ్లాఘించారు. ఆయన మన తెలుగువారు కావడం గర్వకారణ మన్నారు. విజయవాడలో కెఎల్‌రావు 120వ జయంతిని జలవనరులశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి నిమ్మల రామానాయుడు పూలదండను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిమ్మల మాట్లాడుతూ కెఎల్‌రావు స్పూర్తితో రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టు లన్నింటిని వేగవంతంగా పూర్తి చేస్తామ న్నారు. ఉమ్మడి ఎపికి మంచినీరు, సాగు >>2

# కబ్జా భూములు ఇక స్వాధీనం



సోమవారం భూములు,సహజవనరుల దోపిడిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న సిఎం చంద్రబాబు

### ఆ స్థలాలను సొంతదారులకు ఇప్పిస్తాం
### భూములు, సహజవనరుల దోపిడిపై శ్వేతపత్రం విడుదలచేసిన సిఎం చంద్రబాబు
### భూమివాక్కు సర్వేను రద్దుచేశాం
### గుజరాత్ తరహాలో లాండ్ గ్రాబింగ్ చట్టం తెస్తాం: ముఖ్యమంత్రి

**విజయవాడ, జులై15, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని దోపిడి చేసిన పెత్తందారుల పనిపడతా మని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.గత ఐదేళ్లలో అవకాశం ఉన్నంతవరకు సహజ వనరులను దోచుకుని తిన్నారన్నారు. చెరువులు, స్మశానాలు ఏవీ వదిలిపెట్టలేదన్నారు.రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టమన్నారు. మేము అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్రం దుస్థితి ఎలా ఉందో తెలియడానికే శ్వేత పత్రాలను విడుదల చేస్తున్నామన్నారు.జరిగిన అంశాలను జనంలోకి తీసుకుని వెళ్తున్నాం,వారి అభిప్రాయా లను పరిగణనలోకి తీసుకుని దొంగలపైన, అక్ర మార్కులపైన చర్యలుంటాయన్నారు.ఏ ఒక్కరిని వదిలిపెట్టమన్నారు.తప్పు చేసిన వారిపై కఠిన చర్యలుటాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు.అడవులను కూడా గత ప్రభుత్వం ధ్వంసం చేసిందని అన్నారు. భూముల పరిరక్షణ కోసం గుజరాత్ గ్రాబింగ్ చట్టం-2020 తరహా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌ను అమలులోకి తీసుకుని వస్తా మన్నారు.

గత ప్రభుత్వంలో సహజవనరుల దోపిడీపై సచివాలయంలో చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. గనులు, ఇసుక, కొండలు, ఇతర అంశాల్లో గత అయిదేళ్లలో చోటుచేసుకున్న పరిస్థితులను ఆయన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.గత ప్రభుత్వంలో జరిగిన వినాశనం గురించి చెప్పాలంటే ఉద్వేగం ఆగడం లేదన్నారు. భూములు, ఖనిజాలు, అటవీ సంపదను దోచేశారని విమర్శించారు. 'కొత్త విధానం ఏర్పాటు చేసుకొని మరీ దోపిడీ చేశారు. విశాఖ, ఒంగోలు, చిత్తూరులో భూకబ్జాలకు పాల్పడ్డారు. ఇళ్ల నిర్మాణం పేరుతో దందాచేశారు. 23 పార్టీ >>2

## కోడి కత్తి కేసు: శ్రీనివాసరావు బెయిలు రద్దుకు సుప్రీం తిరస్కృతి

**విజయవాడ,జులై15,ప్రభాతవార్తప్రతినిధి:** కోడికత్తి కేసులో నిందితుడు శ్రీనివాసరావు బెయిల్ రద్దు చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఎపి హైకోర్టు మంజూరు చేసిన బెయిల్ ఉత్తర్వులపై జోక్యానికి అత్యున్నత న్యాయస్థానం అంగీకరించలేదు. 2019 ఎన్నిక లకు ముందు విశాఖ విమానాశ్రయంలో అప్పటి ప్రతిపక్ష నేత జగన్‌పై శ్రీనివాసరావు కోడికత్తితో దాడి చేశాడు. ఈ కేసును దర్యాప్తు చేసిన ఎన్ఐఎ నిందితుడిని అరెస్ట్ చేసింది. సుమారు ఐదేళ్ల జైల్లో ఉన్న శ్రీనివాసరావుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీన్ని రద్దు చేయా లంటూ ఎన్ఐఎ సుప్రీంకోర్టు ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ధర్మా సనం బెయిల్ రద్దుకు నిరాకరించింది.

## ఇసుక అక్రమ తవ్వకాలపై సుప్రీం విచారణ

### ఆగస్టు 2కు వాయిదా

**విజయవాడ, జూన్15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. అక్రమ తవ్వకాల వ్యవహారంపై రాష్ట్ర అఫిడవిట్ దాఖలు చేసింది. మరిన్ని వివరాలు కోర్టు ముందుంచేందుకు కొంత సమయం కోరింది. గతంలో అధికారులు దాఖలు చేసిన నివేదిక లపై అనుమానాలున్నాయని పేర్కొంది. వాస్తవాలు దాఖలు చేయలేదంటూ మీడియా లోనూ కథనాలు వచ్చాయని గుర్తుచేసింది. నివేదికలన్నీ పున:పరిశీలించి ఆధారాలతో వివరాలు సేకరిస్తామని తెలిపింది. పూర్తి వివరాలను కోర్టు ముందుంచుతామని ప్రభుత్వం తరపు న్యాయవాదులు చెప్పారు. మరోవైపు పూర్తిస్థాయి నివేదిక సమర్పణకు తమకూ సమయం కావాలని కేంద్రం కోరింది. 6వారాల సమయం కావాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ తెలిపింది. >>2

## ప్రధాని మోడీతో హేమంత్‌సోరెన్ భేటీ

**న్యూఢిల్లీ, జులై 15:** జైలు నుంచి విడుదయ్యాక జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సోమవారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీని తొలిసారి కలిశారు. సిఎం పదవి చేపట్టాక ప్రధానితో జరిగిన తొలి సమావేశం ఇది. ఈ యేడాది చివర్లో జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా మోడీని కలవడం చర్చనీ యాంశం అయింది. అయితే మోడీతో సమా వేశానికి సంబంధించిన ఫొటోలను సోరెన్ ఎక్స్‌లో షేర్ చేస్తూ మర్యాదపూర్వక భేటీ అని తెలిపారు. ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీని కూడా సోరెన్ కలిశారు. భూ కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరో పణలతో సోరెన్‌ను ఇడి అరెస్ట్ చేయగా జూన్ 29న జార్ఖండ్ హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అరెస్ట్ అయినప్పటి నుంచి ఆయన బిర్సా ముండా జైల్లో ఉన్నారు. ఈ కేసులో బెయిల్ కోసం సోరెన్ పలు న్యాయ స్థానాలను ఆశ్రయించారు. >>2

## కూటమి ఘనవిజయంలో జనసేన గెలుపే వెన్నెముక

- ప్రజలిచ్చిన విజయాన్ని దుర్వినియోగం చేయొద్దు
- అధికారిక కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులను దూరంగా ఉంచండి
- వారంలో ఒక రోజు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, కేంద్ర కార్యాలయంలో వినతులు స్వీకరించాలి
- జనసేన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సత్కారంలో అధ్యక్షుడు, డిప్యూటీ సిఎం పవన్

**అమరావతి, జులై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతదేశ రాజకీయ చరిత్రలో 'జనసేన'సాధించిన విజయం, రాజకీయ నిపుణులకు, రాజనీతి శాస్త్ర విభాగంలో ఒక కేస్ స్టడీ అయ్యిందని జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ అన్నారు. జాతీయస్థాయిలో తాను ఎక్కడికి వెళ్లినా నన్ను అమితితంగా గౌరవించటానికి జనసేన విజయం ఎంతోదోహదపడిందని అన్నారు. ఇటీవల ముఖేష్ అంబానీ కుమారుడి వివాహానికి వెళ్లిన సమయంలోనూ అక్కడి అతిథులు జనసేన 100 శాతం స్ట్రయిక్ రేట్ విజయాన్ని ప్రస్తావిస్తూ ఇది ఎలా సాధ్యమని అడగటం గొప్పగా అన్పించిందని పవన్ పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ విజయం ఓ గురుతర బాధ్యత అని మరువద్దని పేర్కొన్నారు. సోమవారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ తరపున ఎన్నికయిన లోక్‌సభ సభ్యులకు, శాసన సభ, శాసన మండలి సభ్యులకు పార్టీ అధ్యక్షుడు పవన్ ఆత్మీయ సత్కారం చేశారు.


సోమవారం జనసేన పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సిఎం పవన్‌ను సత్కరించిన పార్టీ ప్రజాప్రతినిధులు

ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం పవన్ మాట్లా డారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం జనసేన పార్టీ సీట్లను పరిమితం చేసుకుని ఎన్నికల బరిలో దిగిన పుడు చాలా మంది చాలా రకాలుగా మాట్లాడారని అన్నారు. మనంతీసుకున్న 21సీట్లు 175లో తక్కువే కావచ్చని, కానీకూటమి 164 చోట్ల విజయ దుందుభి మోగించటంలో ఆ 21 సీట్లే వెన్నెముక అయ్యాయని అన్నారు. క్షేత్ర >>2

## రాష్ట్ర ఆర్థిక శక్తిని మరింతగా పెంచాలి

### గత ప్రభుత్వ విధానాలతో ఐదేళ్లు నరకం

### విధ్వంసకర పాలన ఓ పీడకల: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని ఆర్థికంగా పరిపుష్టంగా చేసుకోవడం తక్షణ బాధ్యతగా పరిశ్రమిద్దామని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. సిఎం చంద్రబాబు అధికారం చేపట్టిన దగ్గర నుంచి వివిధ అభివృద్ధి పనులపై దాదాపు ప్రతి రోజు సంబంధిత అధికార యంత్రాంగంతో సమీక్షిస్తున్నారు.మూడు నుంచి నాలుగుశాఖలపై ఆయన కీలకంగా సమీక్షలు నిర్వహిస్తున్నారు.ఒక్కో సమీక్షా సమావేశాన్ని ఆయన సుమారు గంటపాటు నిర్వహిస్తున్నారు యందు ఆయా శాఖల పని తీరు తెలుసుకుని,ఆ తరువాత తాను మార్గదర్శనం చేస్తున్నారు.మొత్తం ఏడు శాఖలపై ఆయన శ్వేత పత్రాలు విడుదల చేస్తానని ప్రకటించారు. పోలవరం, అమరావతి, ఇంధనశాఖలపై ఆయన శ్వేతపత్రాలు ప్రకటిం చారు. మరో నాలుగు శ్వేత పత్రాలు ప్రకటించాల్సి ఉంది. అందుకే ఆయన రెవెన్యూ, ఆర్థిక శాఖ,ఆబ్కారీ,భూహక్కుల చట్టం,ఇతరంశాలపై సమీక్షలు కొనసాగిస్తున్నారు.రహదారి వ్యవస్థపై దృష్టి పెట్టారు.సోమవారం ఆయన గత ప్రభుత్వహాయంలో జరిగిన భూదందాలు, ఇతర అంశాలపై శ్వేత పత్రం విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన గత ప్రభుత్వ విధానాలను తప్పుపడుతున్నారు. ప్రజలు గత ప్రభుత్వ విధానాలతో అయిదేళ్ల పాటు నరకం అనుభ వించారు. అనేక ఇబ్బందులు పడ్డారు. దాదాపు విధ్వంసకర పాలన గత ప్రభుత్వం సాగించింది, మనం చేపట్టిన అభివృద్ధిని ఉద్దేశపూర్వకంగా రాక్షసత్వంతో నిర్వీర్యం చేసారు.ప్రజారాజధాని అమరావతిని శిధిలం చేసేందుకు ప్రయత్నించారు. పోలవరాన్ని ఒక్క అడుగుకు ముందుకు నడపలేదు. ప్రాజెక్ట్ నిర్మాణంపై ఒక అనిశ్చితితో కూడిన వాతా వరణం సృష్టించారు.వాళ్ళ చేతగాని తనాన్ని మన ప్రభుత్వంపై వేసి తప్పించుకోవాలని ప్రయత్నిం చారు. ఇప్పుడు మనం రాజధానిని నిర్మించుకో వాలి. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయాల న్నారు. అన్నింటికన్న ముఖ్యం విధ్వంసమై రాష్ట్రాన్ని మళ్లీ దారిలో పెట్టాలి. ప్రజలు మనల్ని నమ్మి మంచి ఎమ్మెల్యేలను ఎనుకున్నారు.వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్నారు.యువతకు ఉద్యోగాలు రావాలన్నారు. బడుగులకు న్యాయం చేయాలన్నా పుర, నగరపాలక సంస్థల కమిషనర్లతో పాటు ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళికా >>2

## ఉద్యోగుల నగదురహిత వైద్యానికి రూ. 5లక్షల సీలింగ్‌కు అడ్డంకులెందుకు?

### ఇహెచ్‌ఎఫ్‌లో ప్రముఖ ఆస్పత్రులు చేర్చండి!

**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** దాదాపు 7వేలమందివరకు శాశ్వత ఉద్యోగులు వివిధ విభాగాల్లో, వివిధ హోదాల్లో సేవలందిస్తున్నారు. రోజువారీగా 1.30లక్షల మంది వరకు వస్తున్న భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి, సంతృప్తికర సేవలందిస్తున్న ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో ఉద్యోగులు ఏదేని అనారోగ్యం బారిన పడితే నగదు రహిత వైద్యసేవలందడం గగనంగా మారిందని ఉద్యోగ సంఘాలనేతలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే వయసుమీరిన ఉద్యోగులు, పలురకాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న వాళ్ళు చిన్నచిన్న జబ్బులు బారిన పడితే వారికి తిరుపతిలోని కేంద్రీయ ఆస్పత్రి, స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో వైద్యం అందుతుంది. ఆపై ఏదేని తీవ్రమైన వ్యాధుల బారినపడితే ఈ ఆస్పత్రుల్లో మెరుగైన నాణ్యమైన వైద్యం అందకపోగా తెలుగురాష్ట్రాల్లోని కార్పొరేటర్ ఆస్పత్రులు, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లోని కార్పొరేట్ ప్రముఖ ఆస్పత్రుల్లో వైద్యం చేయించు కోవాలంటే ఉద్యోగులు సొంత డబ్బులు వెచ్చించు కోవాల్సిన పరిస్థితి వస్తోందని చెబుతున్నారు. పైగా ప్రస్తుతం టిటిడిలో నగదు రహిత వైద్యసేవలకోసం 3లక్షల రూపాయలు మాత్రమే పరిమితం ఉన్న సీలింగ్‌ను 5లక్షల రూపాయల వరకు పెంచాలని ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి చేస్తోంది. ఇహెచ్ఎప్‌లో ఉన్న ఆస్పత్రుల సంఖ్యను పెంచాలని, నగదు రహిత వైద్యసేవలకు తిరుపతిలోని అమర ఆస్పత్రి, అంకుర, డిబిఆర్, మదర్ ఆస్పత్రి, సంకల్ప, రష్, కెఆర్ ,రమాదేవి తదితక ఆస్పత్రులను ఇహెచ్ఎఫ్‌లోకి అందుబాటు లోకితీసుకురావాలని ఉద్యోగులు కోరుతున్నారు. అంతేగాక స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యసేవలనుండి మినహాయించి గతంలోలాగా ఉచిత వైద్యసేవంలదించాలని విజ్ఞప్తిచేస్తున్నారు. ఇప్పటికే టిటిడి నూతన ఇఒగా వచ్చి ,తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో పట్టుసాధించుకుంటున్న శ్యామలరావు ఉద్యోగుల సంక్షేమంపై దృష్టిపెటా లని ఇటీవల ఉద్యోగుల సంఘాలనాయకులు కలసి విజ్ఞప్తిచేశారు. శాశ్వత ఉద్యోగులతోబాటు మరో 12వేలమంది వరకు ఔట్‌సోర్సింగ్,సొసైటీ క్రింద సేవలందిస్తున్న ఉద్యోగులకు వైద్యసేవలను స్విమ్స్,బర్డ్‌లో నగదు రహితంగా అందించాలని కూడా తెరపైకి తీసుకువస్తున్నారు.

లక్షలమంది భక్తుల సంఖ్యకు తగ్గట్లు అంకిత భావంతో, సేవాభావ సేవలందిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వడం లేదని ఆవేదన వెలిబుసు న్నారు. సుమారు 10వేలమంది వరకు శాశ్వత ఉద్యోగులు ఎవరైనా అనారోగ్యంబారిన పడితే మెరుగైన వైద్యంకోసం అత్యాధునిక వైద్య చికిత్సలకు తిరుపతి స్విమ్స్‌ఆస్పత్రితోబాటు బర్డ్ ఆస్పత్రి, ఇంకా బెంగుళూరు. హైదరాబాద్, చెన్నై నగరాల్లో కార్పొరేట్ ఆస్పత్రులను రెఫరెల్ ఆస్పత్రులుగా గుర్తించారన్నారు.

## క్వారీలో ఘోర ప్రమాదం

### ముగ్గురు కార్మికుల మృతి

**కంచికచర్ల, జులై 15, ప్రభాతవార్త:** కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని దొనబండ కొండల్లోని క్రషర్ క్వారీలో సోమవారం ఉదయం పెను ప్రమాదం సంభవించింది. దోనబండ కొండపై క్వారీలో బండరాళ్లకు డ్రిల్లింగ్ చేస్తుండగా పెద్ద మొత్తంలో బండరాళ్లు జారి పడటంతో, ముగ్గురు క్వారీ కార్మికులు అక్కడిక్కడే దుర్మరణం చెందారు. ప్రోయిక్లెన్లు, పెద్ద పెద్ద మిషన్ల సహాయంతో బండరాళ్లను తొలగించి మృతదేహాలను వెలికి తీసే పనిలో క్వారీ యాజమాన్యం పోలీసులు అధికారులు నిమగ్నమయ్యారు. పొట్ట చేత పట్టుకొని వేరే రాష్ట్రాల నుంచి బతుకుతెరువు కోసం వచ్చిన కార్మికుల బతుకులు కొండల్లోని క్వారీ బండ రాళ్లకింద ఛిద్రమయ్యాయి. అత్యంతం విషాదకర ఈ దుర్ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కంచికచర్ల మండలం పరిటాల సమీపంలో దొనబండ పవన్ క్రషర్‌కి చెందిన క్వారీలో బ్లాస్టింగ్ పూర్తయింది. బ్లాస్టింగ్ అనంతరం ఏర్పడిన పెద్ద బండల స్లాబులను చిన్నవిగా బ్లాస్ట్ చేసేందుకు సోమవారం క్వారీకి చేరుకున్న నలుగురు కార్మికుల హోల్స్ పెడుతున్నారు. జి కొండూరు >>2

## గురుకులంలో గుబులు

### అర్ధరాత్రి విద్యార్థుల ఆర్తనాదాలు

### కలుషిత ఆహారంతో 136 మంది పిల్లలకు అస్వస్థత

### ఐదుగురి పరిస్థితి విషమం; అధికారులు, డాక్టర్ల నిర్లక్ష్యం


### గురుకుల ప్రిన్సిపాల్, వార్డెన్‌పై కలెక్టర్ వేటు


నాయుడుపేట గురుకుల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

**నాయుడుపేట, జులై 15 ప్రభాతవార్త:** సూళ్లూరుపేట నియోజకవర్గం పరిధిలోని గురుకులాలు తరచూ వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతున్నాయి. నిత్యం ఏదో ఒక సమస్యతో నాయుడుపేటలోని బాలుర గురుకులం వార్తల్లోకెక్కు తోంది. వివరాల్లోకి వెళితే.. నాయుడుపేట పట్టణం ఎల్ఎసాగరంలోని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఆదివారం అర్ధరాత్రి పలువురు విద్యా ర్థులు అస్వస్థతకు గురై అరుపులు కేకలతో అలమటించిన ఘటన సంచలనం రేకెత్తించింది. ఆదివారం రాత్రి 90 మందికిపైగా అస్వస్థతకు గురికాగా, ప్రస్తుతం ఆ సంఖ్య 136కి చేరుకుంది. వీరిలో ఐదుగురు పరిస్థితి విషమంగా మారింది. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి హుటాహుటిన నాయుడుపేట ప్రభుత్వాసు పత్రికి చేరుకుని విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

**కలుషిత ఆహారమే కారణం**

నాయుడుపేటలోని గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శనివారం రాత్రి తయారు చేసిన పూరీలను ఆదివారం ఉదయం పెట్టడమే కాకుండా, మధ్యాహ్నం వండిన చికెన్ కర్రీ రాత్రి కూడా పెట్టారని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు సైతం వాపోయారు. దీంతో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్‌అయి రాత్రినుంచి వాంతులు, విరేచనాలు అయ్యా యని తెలిపారు. కొంతమంది విద్యార్థులు మధ్యాహ్నం నుంచి అస్వస్థతకు గురవుతున్నా గురుకులం ప్రిన్సిపాల్ దాదాపీర్‌తో పాటు వార్డెన్ విజయభాస్కర్ విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయకుండా గోప్యంగా ఉంచారు. కానీ, విద్యా ర్థుల పరిస్థితివిషమంగా మారడంతో చేసేది లేక నాయుడుపేట లోని అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులకు సమాచారం అందించి గురుకులంలోనే >>2



సోమవారం సిఎం చంద్రబాబుతో పారిశ్రామికవేత్త జిందాల్ భేటీ అయిన దృశ్యం

# సిఎం చంద్రబాబుతో జిందాల్ భేటీ

**విజయవాడ,జులై15,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం నారా చంద్రబాబు నాయుడితో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఛైర్మన్ సజ్జన్ జిందాల్ సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో పారిశ్రామిక రంగ విస్తరణకు ముందుకు వచ్చేందుకు ఆసక్తి చూపే సంస్థలకు ప్రభుత్వం సహకరిస్తుందని జిందాల్‌తో సిఎం చంద్రబాబు తెలిపారు. పెట్టుబడులకు రాష్ట్రంలో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ఆ దిశగా ప్రతిపాదనలతో వస్తే సహకరిస్తామని వివరించారు. సజ్జన్‌కు అనుసరణగా పలువురు వివిధరంగాలకు చెందిన ప్రముఖులు సిఎం చంద్రబాబును కలుసు కున్నారు.

**నేడు ఢిల్లీకి చంద్రబాబు!**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం ఢిల్లీ వెళ్తున్నారు. ఆయన ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసి, రాష్ట్రానికి చెందిన పలు అంశాలపై కీలకంగా చర్చించే అవకాశం ఉందంటున్నారు. ఇటీవలే ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు రాష్ట్ర సమస్యలపై ప్రధాని నరేంద్రమోడీ, ఆర్థిక మంత్రినిర్మలా సీతారామన్, హోంమంత్రి అమిత్‌షాను కలుసుకుని పలు అంశాలపై చర్చించారు. తాజాగా ఇవే అంశాలపై సీఎం చంద్రబాబు అమిత్‌షాతో చర్చించే వీలుంది.

# ఆద్యుడు కెఎల్ రావు

>> నీరు అందించిన వ్యక్తి కెఎల్‌రావు అన్నారు. నాగార్జునసాగర్ వంటి అతిపెద్ద ప్రాజెక్ట్‌ను రాతితో కట్టారన్నారు. కెఎల్‌రావు ఆలోచనతో పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. పోలవరాన్ని వైఎస్సార్సీ నాయకులు నాశనం చేసారన్నారు. కేవలం గత ప్రభుత్వ అలసత్వం కారణంగానే డయాఫ్రంవాల్ నాశనం అయిందన్నారు. జగన్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఐదేళ్ళలో పూర్తి చేస్తామని చెప్పిందన్నారు. తీరా చూస్తే 20 ఏళ్ల వెనక్కునెట్టిందన్నారు. పోలవరంపై ఇప్పటికే సిఎం చంద్రబాబునాయుడు శ్వేత పత్రం విడుదల చేసారన్నారు. విదేశీ నిపుణలు అక్కడ పరిశీలించారన్నారు. వారు ప్రాథమిక నివేదికను కేంద్ర జలశక్తి సంఘానికి పంపారన్నారు. విదేశీ నిపుణలు సైతం కొత్తగా ఢయాఫ్రమ్‌వాల్ నిర్మించడం మంచిదంటున్నారన్నారు. ప్రాజెక్టుపై సమగ్ర నివేదికను అనుసరించి తదుపరి నిర్మాణాలు జరుగుతాయన్నారు. కెఎల్‌రావు జయంతిని తెలుగుదేశం ప్రభుత్వం గతంలో అధికారికంగా నిర్వహించిందన్నారు. ఆయన జయంతి ఇక మీదట అధికారికంగా జరుగుతుందన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కెఎల్‌రావు ఉమ్మడి కృష్ణాజిల్లా ముద్దుబిడ్డ అన్నారు. ఆయన విజయవాడ నియోజకవర్గం ఎంపీగా, కేంద్రమంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా ఇరిగేషన్ రంగంలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు.

# కబ్జా భూములు ఇక స్వాధీనం

>> కార్యాలయాల పేరుతో అక్రమాలకు పాల్పడ్డారు. వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలకు అసైన్డ్ భూములు అప్పగించారు. ల్యాండ్ టైటలింగ్ చట్టం పేరుతో భూ దోపిడీకి కుట్రపన్నారు." అని చంద్రబాబు మండిపడ్డారు. విశాఖలోని రామానాయుడు స్టూడియో భూములు కొట్టేసేందుకు విఫలయత్నం చేశారు. వృద్ధాశ్రమానికి ఇచ్చిన హయగ్రీవ ల్యాండ్స్‌ను కూడా కొట్టేశారు. దస్పల్లా భూములను కాజేసి ఇళ్లు కట్టారు. మాజీ ఎంపీ ఎంవీవీ అనేక భూ అక్రమాలకు పాల్పడ్డారు. ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ.101 కోట్ల ఆస్తి కాజేసేందుకు యత్నించారు. ఒంగోలు భూ కబ్జాలపై కేసులు నమోదు చేసి విచారణ చేపట్టాం. తిరుపతి, రేణిగుంటలోని మఠం భూములను కొట్టేశారు. తిరుపతి జిల్లాలో భూ అక్రమాలకు లెక్కేలేదు. 22-ఏ పెట్టి భూ అక్రమాలు చేశారు. చిత్తూరులో 782 ఎకరాలు కాజేసేందుకు ప్రయత్నించారు. పుంగనూరులో 982 ఎకరాలను పట్టా చేయించుకున్నారు. పేదవారి అసైన్డ్ భూములను లాక్కున్నారు. హౌసింగ్ కాలనీ ఎక్కడ రావాలో వైఎస్సార్సీ నేతలే నిర్ణయించేవారు. ముందే స్థలం కొనేవారు. అనేక రెట్ల పరిహారం కొట్టేసేవారు. గ్రామాల్లో ఉండే ఖాళీ భూములను ఆక్రమించారు. నివాసయోగ్యం కాని ఆ భూములను ఇళ్లకు కేటాయించారు. అక్రమంగా భవనాలు కట్టేశారు. ప్రశ్నించే వారిపై దాడులు చేశారు. 13,800 ఎకరాలను వైఎస్సార్సీ ప్రభుత్వం ఆ పార్టీ నేతలకు ధారదత్తం చేసింది. వైఎస్సార్సీ నేతలు తక్కువ ధరకు 40 వేల ఎకరాలు కొన్నారు. అధికారులను బెదిరించి భూములకు పట్టాలు తెచ్చుకునేవారు. అని చంద్రబాబు ఆరోపించారు. "భూహక్కు పత్రం పేరుతో ప్రచారానికి రూ.13 కోట్లు ఖర్చు చేశారు. భూముల రీసర్వే పేరుతో జగన్ చిత్రం ముద్రించుకున్నారు. ల్యాంగ్ టైటిలింగ్ చట్టం మేరకు ప్రైవేటు వ్యక్తులను నియమించవచ్చు. ఎంతో అహం భావంతో ల్యాండ్ టైటిలింగ్ చట్టం తెచ్చారు. ఆ చట్టం దురుద్దేశాలను ప్రజలు గ్రహించారు. ఒకసారి భూములను చెక్ చేసుకోవాలని ప్రజలను కోరుతున్నా. భవిష్యత్‌లో భూ కబ్జా చేయాలంటే భయపడేలా చేస్తాం. భూములు, ఆస్తులు కబ్జాకు గురైతే ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలి. గుజరాత్‌లో ఉన్న ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని ఇక్కడా తీసుకొస్తాం. తాము భూమి యజమానులమని కబ్జాదారులే నిరూపించుకోవాలి." అని చంద్రబాబు అన్నారు. మైనింగ్ క్వారీ లీజుల్లో అనేక అక్రమాలకు పాల్పడ్డారు. బెదిరింపులు, భారీ జరిమానాలతో అనేక గనులు కొల్లగొట్టారు. ఫస్ట్ కమ్ ఫస్ట్ నిబంధనలకు తూట్లు పొడిచారు. నిబంధనలు ఉల్లంఘించి గనులు తవ్వేశారు. అధికారులను డిప్యుటేషన్ పై తెచ్చుకొని అక్రమాలకు పాల్పడ్డారు. ఇసుక తవ్వకాల్లో ప్రైవేట్ ఏజెన్సీలను తెచ్చారు. అక్రమంగా భారీ యంత్రాలు వాడారు. తవ్వకాల కోసం నదులు, కాలువలపై రోడ్లు వేశారు. ఇసుక దందాను ప్రశ్నించే వారిపై అట్రాసిటీ కేసులు పెట్టారు. కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల్లో భారీ ఇసుక దందాలు జరిగాయి. వైఎస్సార్సీ నేతలకు కప్పం కట్టలేక అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇసుక దందాలో రూ.9750 కోట్లు కొట్టేశారు. కుప్పంలోనూ వదల్లేదు ఏ ప్రభుత్వంలోనైనా అటవీ, గనులశాఖను సాధారణంగా ఒక వ్యక్తికి ఇవ్వరు. కానీ, వైఎస్సార్సీ హయాంలో మాత్రం ఆరెండు శాఖలను ఒకే వ్యక్తికి అప్పగించారు. తూర్పుగోదావరి జిల్లాలో లేటరైట్ గనులను బలవంతంగా లాక్కున్నారు. ప్రకాశం జిల్లాలో 250 క్వారీలపై దాడులుచేశారు. కుప్పం నియోజకవర్గంలోనే అక్రమంగా గనులుతవ్వేశారు. దౌర్జన్యం, బెదిరింపులు, జరిమానాల పేరుతో గనులను దోపిడీ చేశారు. ఆఖరికి ద్రవిడ యూనివర్సిటీలో అక్రమంగా మైనింగ్ చేశారు.

చిత్తూరు జిల్లాలో టార్గెటెడ్ ఇన్‌స్పెక్షన్ల పేరుతో వేధించారు. గనుల కేటాయింపులో పారదర్శకత తీసుకువస్తామని చంద్రబాబుఅన్నారు. గనుల బాధితులు ముందుకు రావాలి. ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలి. అమరావతి రోడ్డుపై ఉన్న మట్టిని తవ్వుకొని పోయారు. ఎర్రచందనం దొంగ రవాణా కోసం అక్రమాలకు పాల్పడ్డారు. ఎర్రచందనాన్ని అక్రమంగా చైనాకు పంపారు. ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని తగ్గించారు. స్మగ్లర్లను ప్రోత్సహించారు. రుషికొండలో రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టారు. రుషికొండ కట్టడాలు, ప్రజధనాన్ని, దుర్వినియోగం చేయడమే. భీమిలి ఎర్రమట్టి దిబ్బల్ని పూర్తిగా మింగేశారు. ప్రభుత్వ ప్రైవేటు భూముల పరిరక్షణకు ప్రజలంగా కలిసి రావాలి. భూగర్భ ఖనిజ సంపద సమాజహితానికి వినియోగించాలి. అడవులను మింగేసిన అనకొండలను శిక్షిస్తాం అని చంద్రబాబు అన్నారు. విశాఖ రుషికొండ ప్రస్తుత స్థితి తనకు తీవ్ర బాధను కలిగిస్తుందన్నారు. ఈ ప్రాంతాన్ని టూరిజం స్పాట్ చేయాలనుకున్నా, చివరికి దారుణంగా మార్చేసారు. ఇక్కడ ప్యాలెస్‌లు రూ.500కోట్లుపైగా ఖర్చు పెట్టి కట్టారు, వాటిని ఏం చేయాలో పాలుపోనీ పరిస్థితి అన్నారు. రాష్ట్రంలో ఏఒక్కరి భూమి ఎక్కడిపోదు, ఎవ్వరు ఆక్రమించుకోలేరు. గత ప్రభుత్వంలో భూములు కోల్పోయిన వారంతా ధైర్యంగా ఉండాలన్నారు. వారు తమను జరిగిన అన్యాయం ఫిర్యాదు చేస్తే భూములు తిరిగి ఇప్పిస్తామన్నారు. నన్ను ఎవ్వరు బెదిరించలేరన్నారు. తాను ఎవ్వరికి భయపడనన్నారు. రాష్ట్రమంత్రులు అనగాని సత్య ప్రసాద్, కొల్లు రవీంద్ర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన హేమంత్ సోరెన్

# హేమంత్‌సోరెన్ భేటీ

>> ఎన్నికల వేళ ప్రచార నిమిత్తం బెయిల్ ఇవ్వాలని సుప్రీంకోర్టును కోరినప్పటికీ ఉపశమనం లభించలేదు. బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన జార్ఖండ్ హైకోర్టు జూన్ 13న తీర్పు రిజర్వ్ చేసింది. జూన్ 29న బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ రొంగొన్ ముఖోపాధ్యాయ తీర్పు ఇచ్చారు. రూ.50వేల చొప్పున రెండుపూచీకత్తులు సమర్పించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆధారాలను పరిశీలిస్తే ఆయన ఏనేరానికి పాల్పడలేదు. బెయిల్‌పై ఉన్నప్పుడు నేరంచేసే అవకాశాలు కూడా లేవు. అందుకే ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నాం అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. జైలు నుంచి విడుదలైన పక్షం రోజుల్లోనే ఆయన ప్రధాని మోడీని కలవడం చర్చలకు దారి తీసింది. జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు షెడ్యూల్‌కి రెండు నెలల ముందే అక్టోబర్‌లో జరిగే అవకాశం ఉంది. హర్యానా, మహారాష్ట్రకు అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరగనున్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో ఎన్నికలకు ముందు ఓటరు జాబితా నవీకరణ, సవరణ ప్రక్రియ ఒకే షెడ్యూల్‌లో కొనసాగుతుండగా, జార్ఖండ్‌లో కూడా అదే షెడ్యూల్‌ను అనుసరిస్తున్నారు.

# మరింతగా పెంచాలి

>> విభాగం అధికారులను ఇందులో భాగస్వాములను చేశారు. 2019లో ప్రారంభించిన క్యాంటీన్ల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది. క్యాంటీన్ల పునరుద్ధరణకు పాత డిజైన్ ప్రకారం భవన నిర్మాణ పనులకు మున్సిపల్ ఇంజినీర్లు, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో కలిసి కమిషనర్లు అంచనాలు సిద్ధం చేయాలి. ఇప్పటికీ భవన నిర్మాణాలు జరగని క్యాంటీన్లకు కొత్తగా పనులు చేపట్టేందుకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కమిషనర్లు స్థలాలను ఎంపికచేయాలి. కాంటీన్ భవన నిర్మాణ పనులు, కొత్త పరికరాలు, సాఫ్ట్‌వేర్ సమీకరణ, ఇతర మౌలిక సదుపాయాలకు ఏజెన్సీలతో చేసుకున్న ఒప్పందాలకు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవాలి. మిగిలిన క్యాంటీన్ భవనాల నిర్మాణ పనుల కోసం టెండర్లు పిలిచి గుత్తేదారు సంస్థలతో అగ్రిమెంట్ చేయాలి. త్వరలో 100 అన్న క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో కార్యచరణ జరుగుతుందన్నారు. రాష్ట్రానికి అన్ని రంగాల్లోను పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా పలు పరిశ్రమల సమాచారం, మన పొరుగు రాష్ట్రాల్లో పెట్టుబడులను ఆకర్షించడానికి అనుసరిస్తున్న విధానాలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమాచారాన్ని విధిగా తనకు తెలియజేయాలన్నారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్న విదేశీ విద్యాసంస్థలు, కార్పొరేట్, బిజినెస్ రంగాల్లో పరిణామలన్నింటినీ తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ముంబై, ఢిల్లీ కేంద్రంగా వెలువడే ఆర్థిక, వ్యాపార, పెట్టుబడుల వ్యవహారాల వార్తలను రిపోర్ట్ చేసే జాతీయస్థాయి వార్తాపత్రికలను రోజూ ఉదయం తన డ్యాష్‌బోర్డులో పెట్టాలని నిర్దేశించారు. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను చంద్రబాబు సిద్ధం చేస్తున్న క్రమంలో ప్రతి అంశాన్ని కీలకంగా తీసుకుంటున్నారు. ఈ లక్ష్యాల సాధన కోసం సభను సజావుగా నడిపించుకోవాలన్నారు. పోలవరం పూర్తయితే రాష్ట్రం మొత్తానికి నీరు వస్తుందనే ఉద్దేశంతో దానిని పూర్తి చేసేందుకు ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. పోలవరం పూర్తయితే రాయలసీమ రతనాల సీమగా మారుతుందన్నారు. అందు కోసం విభజన చట్టం తోడ్పాటు తీసుకున్నామన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 306641
2nd Prize Rs.7000/- 78685
3rd Prize Rs.3500/-
19471 21035 22430 35017 39698
56491 63995 87574 94250 97162
4th Prize Rs.200/-
0060 1273 2012 2325 3381
3936 4364 4870 7516 8351
5th Prize Rs.100/-
1887 3288 3656 4190 5249
5319 6643 7198 8799 9255
6th Prize Rs.50/-
0105 1305 2608 4647 6594 8248
0239 1311 2628 4727 6666 8282
0243 1369 2798 4756 6729 8338
0310 1456 2970 4761 6746 8448
0344 1595 3077 4968 6780 8472
0412 1749 3250 5064 7146 8742
0498 1792 3317 5144 7270 8766
0621 1863 3814 5414 7337 8883
0654 1929 4047 5625 7369 9429
0687 1946 4147 5643 7378 9484
0839 2025 4263 5761 7568 9796
0841 2118 4293 5837 7613 9831
0962 2193 4302 5949 7709 9865
0968 2337 4319 5968 7719 9932
1000 2340 4379 6039 7735 9961
1040 2357 4389 6142 7882
1103 2510 4404 6466 8083

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 407652
2nd Prize Rs.7000/- 43852
3rd Prize Rs.3500/-
01839 02545 26584 34851 35078
39267 46606 56450 76673 98013
4th Prize Rs.200/-
0834 1784 2137 2471 6651
7579 8076 8837 9589 9825
5th Prize Rs.100/-
1580 2996 6601 6649 6656
6812 6830 7016 9604 9890
6th Prize Rs.50/-
0136 2738 3686 5440 6412 8801
0230 2751 3698 5461 6560 8986
0379 2765 3706 5562 6596 9055
0388 2872 3999 5583 6686 9195
0855 2925 4019 5592 6733 9205
0897 2954 4260 5726 7059 9213
1677 2997 4280 5730 7424 9310
2018 3029 4376 5753 7677 9311
2239 3030 4378 5802 7765 9322
2264 3038 4634 5911 7848 9398
2301 3338 4904 5936 8014 9415
2395 3346 4946 5990 8069 9519
2421 3439 5012 6113 8247 9753
2438 3443 5072 6180 8305 9841
2474 3485 5343 6201 8336 9871
2476 3620 5388 6274 8478
2685 3633 5412 6353 8717

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/07/2024
M.R.P. ₹.2/-

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 872744
2nd Prize Rs.7000/- 65675
3rd Prize Rs.3500/-
10360 36259 39898 55005 59669
76250 79956 88303 90882 95891
4th Prize Rs.200/-
1409 2611 3135 4844 5605
6890 7000 8241 9156 9640
5th Prize Rs.100/-
0525 1486 1589 2635 3283
4501 7092 7300 8009 8207
6th Prize Rs.50/-
0125 2475 4387 5976 7414 9073
0135 2513 4390 6019 7590 9082
0423 2810 4572 6150 7639 9273
0649 2831 4600 6193 7641 9280
1045 2986 4602 6265 7732 9317
1237 3023 4787 6295 7836 9328
1255 3144 4934 6518 7950 9493
1295 3151 5016 6791 8158 9497
1571 3294 5050 6835 8233 9560
1580 3351 5184 6850 8279 9703
1637 3389 5284 6872 8484 9902
1777 3551 5333 6963 8635 9903
1815 3675 5476 7053 8655 9938
2030 3747 5567 7083 8746 9989
2129 3899 5715 7250 8751 9998
2434 4321 5752 7274 8785
2441 4347 5965 7363 8816

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 994862
2nd Prize Rs.7000/- 30155
3rd Prize Rs.3500/-
05531 12014 19035 31872 38088
47375 50621 61151 72620 81518
4th Prize Rs.200/-
0135 1946 2141 2355 3065
3107 4831 5449 7071 7195
5th Prize Rs.100/-
0993 1594 3303 4803 4875
5678 6179 6493 7362 8134
6th Prize Rs.50/-
0014 1042 2629 3914 5918 8108
0054 1216 2661 3925 5957 8299
0058 1242 2673 4075 6241 8503
0143 1526 2679 4436 6365 8570
0157 1636 2745 4467 6477 8770
0162 1732 2758 4510 6783 8850
0329 1745 2883 4513 7111 8991
0468 1826 2946 4636 7492 9068
0497 1830 2950 4838 7538 9469
0579 2017 2974 5182 7663 9504
0599 2026 3058 5234 7716 9506
0779 2203 3069 5361 7759 9541
0792 2292 3311 5582 7880 9629
0874 2399 3466 5589 7925 9731
0931 2438 3765 5618 7955 9988
0947 2440 3899 5731 8034
1011 2556 3904 5747 8068

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 128613
2nd Prize Rs.7000/- 34877
3rd Prize Rs.3500/-
01539 15139 17892 18182 31202
32513 38526 79600 94024 95490
4th Prize Rs.200/-
0847 0972 2894 4081 5974
6213 7456 7606 7759 9009
5th Prize Rs.100/-
0290 2017 2344 3554 4916
6131 6167 6690 7207 8700
6th Prize Rs.50/-
0019 2149 3882 5037 7064 8649
0214 2232 3921 5197 7071 8903
0352 2404 4036 5492 7126 8928
0546 2418 4132 5666 7173 8944
0576 2430 4155 5765 7306 8996
0680 2518 4247 5807 7374 9086
0848 2551 4251 5875 7435 9278
0870 2755 4270 5958 7447 9293
0879 2837 4309 5968 7469 9340
0938 3102 4351 6035 7542 9395
0997 3204 4438 6223 7802 9625
1184 3214 4476 6235 7864 9778
1371 3256 4488 6348 7881 9890
1817 3413 4775 6478 8241 9955
1839 3563 4789 6528 8269 9965
1924 3786 4962 6542 8365
1978 3832 4969 6941 8452

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 916975
2nd Prize Rs.7000/- 81561
3rd Prize Rs.3500/-
04856 09735 57470 70202 83392
88404 90183 92837 96198 99979
4th Prize Rs.200/-
1004 1294 1439 3366 3919
5687 6106 9340 9584 9927
5th Prize Rs.100/-
0074 0144 0220 0901 0935
1594 3821 3976 5244 8636
6th Prize Rs.50/-
0008 2476 4189 5239 7291 8785
0285 2520 4266 5283 7433 8831
0560 2792 4268 5286 7496 8871
0678 2800 4359 5366 7826 8875
0728 2824 4377 5437 7842 8903
0760 2861 4505 5456 7861 8921
0812 3079 4609 5469 7961 8989
0921 3138 4643 6126 7980 9091
0929 3181 4684 6203 7989 9492
1029 3236 4709 6271 8002 9515
1456 3426 4783 6399 8117 9525
1616 3431 4995 6400 8129 9672
1866 3632 5001 6401 8146 9683
2128 3667 5005 6443 8340 9736
2190 3724 5027 6531 8452 9767
2272 4020 5089 6546 8458
2346 4127 5118 6727 8521

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 849497
2nd Prize Rs.7000/- 39706
3rd Prize Rs.3500/-
03017 03897 10051 17480 24200
30597 41624 44175 72630 78246
4th Prize Rs.200/-
0762 2681 3081 3307 3912
4622 5271 7625 9698 9790
5th Prize Rs.100/-
1228 3464 4799 4808 4995
5954 7403 7710 7782 8748
6th Prize Rs.50/-
0070 1580 2970 4456 6024 8399
0152 1680 3088 4473 6209 8466
0242 1695 3111 4484 6223 8673
0368 1883 3112 4704 6344 8741
0372 1940 3113 4756 6754 8760
0415 2004 3197 4871 6818 8923
0506 2037 3320 5029 6935 9073
0578 2389 3363 5038 7076 9083
0741 2433 3381 5096 7088 9294
0743 2451 3423 5164 7163 9318
0759 2487 3557 5426 7195 9434
0798 2496 3563 5579 7199 9617
0914 2605 3603 5628 7526 9645
1071 2706 3845 5666 7596 9895
1237 2807 3960 5738 7786 9999
1518 2857 4030 5790 8054
1531 2898 4151 5865 8334

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 256638
2nd Prize Rs.7000/- 48849
3rd Prize Rs.3500/-
03118 06828 19564 25650 32810
42750 76143 86945 96374 98933
4th Prize Rs.200/-
3053 4132 4222 4229 4373
6107 6624 6899 6965 8435
5th Prize Rs.100/-
0120 0917 0978 1487 1984
2219 5991 6272 7987 8319
6th Prize Rs.50/-
0075 2124 3503 5432 6696 8414
0117 2206 3610 5607 6716 8445
0119 2278 3856 5804 6721 8645
0206 2335 4021 5879 6731 8859
0426 2337 4084 5886 6890 8861
0600 2405 4097 5891 7044 8956
0650 2493 4118 5949 7047 9047
0779 2512 4158 6071 7174 9079
1256 2513 4637 6113 7224 9248
1309 2517 4826 6115 7248 9370
1433 2585 4949 6117 7287 9415
1502 2648 5119 6153 7314 9661
1545 2837 5165 6204 7697 9790
1553 2936 5204 6296 7773 9844
1611 2995 5323 6334 7789 9852
1860 3321 5333 6490 8079
1894 3402 5374 6623 8163

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:15/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- NC 164139
2nd Prize Rs.1000000/- 788357
3rd Prize Rs.7000/- 64130
4th Prize Rs.3500/-
00876 04081 33512 36674 46573
58167 62041 66716 81756 90048
5th Prize Rs.200/-
0494 3596 3897 4195 4226
5279 5480 5733 7594 9953
6th Prize Rs.100/-
0381 0739 1000 2517 4004
4672 5247 5557 8166 8344
7th Prize Rs.50/-
018 031 228 286 388
505 611 742 832 962
8st Prize Rs.100000/- 164139
9st Prize Rs. 50000/- 64139
10st Prize Rs. 30000/- 4139
11st Prize Rs. 1000/- 139
12st Prize Rs. 100/- 39
13st Prize Rs. 10/- 9

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- FH 745596
2nd Prize Rs.1000000/- 955745
3rd Prize Rs.7000/- 39906
4th Prize Rs.3500/-
02626 09754 14829 32266 36632
59350 69275 73191 83928 98229
5th Prize Rs.200/-
1264 1904 4787 5662 5678
6404 7360 7470 8579 9135
6th Prize Rs.100/-
0260 1212 2079 3489 3829
6644 7207 7678 8544 9842
7th Prize Rs.50/-
060 132 234 349 513
552 603 613 853 890
8st Prize Rs.100000/- 745596
9st Prize Rs. 50000/- 45596
10st Prize Rs. 30000/- 5596
11st Prize Rs. 1000/- 596
12st Prize Rs. 100/- 96
13st Prize Rs. 10/- 6

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 761534
2nd Prize Rs.7000/- 94778
3rd Prize Rs.3500/-
15884 26638 37142 48532 48843
59674 59924 61733 72612 83210
4th Prize Rs.200/-
0941 1116 1369 2684 3972
3989 6186 6962 7168 9335
5th Prize Rs.100/-
0566 1052 2225 3259 3315
3773 4340 8141 8241 9576
6th Prize Rs.50/-
0083 1553 3739 5243 6927 8614
0138 1555 3757 5337 7056 8767
0173 1573 3759 5488 7191 8780
0179 2134 3817 5597 7303 8863
0227 2251 3937 5612 7318 9002
0426 2358 3951 5614 7342 9083
0643 2548 3957 5703 7417 9165
0673 2667 4155 5872 7650 9262
0677 2713 4392 5940 7652 9427
0760 2755 4445 5948 7774 9653
0799 3021 4450 6002 7801 9672
0905 3252 4461 6265 7953 9681
0946 3332 4467 6441 7982 9693
0962 3441 4659 6690 8126 9822
1087 3601 4800 6785 8313 9828
1330 3602 5156 6874 8400
1535 3730 5208 6906 8593

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 647105
2nd Prize Rs.7000/- 58186
3rd Prize Rs.3500/-
14272 25560 25956 36507 47816
58713 69998 71911 82594 93221
4th Prize Rs.200/-
0782 0958 2177 3006 5320
5406 5700 6634 7900 9125
5th Prize Rs.100/-
0148 3613 4047 5094 5184
6457 6924 7106 9740 9972
6th Prize Rs.50/-
0037 1857 4019 4986 6580 8568
0125 1964 4100 5049 6725 8689
0158 2632 4118 5308 6901 8743
0175 2653 4141 5337 6965 8901
0325 2665 4267 5402 7020 8950
0382 2830 4289 5417 7286 8991
0444 2876 4332 5498 7421 9162
0544 3199 4349 5599 7478 9445
0753 3219 4352 5728 7527 9487
0995 3338 4448 5730 7717 9492
1023 3439 4477 5907 7834 9607
1076 3453 4610 5957 8072 9699
1299 3474 4679 6061 8107 9701
1323 3563 4758 6250 8128 9824
1704 3601 4839 6277 8245 9987
1714 3815 4847 6476 8273
1767 3831 4868 6561 8335

# జనసేన గెలుపే వెన్నెముక

>>స్థాయిలో ప్రజలు జనసేన తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారని తెలిపారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎంతో విశ్వాసంతో పాటు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అన్నారు. వాటిని మనమంతా సమష్టిగా పనిచేసి ప్రజలకు ఉజ్వల భవిష్యత్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

**మన బలం 20శాతానికి పెరిగింది:**

పొట్టి శ్రీరాములు, డొక్కా సీతమ్మ వంటి మహనీయుల సేవలు మనం మర్చిపోతే కృతఘ్నులుగా మిగిలిపోతామన్నారు. అలాంటి మహనీయుల ప్రేరణతోనే ఏ పదవీ ఆశించకుండానే రాజకీయ ప్రయాణం మొదలుపెట్టానని అన్నారు. ఈ ప్రయాణంలో ఇప్పటివరకు అధికారం చూడలేదని, ఇపుడు కూటమి ప్రభుత్వంలో కీలకమైన శాఖలను తీసుకున్నామని అన్నారు. ఈ శాఖల్లో తగిన విధి, విధానాలు నిర్ణయించి శాఖలను పటిష్టంగా తీర్చిదిద్దిన తర్వాత ఈబాధ్యతలు కూడా తగిన విధంగా అప్పగిస్తానని అన్నారు. ప్రధాని మోడీతో ఏంమాట్లాడాలని ఇటీవల పార్టీ ఎంపిలు అడిగారని, 140 కోట్ల మంది భారతీయుల బరువు మోసే ఆయనకు మన తరపున బరువు దించే అంశాలే మాట్లాడిరావాలని సూచించానని అన్నారు. ప్రధాని మోదీతో అవసరం అయిన సందర్భంలో కచ్చితంగా 5 కోట్ల ఆంధ్రుల కోసం మాట్లాడతామని అన్నారు.

**అధికార కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులను దూరంగా ఉంచండి**

పార్టీని పటిష్టం చేయడానికి ఎవరి స్థాయిలో వారు బలంగా పనిచేయాలన్నారు,. నియోజకవర్గస్థాయి నాయకులు కూడా ఆయా నియోజకవర్గాల్లో జనవాణి నిర్వహించాలని అన్నారు. జనసేన పార్టీ నుంచి ఎన్నికయిన ప్రజాప్రతనిధులు అధికార దుర్వినియోగం చేస్తే సహించేది లేదన్నారు. ఇంట్లో కుటుంబ సభ్యులను అధికారిక కార్యక్రమాల్లో జోక్యం చేయనీయొద్దని అన్నారు.

**రెండు అనాధ శరణాలయాలకు కూరగాయలు, రూ.లక్ష చొప్పున విరాళం:**

ఆత్మీయ సత్కారంలో ప్రజా ప్రతినిధులకు పవన్ కూరగాయలతో చేసిన గుచ్ఛాలను అందజేశారు. ఈసందర్భంగా వారు అందజేసిన కూరగాయల గుచ్ఛాలను రెండు అనాధ శరణాలయాలకు విరాళంగా అందించారు. ఈసందర్భంగా కూరగాయల గుచ్ఛాలను ఇచ్చి మిమ్మల్ని పంపలేనని, అనాధ శరణాలయాల నిర్వాహకులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పు విరాళం అందజేశారు. కార్యక్రమంలో జనసేనపార్టీ మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎంపీలు తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు నిమ్మక జయకృష్ణ, లోకం నాగమాధవి, కొణతాల రామకృష్ణ, పంచర్ల రమేష్‌బాబు, సుందరపు విజయ్‌కుమార్, వంశీకృష్ణ యాదవ్, పంతం నానాజీ, బత్తుల బలరామకృష్ణ, దేవ వరప్రసాద్, గిడ్డి సత్యనారాయణ, బొలిశెట్టి శ్రీనివాస్, పులపర్తి రామాంజనేయులు, బొమ్మిడి నాయకర్, పత్సమట్ల ధర్మరాజు, చిర్రి బాలరాజు, మండలి బుద్ధప్రసాద్, ఆరణి శ్రీనివాసులు, ఆరవ శ్రీధర్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ సత్కారం అందుకున్నారు.

# సుప్రీం విచారణ

>> ఇప్పటికే తాము 7 జిల్లాల్లో తనిఖీలు జరిపి నివేదికను కోర్టు ముందుంచినట్లు చెప్పింది. మిగిలిన జిల్లాల్లోనూ తనిఖీలు జరిపేందుకు 6 వారాల సమయం కావాలని కోరింది. తమ ఆధారాలు పరిగణనలోకి తీసుకోవాలని పిటిషనర్ దండా నాగేంద్రకుమార్ విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న జస్టిస్ అభయ్ ఎస్ వోకా ధర్మాసనం విచారణను ఆగస్టు 2కు వాయిదా వేసింది. వాయిదా నాటికే అన్ని వివరాలను న్యాయస్థానానికి ప్రభుత్వం అందజేయాల్సి ఉంటుంది.

## వారం - వర్జ్యం

తేది : 16-07-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
దశమి రా.8.34
విశాఖ రా.2.13
వర్జ్యం ఉ.6.29-8.12
దు.ఉ.8.26-9.18 2) రా.12.07-12.59
శుభసమయం : ఉ.9.30-10.05,
సా.5.30-6.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృషభం :** మిత్రులతో కలిసి ఆనందంగా గడుపుతారు. విలువైన వస్తు ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. విలువైన ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

**సింహం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కన్య :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**తుల :** దూరపు బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. పరపతి పెరుగుతుంది.

**వృశ్చికం:** పనులు చకచకా సాగుతాయి. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు.

**ధనుస్సు:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. ఇంటాబయటా ప్రోత్సాహం.

**మకరం:** రుణ వత్తిడుల నుండి బయటపడతారు. ముఖ్య వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కుంభం:** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** ఆశ్చర్యకరమైన విషయాలు తెలుసుకుంటారు. మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఘోర ప్రమాదం

>>మండలం చెరువు మాధవరానికి చెందిన డ్రిల్లింగ్‌యజమాని బత్తుల దుర్గారాజ్, జికొండూరు మండలం చెవుటూరు గ్రామంలో నివసిస్తున్న ఒడిషా డ్రిల్లర్ బిబి నాయక్, చెవుటూరు లోనే నివసిస్తున్న చత్తీస్‌గడ్ కార్మికుడు రామ్‌దేవ్ భాగేల్‌లు పెద్దపెద్ద బండరాళ్లకు హోల్స్ పెడుతున్నారు. బ్లాస్టింగ్ కు కదిలిలూజుగా మారిన పెద్ద పెద్ద బండ రాళ్లన్నీ ఒక్కసారిగా జారి కొండ నుంచి దిగువ భాగంలో పడిపోయాయి. ముగ్గురు కార్మికులు కిందకు జారి పడిపోయారు. దీంతో దుర్గారాజ్, బీబీ నాయక్, రామ్ దేవ్ భాగేల్ పెద్ద పెద్ద బండరాళ్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు.

అయితే వీరితో పాటుగా పని చేస్తున్న మరో వ్యక్తి ఈ ప్రాంతానికి దూరంగా ఉండటంతో అతను క్షేమంగా బయటపడ్డాడు.

# గురుకులంలో గుబులు

>> విద్యార్థులకు రహస్యంగా చికిత్స అందించారు. అయితే పరిస్థితి మరింత తీవ్రం కావడంతో నాయుడుపేట పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా, అక్కడ సేవలు అందించాల్సిన వైద్యులు అందుబాటులో లేకపోవడం, ఉన్న అరకొర డాక్టర్ల వైద్యంతోనే సరిపెట్టారు. ఇదిలావుంటే విద్యార్థులు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రికి వస్తే ప్రభుత్వ వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసి ఇక్కడికి వచ్చే రోగుల ఆరోగ్య భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన సూపరిండెంట్ డాక్టర్ చంద్రకళ ఆసుపత్రికి రాకపోగా ఉన్న డాక్టర్లకు సైతం సమాచారం ఇచ్చి వైద్యసేవలు అందించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపారు.

**కలెక్టర్, ఎమ్మెల్యే రాక**

నాయుడుపేట గురుకుల పాఠశాల విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైన సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సోమవారం ఉదయం హుటాహుటిన గురుకుల పాఠశాలకు చేరుకుని అక్కడి పరిస్థితులను పరిశీలించారు. గురుకులంలోని భోజనశాలతో పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అక్కడ అపరిశుభ్రతను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గురుకులంలో చికిత్స పొందుతున్న విద్యార్థుల వద్దకు వెళ్లి ఆరోగ్యం వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దాదాపీర్‌తో పాటు వార్డెన్ విజయభాస్కర్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు. అలాగే శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.

16-7Pg3exHMNWJQEC.qxd:16-7Pg3exHMNWJQEC.qxd 1/1/02 6:46 AM Page 1



# మహిళలపై తప్పుగా ప్రవర్తిస్తే కఠినశిక్షలు: హోంమంత్రి అనిత



**సచివాలయం,జూలై 15,ప్రభాతవార్త :** మహిళలతో తప్పుగా ప్రవర్తించాలంటే భయపడేలా శిక్షలు అమలుచేస్తామని హోంమం త్రి వంగలపూడి అనిత తెలిపారు.సోమవారం ఏపి సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ మధ్యకాలం బాలికలపై జరిగిన అత్యాచారాలకు సంబంధించి సమీక్ష నిర్వహించి పైవిధంగా సూచించారన్నారు. మచ్చుమర్రి సంఘటనలో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామని తెలిపారు.బాధితురాలు కుటుంబానికి రూ.10లక్షలు ఆర్థికసాయం ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు.ప్రధానంగా ఇలాంటి సంఘటనలు జరగడానికి కారణాలపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో డిజిపితో సమీక్ష నిర్వహించారని వివరించారు.గంజాయి, నకిలీ మద్యం అమ్మకాలకు సంబంధించి ప్రభుత్వం పూర్తిగా నియంత్రించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.మహిళలపై దాడులు చేసేవారిపై తక్షణమే శిక్షపడేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.మరి ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి తల్లిదండ్రులు కూడా బాధ్యతగా మెలగాలని సూచించారు. కంప్యూటర్లు, ట్యాబ్‌లు పిల్లలకు అందజేసేటప్పుడు తల్లిదండ్రులు గమనించాల్సిన అవసరం ఉందన్నారు.యూట్యూబ్‌లో పోర్న్ వీడియోలు చూటడం ద్వారా యువత పక్కదారిన పడుతున్నారని తెలిపారు.అందువలన సమాజం పట్ల మహిళల పట్ల గౌరవంగా ఆలోచించేలా పిల్లలను పెంచాల్సిన అవసరం ఉందని సూచించారు.నేరస్తుల విషయంలో పార్టీలకు గాని కులాలకు గాని సంబంధం లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.



# 1912కు ఫోన్ చేసి వ్యవసాయ కనెక్షన్ పొందండి

## ఎపిఇపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి

**విశాఖపట్నం, జూలై 15, ప్రభాతవార్త:** కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కావలసినవారు టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేసి సర్వీస్ పొందవచ్చని ఏపీఈపీడీసీఎల్ సీఎండి ఇమ్మడి పృథ్వీతేజ్ ఒక ప్రటకనలో పేర్కొన్నారు. సంస్థ పరిధిలోని శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం రాజమహేంద్రవరం ఏలూరు సర్కిళ్ల పరిధిలోని వినియోగదారులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం కాల్ సెంటర్ 1912కు ఫోన్ చేయడం ద్వారా పొందవచ్చని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కొసం ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని వివిధ మీ సేవా కేంద్రాలు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతోందన్నారు. ఈకార్యక్రమంలో కొత్త వ్యవసాయ కనెక్షన్ల నమోదు సమయంలో పత్రాలను అప్లోడ్ చేసేటప్పుడు రైతులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను దృష్టిలో పెట్టుకొని రైతులు నేరుగా ఏపీఈపీడీసీఎల్ కాల్ సెంటర్ నంబర్ 1912కు ఫోన్ చేసే సమయంలో రైతులు తమ ఆధార్ నంబర్, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ వాల్టా సర్టిఫికేట్ నంబర్ కులధృవీకరణ పత్రం ఎస్సీ, ఎస్టీ, వినియోగదారులకు వర్తిస్తుందనివంటి వివరాలను తెలియజేయాలన్నారు.

# జౌళి పరిశ్రమ ప్రోత్సాహకాలను పరిశీలిస్తాం

## రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత



**సచివాలయం. జూలై 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక పరిస్దితిని దృష్టిలో ఉంచుకొని పెండింగ్‌లో ఉన్న జౌళి పరిశ్రమ ప్రోత్సాహకాల చెల్లింపు విషయాన్ని పరిశీలిస్తామని రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో జౌళి పరిశ్రమల ప్రతినిధులతో మంత్రి సవిత కీలక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడుతూ జౌళి పరిశ్రమల సమస్యలను లోతుగా సమీక్షించి వాటి పరిష్కారానికి సూక్ష్మ స్థాయి నుండి చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్దితులను దృష్టిలో ఉంచుకొని పెండింగ్‌లో ఉన్న ప్రోత్సహాకాలను కూడా చెల్లించే అంశంపై దృష్టి సారిస్తామన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మరింత మెరుగు పరిచే అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో నిబద్ధతతో ఉన్నారని, జౌళి పరిశ్రమ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు పరిశ్రమల ప్రతినిదులతో కలిసి పనిచేస్తామన్నారు. జిన్నింగ్ మిల్లులకు లూజ్ కండిషన్‌లో తీసుకువచ్చే పత్తిని మాత్రమే కొనుగోలు చేసేందుకు కాటన్ అసోషియేషన్ అంగీకరించిందని, ప్లాస్టిక్ సంచులలో తీసుకువచ్చే పత్తిని కొనుగోలు చేస్తే పెనాల్టీ విధించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. పత్తి ఉత్పత్తి నాణ్యత, కాలుష్య సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి, జిన్నర్లు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులతో త్వరలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ టెక్స్ టైల్స్ మిల్స్ అసోషియేషన్, స్పిన్నింగ్ మిల్స్, జిన్నింగ్ మరియు కాటన్ అసోషియేషన్ ప్రతినిధులు మాట్లాడతూ జౌళి పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న ప్రోత్సహాకాల వల్ల అనేక యూనిట్లు నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్‌గా మారిపోయాయని, స్పిన్నింగ్ మిలుల్ల కార్యకలాపాలు నిలిచిపోయినట్లు తెలిపారు. రాష్ట్రంలో నాణ్యమైన పత్తి అందుబాటులో లేకపోవడం కూడా ఒక కారణమన్నారు. ప్రత్యేక టెక్స్ టైల్స్ అండ్ అపెరల్ పాలసీని రూపొం దించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పత్తి కాలుష్యాన్ని పరిష్కరిం చడంతో పాటు దిగుమతి సుంకాలను కూడా సమీక్షించాలని మంత్రిని కోరారు. రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.సునీత మాట్లాడుతూ చేనేత మరియు జౌళి పరిశ్రమలు రాష్ట్రంలో రెండవ అతి పెద్ద ఉపాధి కల్పన పరిశ్రమల న్నారు. పత్తి మరియు పట్టు వంటి ముడి పదార్థాల నుండి స్పిన్నింగ్, నేత మరియు వస్త్ర ఉత్పత్తి వరకు అవసరమైన అన్ని వనరులు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈ సమా వేశంలో చేనేత, హస్తకళలు మరియు జౌళిశాఖకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# జిపిఎస్ గెజిట్ తాత్కాలికంగా నిలిపివేత

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గ్యారెంటీ పెన్షన్ స్కీమ్(జీపీఎస్)పై ఇటీవల జారీ చేసిన గెజిట్‌ను ప్రభుత్వం నిలిపివేసింది.గత ప్రభుత్వం కంట్రీబ్యూటరీ పెన్షన్‌కు బదులుగా జీపీఎస్‌ను అమలులోకి తెస్తున్నట్లు ప్రకటించింది.ఆ మేరకు జీవోను తెస్తున్నట్లు ప్రకటించింది.,ఎన్నికల కోడ్ అడ్డురావడంతో ఆ ఉత్తర్వులు జారీ కాకుండా నిలిచిపోయాయి.సార్వత్రిక ఎన్నికల్లో సీపీఎస్‌ను రద్దు చేసి,పాత పెన్షన్ విధానం(ఓపిఎసన)ను అమలు చేస్తామని ఎన్డీఏ కూటమి వాగ్దానం చేసింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు ఈ అంశాన్ని తమ ఎన్నికల ప్రచారంలో కీలకంగా ప్రస్తావించారు.ఈ నేపథ్యంలో గత ప్రభుత్వ అమలులోకి తెస్తామన్న జీపీఎస్‌పై తాజాగా గెజిట్ విడుదలయ్యింది.దాంతో ఉద్యోగస్తులు ఈ అంశంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు,వారంతా సమావేశమై గతప్రభుత్వంలో రూపొందిన గెజిట్‌ను ఎలా ఇప్పుడు విడుదల చేసారని ప్రశ్నించారు.గెజిట్‌ను నిలిపివేయాలని వారు డిమాండ్ చేసారు.ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జోక్యం చేసుకునిగ్యారెంటీ పెన్షన్ స్కీమ్(జీపీఎస్)పై జీవోను తాత్కాలికంగా నిలిపి వేయాలని ఆదేశాలు జారీచేసారు.ఈ జీవోను ఎలా బయటకు వచ్చింది,ఎందుకు విడుదల చేసారనే అంశంపై చంద్రబాబు ఆరా తీయడంతో పాటు,అసహ నం వ్యక్తం చేసారం టున్నారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలతో నిమిత్తం లేకుండా ఇప్పుడు ఎందుకు ఈజీవోను జారీచేసారో,ఎవ్వరు బాధ్యులో తెలిపాలని ఆయన ఆదేశించారు.

# విద్యుత్ ఘాతానికి మహిళ బలి



మృతి చెందిన ఆసిఫా

## మామిడి తోటకు వేసిన కంచెలో విద్యుత్ మహిళతో పాటు రెండు శునకాలు మృతి

**వి.కోట,జూలై 15,ప్రభాతవార్త:** ఓ రైతు నిర్లక్ష్యం ఓ మహిళ మృతికి కారణమైన ఘటన చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో సోమవారం చోటు చేసుకుంది. ఓ రైతు తన పొలం చూట్టు ఏర్పాటు చేసిన కంచెకు విద్యుత్ తీగలు అమర్చిన విషయం తెలియని ఓ మహిళ ఆ కంచెకు ముట్టుకొగా విద్యుత్ షాక్‌కు బలైంది.స్థానికుల కథనం మేరకు మండలంలోని యాలకల్లు గ్రామ పంచాయితీ కే.పి.బండ గ్రామానికి చెందిన ఆయాజాన్ భార్య ఆసిఫా(35)పాడి పోషణ, కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వి.కోట పట్టణానికి చెందిన ఓ టిడిపి నాయకులు అదే గ్రామంలో ఆయన మామిడి తోటకు ఇనుప కంచె వేయడం జరిగింది.ఆయన తోటను వన్యప్రాణులు నుండి రక్షించుకోవటానికై కంచెకు విద్యుత్ సరఫరా చేయించారు.ఈ విషయం తెలియని ఆసిఫా ఎప్పటిలా ఉదయం ఇంటి వద్ద కంచెకు సమీపంలో వంట సామాగ్రి శుభ్రపరచుకోవడం చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా తన శరీరం కంచెకు తాకడంతో తీవ్ర విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది.ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు గ్రామస్తులకు సమాచారం అందించడంతో గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి విద్యుత్ సరఫరాను నిలుపుదల చేశారు.అయితే అప్పటికే ఆమె మృతి చెందడం జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పంచనామా నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి రైతుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతురాలికి సల్మా(11),అల్పి(7) ఇద్దరు పిల్లలు ఉన్నారు.మృతదేహం వద్ద ఆ చిన్నారులు రోధించడంతో గ్రామస్తులు చలించి పోయారు.తోట చుట్టూ కంచెకు విద్యుత్ సరఫరా చేసి ఓ మహిళ,రెండు శునకాల మృతికి కారణమైన చక్రపాణి నాయుడుపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.



# 60కిలోల గంజాయితో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

## సిఐ, ఎస్సైలను అభినందించిన జిల్లా ఎస్పీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 15, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో మూడు లక్షల రూపాయలు విలువ చేసే 60 కిలోల గంజాయి ఇద్దరు వ్యక్తులను, రెండు సెల్ ఫోన్లతో ప్రత్తిపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు పెద్దాపురం డిఎస్పి లతా కుమారి తెలిపారు. సోమవారం ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ముం దస్తు సమాచారం మేరకు ధర్మవరం గ్రామ శివారు తమ్మయ్య చెరువు, మామిడితోట రేకులషెడ్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన మూడు లక్షలు విలువ చేసే 60 కిలోల గంజాయితో ఇద్దరు వ్యక్తులు రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని అలాగే మరొకరు పరారిలో ఉన్నట్లు తెలియజేశారు. ముద్దాయిలు కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామానికి చెందిన కందా సూర్యనారాయణ, ధర్మవరం గ్రామానికి చెందిన వనం ఏసుబాబులను అదుపులోకి తీసుకన్నామని అలాగే సింహాద్రిపురం గ్రామానికి చెందిన మొగలి మణికంఠ పరారీలో ఉన్నారని ఆమె తెలిపారు. పాడేరు ఏజన్సీ ప్రాంతం నుండి గంజాయి తీసుకొచ్చి విక్రయాలు చేస్తున్నట్లు తెలియజేశారు. యువత చెడు వ్యసనాలకు బానిసలై అక్రమ ధనార్జనే ధ్యేయంగా ఇటువంటి అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడుతున్నట్లు యువత, ప్రజలు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని ఆమె కోరారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ శేఖర్‌బాబును, ఎస్సై పవన్‌కుమార్లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో సిఐ, ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




సీఎం చంద్రబాబుకు క్రిటికల్ కేర్ అంబులెన్స్ అప్పగిస్తున్న పర్వతనేని ఫౌండేషన్

# ఆరోగ్యసేవా రంగాల్లో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలి: సీఎం చంద్రబాబు

## ప్రభుత్వానికి క్రిటికల్ కేర్ అంబులెన్స్‌ను అందజేసిన పర్వతనేని ఫౌండేషన్

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య ఆరోగ్య సేవా రంగాల్లో ప్రభుత్వం అంకిత భావంతో చేస్తున్న కృషిలో స్వచ్ఛంద సంఘాలు భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు.పేద ప్రజలకు అత్యవసర సేవలు అందించే దిశలో తమ ప్రభు త్వం కీలకంగా వ్యవహరిస్తోందన్నారు.తమ ప్రయత్నానికి ప్రజలనుంచి సహకారం అవస రమన్నారు. కేంద్రమాజీ మంత్రిదివంగత పర్వతనేని ఉపేంద్ర 88వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి పర్వతనేని ఫౌండేషప్ తరపున అత్యాధునిక అంబులెన్స్‌ను అందజేసారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో పర్వతనేని ఫౌండేషన్-లుగాంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతనిధులు ఈ వాహనాన్ని సీఎం చంద్రబాబు సమక్షంలో ప్రభుత్వానికి అప్పగించారు.ఈ సందర్భంగా సీఎం మా ట్లాడుతూ క్రిటికల్ కేర్ వైద్యంలో కీలకంగా పనిచేసే అంబులెన్స్‌ను ప్రభుత్వానికి అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పర్వతనేని ఉపేంద్ర ఉత్తమ వ్యక్తిత్వం కలిగిన వారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సమయంలో పార్టీ ప్రధానకార్యదర్శిగా పనిచేసిన ఉపేంద్రతో తనకున్న అనుబంధాన్ని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.పర్వతనేని ఉపేంద్ర తనయుడు, టీడీపీ నాయకుడు వివేక్ ఆనంద్ ఈ విషయాన్ని మీడియాకు వివరించారు.


# ఆ కాల్స్ నమ్మారో,మీ కొంప కొల్లేరే!

## రాజధాని ప్రాంతంలో సైబర్‌నేరగాళ్ల మోసాలు

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** "మీకో కొరియర్ వచ్చింది.అందులో మాదక ద్రవ్యాలున్నాయి.మీ మీద కేసు నమోదు చేస్తున్నాం, కేసులేకుండా ఉండాలంటే మీరు మాకు ఇంత డబ్బు చెల్లించాల్సిందే" నంటూ ఫోన్ కాల్స్ వస్తాయి,వాటి విని బెదిరిపోయారో సరి,మీ ఖాతాలో డబ్బు సున్నా అవుతుంది.ఇటువంటి పరిస్థితులు ఇప్పుడు రాష్ట్రమంతటా ఉన్నాయి. ఈ కాల్స్ వస్తున్న సందర్భంలో అధికారిక లోగొలు డిస్‌ప్లే కావడంతో వాటిని స్వీకరించిన వారు ఇబ్బంది పడుతున్నారు.రాష్ట్రమంతటా ఇదే తరహాలో సైబరు నేరగాళ్ళు విజృంభిస్తు న్నారు. ఏపీ రాజధాని విజయవాడ(అమరావతి) పోలీసు కమీషనరేట్ పరిధిలో గత 10రోజుల వ్యవధిలో సైబర్ నేరగాళ్ళ బారిన పడి రూ.లక్ష ల్లో డబ్బులు పోగొట్టుకుని పోలీసులను ఆశ్రయించారు.విజయవాడ భవానిపురం ప్రాంతానికి చెందిన మహిళను కొరియర్ పేరుతో సైబర్ నేరగాళ్ళు మోసగించారు. మీకు వచ్చిన పార్శిల్ లో మత్తు పదార్థాలు ఉన్నాయని భయపె ట్టారు. ముంబై క్రైం పోలీసుల పేరుతో ప్రశ్నలతో భయపెట్టారు.దాంతో భయపడిన బాధితురాలు రెండు ధపాలుగా రూ.32లక్షలు సమర్పించుకుంది. నందిగామకు చెందిన మహిళలను మోసం చేసారు.బ్యాంక్ నుంచి లింక్‌పంపుతున్నామని చెప్పగా, ఆ లింక్‌ను క్లిక్ చేసి వెంటనే రూ.5లక్షలు పోగొట్టుకుంది.సీఎం చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శినంటూ పలువురు ఉన్నతాధికారులకు గత వారంలో ఫోన్లు వెళ్ళాయి, వాట్సాప్ డీపీగా సీఎం చంద్రబాబుతో దిగిన ఫోటో పెట్టి కాల్స్ చేసారు. ఈ విషయం గతంలో సీఎం చంద్రబాబుకు కార్యదర్శిగా పనిచేసిన పెండ్యాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకుని వెళ్ళడంతో ఆయన సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేసారు.ఎప్పటికప్పుడు నేర విధానాలు మార్చేసుకుంటూ జనం మీద వల విసురుతున్నారు. అందమైన అమ్మాయిలతో వీడియో కాల్స్ చేయించి, సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు పెట్టించి యువతను ఉచ్చులోకి లాగి, అందినకాడికి దోచేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోను ఈ సైబర్ మోసాలతో వేల మంది నష్టపోతున్నారు.ఇలాటి నేరాలపై అవగా హన, వాటి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడమే దీనికి నివారణ మార్గమని..సైబర్ నిపుణులు, పోలీసు అధికారులు సూచిస్తున్నారు. పంజాబ్,చతీష్‌గడ్, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో నర్సింగ్ విద్యార్ధినిలుగా ఉన్నట్లు కొందరు ఫెస్‌బుక్‌లో రిక్వెష్టలు పెడతారు.తరువాత వారు నగ్నకాల్స్ చేస్తారు.వీటిని చూసి నమ్మితే గోవిందే,మిమ్మల్ని ట్రాప్‌లో వేసి ముంచేస్తారు.మరో విషయం బ్యాంకులు ఏపీ కుడా లావా దేవీల కోసం ఫోన్ మేసేజ్‌లు ఇవ్వడం,లింక్‌లు పంపడం చేయవు. సైబర్‌నేరగాళ్ళ విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరి స్తున్నారు.

# తిరుమల సమాచారం

# కేసుల నుండి విముక్తి కల్పించండి!



## అవకాశమిస్తే రుణపడి ఉంటా

## టిటిడి మాజీ ప్రధాన అర్చకుడు రమణదీక్షితులు సర్కార్‌కు విన్నపం

**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్ గత పాలన అధికారులు (పూర్వ ఇఒలు)తనపై పెట్టిన అక్రమ కేసుల నుండి విముక్తికల్పించాలని తిరుమల శ్రీవారిఆలయ మాజీ ప్రధాన అర్చకుడు డాక్టర్ ఏవి రమణదీక్షితులు రాష్ట్రంలోని టిడిపి సారథ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేవునికి కైంకర్యాలుచేసుకునే అవకాశం కల్పించాలని వేడుకున్నారు. ఈఅవకాశం ఇస్తే ప్రభుత్వానికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఎక్స్ వేదికగా రమణదీక్షితులు రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబుకు విన్నవించుకున్నారు. తనపై గతంలో పెట్టిన కేసులను నూతన ప్రభుత్వం తొలగించి ఉపశమనం కల్పించాలని వేడుకున్నారు. గతప్రభుత్వ హయాంలో కొందరిపై పెట్టినకేసులు నుండి విముక్తి కల్పించనున్నట్లు టిడిపి సారధ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రకటించిన నేపధ్యంలో రమణదీక్షితులు ఎక్స్‌వేదికగా విన్నవించారు. ప్రభుత్వం అలా ప్రకటించడం గొప్ప విషయమన్నారు. కాగా 2018లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలోని టిటిడి ధర్మకర్తలమండలి, టిటిడి ఇఒ ఆలయ ప్రధాన అర్చకుడు రమణదీక్షితులును 60ఏళ్ళ పదవీవిరమణ పేరుతో ఇంటికి పంపిన విషయం విదితమే. దీనిపై అప్పట్లో ఆయన టిడిపి ప్రభుత్వం, టిటిడిపై పెద్ద దుమారం రేపాడు. ఏకంగా తిరుమల ఆలయంలో గుప్త నిధులకు తవ్వకాలు చేపట్టారని, ఆలయంలో గులాబీ రంగు వజ్రం మాయమైందని, స్వామివారి నిధులు పక్కదారి పట్టించారని, కైంకర్యాలు సరిగా చేయడం లేదని ఇతర రాష్ట్రాల్లోకెళ్ళి ప్రెస్‌మీట్లు పెట్టి మరీ ఆరోపణలు గుప్పించారు.గత వైసిపి ప్రభుత్వంలోని పెద్దలతో చట్టపట్టాలు వేసుకుని ఏకంగా మాజీ సిఎం వైఎస్ జగన్‌తో కూడా అంటకాగారు. ఇప్పుడు గత ప్రభుత్వం దీక్షితులు వ్యవహారాన్ని పట్టించుకోకపోగా గౌరవ ప్రధాన అర్చకుడిగా నియమించింది. అయినా ఆ తరువాత పూర్తిగా విస్మరించింది. ఈ నేపథ్యంలో తాజాగా రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం రమణ దీక్షితులు విషయంపై ఎలా స్పందిస్తుందో చూడాల్సిందే.

# స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

## భారత్ బయోటెక్ ఎండి సుచిత్ర ఎల్లా

**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు భారత్ బయోటెక్ ఎండి సుచిత్ర,ఎల్లా కృష్ణ తెలిపారు. సోమవారం ఉదయం కుటుంబంతో కలసి వీళ్ళ ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అంద జేశారు.



# వెంకన్న ఆశీస్సులతో తెలుగుప్రజలకు మంచిజరగాలి: కొప్పుల



**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలంగాణ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తిరుమలలో ఎఫ్ఎస్ఎస్ఎఐ పరిశోధనశాల

## ముడిసరుకుల నాణ్యత ప్రత్యేక పరిశీలన: టిటిడి ఇఒశ్యామలరావు



**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** అన్నప్రసాదాల తయారీ ముడిసరుకులు నాణ్యత పరిశీలనకు తిరుమలలో ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ ఆఫ్ ఇండియా సహకారంతో అత్యాధునిక పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ఇందుకు ఆ సంస్థ అధికారులు సుముఖత తెలిపారన్నారు. ప్రతి రోజూ తిరుమలకు లక్షన్నరమంది భక్తులు వస్తున్నారని, వారికి రుచిగా శుచిగా నాణ్యతతో అన్నప్రసాదాల తయారీకి వినియోగించే ముడిసరుకులు నాణ్యతవి ఉండేలా చూస్తామన్నారు. వీటిని పరిశీలించేందుకు ప్రత్యేక పరిశోధనశాల ఏర్పాటు అవసరమన్నారు. సోమవారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒలు గౌతమి,వీరబ్రహ్మం, న్యూఢిల్లీకి చెందిన ఎఫ్ఎస్ఎస్ఎఐ సిఇఒ కమలవర్ధన్‌రావు, రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ పూర్ణచంద్రరావు, ఫుడ్‌సేఫ్టీ అధికారి రవీంద్రారెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ బాలునాయక్,టిటిడి సిఇ నాగేశ్వరరావుతో కలసి సమీక్షించారు. తిరుమలలో అన్నప్ర సాదాలు, జలప్రసాదం అంశాలపై జాగ్రత్తలు, నాణ్యత పెంచడానికి దోహదపడు తుందన్నారు. అన్నప్రసాదంలో పనిచేసే సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తిరుమలలో ప్రత్యేకంగా ల్యాబ్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని జెఇఒ గౌతమిని ఆదేశించారు.

# సింగపూర్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**అమరావతి, జూలై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** సింగ పూర్‌లో 'టిడిపి ఫోరం సింగపూర్' ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ సిఎం ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ముఖ్యఅతిథులుగా రాజమహేంద్ర వరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, తిరువూరుఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు హాజరయ్యారు.




భారత ప్రభుత్వం

**కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ**

**టెలికమ్యూనికేషన్స్ విభాగం**

**టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ పూర్తి-కాలం సభ్యుని రెండు ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.**

భారత ప్రభుత్వ, కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ, టెలికమ్యూనికేషన్స్ విభాగం భారతీయ జాతీయుల నుండి టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (TRAI) లో పూర్తి-కాలం సభ్యునిగా రెండు ఉద్యోగాలకు దరఖాస్తులు కోరుతోంది.

టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా చట్టం, 1997 అధీనంలో స్థాపించబడిన TRAI, ఒక చట్టబద్ధమైన స్వయం ప్రతిపత్తి గల సంస్థ. అది టెలికాం సెక్టార్ సక్రమ పురోగతికి వృద్ధి పొందే విధంగా టెలికాం సెక్టార్ యొక్క సర్వీస్ ప్రొవైడర్లు మరియు వినియోగదారుల ఆసక్తులను కాపాడటం మరియు అప్పీళ్లు పరిష్కరించుట, వివాదాలపట్ల న్యాయబద్ధంగా వ్యవహరించడం, టెలికమ్యూనికేషన్ సర్వీస్‌ల క్రమబద్ధీకరణకు తప్పనిసరిగా నిర్వర్తిస్తుంది.

సవివరమైన అర్హతా నిబంధనలు మరియు నియామకానికి ఇతర నియమాలు మరియు నిబంధనలు వెబ్‌సైట్లు www.dot.gov.in లేదా http://www.trai.gov.in లేదా http://www.dopt.gov.in పై చూడవచ్చును.

CBC 06201/11/0003/2425

16-7Pg6exHMNWJQE.qxd:16-7Pg6exHMNWJQE.qxd 1/1/02 6:49 AM Page 1





అన్నే రాధాకృష్ణ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, తదితరులు

# టిడిపి గెలుపుకోసం రాధాకృష్ణ ఎనలేని కృషి

## మంత్రి కొల్లు రవీంద్ర నివాళి

**అమరావతి, జూలై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి గెలుపుకోసం అలుపెరుగక శ్రమించిన అన్నే రామకృష్ణ మరణం పార్టీకి తీరని లోటని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గొల్లపూడిలోని నివాసానికి వచ్చారు. రామకృష్ణ భౌతిక దేహానికి నివాళులర్పించారు. టిడిపి పోల్ మేనేజ్‌మెంట్ విభాగంలో అందించిన సేవల్ని కొనియాడారు. నిత్యం పార్టీ కోసం తపించే రామకృష్ణ లాంటి వ్యక్తి దూరం కావటం అత్యంత బాధాకరమని అన్నారు. పార్టీ గెలుపుకోసం నిరంతరం శ్రమించి, గెలుపు ఫలాలు ఆస్వాదించకుండా వెళ్లిపోవటం బాధగా ఉందన్నారు. రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ ఉండగా ఉంటుందని భరోసానిచ్చారు. రామకృష్ణ పవిత్రాత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు మంత్రి రవీంద్ర పేర్కొన్నారు.

**టిడిపి కేంద్ర కార్యాలయంలో**

రామకృష్ణ మృతికి టిడిపి జాతీయ ప్రధాన కార్యాలయంలో నాయకులు ఘనంగా నివాళులర్పించారు. టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ, మాజీ ఐఎఎస్ కృష్ణయ్య, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, తేలపోల సూర్య (ఎన్నారై), చప్పిడి రాజశేఖర్, పార్టీ నేతలు ఏవి రమణ, పర్చూరి కృష్ణ, దేవినేని శంకర్‌నాయుడు, వీరయ్య, పార్టీ కార్యాలయ సిబ్బంది, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పట్టుబడిన వజ్రకరూరు మండల తహశీల్దార్ మహమ్మద్ రఫీ, మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ డీఎస్పీ ప్రశాంతి

# రూ.65వేలు లంచం తీసుకొని పట్టుబడ్డ తహశీల్దార్ మహమ్మద్ రఫీ

## మీడియాకు వివరాలు వెల్లడించిన ఏసీబీ తిరుపతి డీఎస్పీ జెస్సీ ప్రశాంతి

**ఉరవకొండ, జూలై 15 ప్రభాతవార్త:** భూమి మ్యుటేషన్ కోసం రైతు నుండి 65 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా లంచం తీసుకొంటూ వజ్రకరూరు మండల తహశీల్దార్ మహమ్మద్ రఫీ ఏబీసీ వలలో చిక్కారు. సోమవారం సాయంత్రం తిరుపతి ఏసీబీ డీఎస్పీ జెస్సీ ప్రశాంతి బృందం వజ్రకరూరు మండల తహశీల్దార్ కార్యాలయంపై దాడులు నిర్వహించి తహశీల్దార్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. దాడులకు సంబంధించి ఏసీబీ తిరుపతి (అనంతపురం ఇంచార్జ్) డీఎస్పీ జెస్సీ ప్రశాంతి మీడియాకు తెలిపిన మేరకు వజ్రకరూరు మండలం చాబాల గ్రామానికి చెందిన వెంకటేష్ అనే రైతు అనంతపురం ఏసీబీ అధికారులను ఆశ్రయించాడన్నారు. గ్రామానికి చెందిన మల్లికార్జున (వెంకటేష్ మామ) అనే వ్యక్తి తన పేరుమీద గ్రామంలోవున్న 5.5 ఎకరాల భూమిని సరళ అనే మహిళ పేరు మీద మార్ట్‌గేజ్ చేసి రిజిస్ట్రేషన్ చేయించాడన్నారు. అయితే ఆన్‌లైన్‌లో భూమి సరళ పేరుమీద కనబడకపోవడంతో మ్యుటేషన్‌కై దరఖాస్తు చేసుకున్నామన్నారని తెలిపారు. ఈ క్రమంలోనే వెంకటేష్ మ్యుటేషన్ చేయాలని తహశీల్దార్ మహమ్మద్ రఫీను సంప్రదించగా నీ పని పూర్తీ కావాలంటే అందుకోసం లక్ష రూపాయలు లంచంగా ఇవ్వాలని తహశీల్దార్ డిమాండ్ చేశారన్నారు. ఈక్రమంలోనే 70వేల రూపాయలు ఇచ్చేలా ఒప్పందం కుదిరిందన్నారు. ఈ క్రమంలోనే రైతు తమను ఆశ్రయించాడన్నారు. తహశీల్దార్‌ను సోమవారం రైతు కలవగా ఆయన తన బంధువుకు చెందిన ఒక మోబైల్ నంబర్ ఇచ్చి ఫోన్ పే ద్వారా 65వేల రూపాయలు లంచం డబ్బును ట్రాన్స్‌ఫర్ చేయించాడన్నారు. ఈ క్రమంలోనే కార్యాలయంపై దాడి చేసి తహశీల్దార్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు.




జలశక్తి అభయాన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సృజన

# ఎన్‌టిఆర్ జిల్లాలో జలశక్తి పథకం విజయవంతంగా అమలు : కలెక్టర్ సృజన

**విజయవాడ, జులై 15, ప్రభాతవార్త :** నీటిసంరక్షణ, నీటిపారుదల సామర్థ్యాన్ని ప్రోత్సహించేందుకు చేపడుతున్న జలశక్తి అభియాన్ పథకాన్ని ఎన్‌టిఆర్ జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లాకలెక్టర్ సృజన తెలిపారు. జలశక్తి అభియాన ద్వారా జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ డైరెక్టర్, జలశక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి బి.మాధవరావుకు, సిఎస్ఆర్ శాస్త్రవేత్త రేస్మా ఎస్ రామన్ పిళ్ళైకు విజయవాడలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవరం ఉదయం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జలశక్తి అభియాన్ కార్యక్రమాన్ని రెండు దశల్లో చేపట్టినట్లు తెలిపారు. తొలిసారిగా 2019 జులై నుండి అక్టోబర్ వరకు మొదటి దశలోనూ, నవంబర్, డిసెంబర్ నెలల్లో రెండవ దశలోనూ నిర్వహించామన్నారు. ఈకార్య క్రమం లో బాగంగా నీటిసంరక్షణ, భూగర్బజలాల పెంపుకు ఫార్మ్‌పాండ్‌లు, చెక్‌డ్యాంల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. రైతుల పొలాల్లో పంట కుంటలు, ఊటకుంటల తవ్వకంతోపాటు. కాలు వలు. నదీపరివాహక ప్రాంతాల్లో చెక్‌డ్యాంలు నిర్మించినట్లు చెప్పారు. ఇళ్ళలో ఇంకుడుగుంటలు ఏర్పాటు చేయటంతోపాటు, బోర్‌వెల్ రీచార్జిల నిర్మాణాలు చెరువులు, కాలువల్లో పూడికతీయటం, చెరువు గట్ట వెంట మొక్కలు నాటటం, వంటి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జల సంరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఈకార్యక్రమంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జే.సునీత, జిల్లావ్యవసాయాధికారి ఎస్.నాగ మణెమ్మ, ఉద్యానశాఖాధికారి పి.బాలాజీకుమార్, డిఆర్డీఏ పిడి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జలాల వివాదాల పరిష్కారం కేసు ఆగస్టు 28, 29కు వాయిదా

**హైదరబాద్, జులై 15, ప్రభాతవార్త:** కృషా జలాల వివాదాల పరిష్కారం కేసును ఆగస్టు 28,29కి కెడబ్ల్యుడిటి-2 వాయిదా వేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఆఫ్ కేస్ కౌంటర్ దాఖలు చేయడానికి ఇటీవల జరిగిన ఎన్నికలు దాని తదనంతరం రాష్ట్రప్రభుత్వంలో వచ్చిన మార్పులు అవకాశం కల్పించలేదని మరో నాలుగువారాలు వాయిదా వేయాలని కోరింది. జస్టిస్ బ్రిజెష్‌కుమార్, మెంబర్లు జస్టిస్‌లు రామ్‌మోహన్‌రెడ్డి,తాళపత్ర మాత్రం రెండు వారాలు గడువను ఇచ్చింది. మరోవైపు తెలంగాణ మాత్రం ఆంధ్రప్రదేశ్ తమ కేస్‌ఆఫ్ స్టడికి వివరణ ఇవ్వకుండా ఆంధ్రప్రదేశ్ ఉద్దేశ్య పూర్వకంగా ఉదాసీనత వ్యవహరిస్తుందని ఆరోపించింది. సుప్రీంకోర్టులో తెలంగాణకు వ్యతిరేకంగా కృష్ణానది జలాల కేసులకు హాజరవుతూ ఇక్కడకు రాకపోవడం తీవ్ర అభ్యంతరం తెలిపింది.

# 'మీ కోసం'లో వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్

## గన్నవరంలో భారీ స్పందన

**గన్నవరం(కృష్ణా), జులై 15, ప్రభాతవార్త :** ప్రజసమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న మీకోసం కార్యక్రమంలో వచ్చిన వినతులు, ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డికె.బాలాజీ అధికారులను ఆదేశించారు. గన్నవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌తో కలిసి సోమవారం ఉదయం మీకోసం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్‌యం కన్వెషన్ సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుండి భారీ స్పందన లభించింది. గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం మండలం నుండి 975, బాపులపాడు-342, ఉంగుటూరు-353 వెరసి మొత్తం 1670 అర్జీలు వచ్చాయి. గత ఐదేళ్ళుగా పరిపాలన సక్రమంగా లేకపోవటంతో గ్రామాల్లో సమస్యలు తిష్టవేసాయి. వీటి పరిష్కారం కోసం గ్రామస్తులు అర్జీలు సమర్పించారు. వీటిలో వ్యక్తిగత అర్జీలు, రహదారులు అభివృద్ధి కోరుతూ, తాగునీటి సమస్యలు, ఇళ్ళస్థలాలు కోరుతూ తదితర అర్జీలు వచ్చాయి. వీటిని ఎమ్మెల్యే వెంకట్రావ్, కలెక్టర్ బాలాజీలు స్వయంగా తీసుకుని అర్జీదారులతో మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వటంతోపాటు చిన్న చిన్న సమస్యలకు స్పాట్‌లోనే పరిష్కారించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఈకార్యక్రమం నిర్వహించామని, ప్రజల నుండి పెద్దసంఖ్యలో అర్జీలు వచ్చాయన్నారు. వీటిని సత్వరమే పరిష్కరించాల్సిన బాద్యత అధికారులపై ఉందన్నారు. పించన్‌లు, ఇళ్లస్థలాలు కోరుతూ ఎక్కువ సంఖ్యలో అర్జీలు వచ్చాయని తెలిపారు. గన్నవరం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు వివరించారు. పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే పలు దఫాలు పారిశ్రామికవేత్తలతో సమావేశాలు నిర్వహించానని తెలిపారు. త్వరలో మల్లవల్లిలో అశోక్‌లేలాండ్ ప్లాంట్ ప్రారంభం కానుందని తెలిపారు. గత ప్రభుత్వ వేధింపుల వల్ల అశోక్‌లేలాండ్ పరిశ్రమ నిర్మాణం పూర్తయినా ఐదేళ్ళుగా ఉత్పత్తిని ప్రారంబించలేదని మరో 20రోజుల్లో ఇక్కడ ఉత్పత్తి ప్రారంభం కానున్నట్లు తెలిపారు. కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. మీకోసం అర్జీల పరిష్కార వివరాలను ఎప్పటికప్పుడు తనకు అందించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ దాసరి బాలవర్ధనరావు, మూల్పూరి బాలకృష్ణ, మాజీ ఎయంసి చైర్మన్ కోటగిరి వరప్రసాదరావు, పలువురు టిడిపి. జనసేన, బిజేపి నాయకులు పాల్గొన్నారు.



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ బాలాజి, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

# సిఎంను కలిసిన సమాచార డైరెక్టర్

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు కుమార్ శుక్లా సంచాలకునిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంలో సోమవారం ఏపీ సీఎం చంద్రబాబునాయుడిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు. మరో వైపు హిమాన్షు కుమార్ శుక్లాను ఈ రోజు విజయవాడలోని ఐఅండ్‌పీఆర్ కార్యాలయంలో పలు పాత్రికేయ సంఘాల నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఎపీడబ్ల్యుయుజె నాయకులు చందు హర్షవర్ధన్, కె.జయరాజు, చావా రవికుమార్, శివ, దారం వెంకటేశ్వరరావు, ఇతర పాత్రికేయ సంఘాల నాయకులు పి.శ్రీరామ్‌యాదవ్, కలిమికొండ సాంబశివరావు(కలిమిశ్రీ), కుర్రాసురేష్. ఢిల్లీబాబురెడ్డి తదితరులు ఉన్నారు.



సీఎం చంద్రబాబుతో సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షుకుమార్ శుక్లా

# తప్పిదాలు చేసిన వారిని ఉపేక్షించం: సిఎం

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారులందరిని మార్చుకుంటూ పోతే ఎలా రాష్ట్రంలో గత ప్రభుత్వ విధానాల వెనుక అధికారుల ప్రమేయం ఉందనే విషయాన్ని తాను కాదనలేనని సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. దాదాపు ఆర్థిక, పరిపాలన వ్యవస్థలు మందగించడానికి పలువురు అధికారులు పరోక్షంగాను. కొందరు ప్రత్యక్షంగా సహకరించారు. వారందరిపైన తగిన చర్యలు తీసుకున్నాం, కొందరిని పద్ధతి మార్చుకోమని ఆదేశించామన్నారు. కొందరు అధికారు సాధారణ పరిపాలన శాఖ పరిధిలో ఉన్నారన్నారు. ఇంకా అధికారులను మార్చడమంటే ఎలా కుదురుతుంది, వాళ్ళతోనే పనిచేయించుకోవాలి, మన దారిలోకి తీసుకుని రావాలన్నారు. తాను ఎవ్వరిపైనా చర్యలు ,కక్షసాధింపు పద్దతులు తీసుకోనన్నారు. తీవ్ర తప్పిదాలు చేసిన వారిని మాత్రం ఉపేక్షించేది లేదన్నారు. ఆయన సహజవనరులపై శ్వేతపత్రం విడుదల సందర్భంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. బోగాపురం ఎయిర్‌పోర్టు సమీపంలో ఇటీవల పదవి విరమణ చేసిన కీలకాధికారి ప్రమేయాన్ని గురించి కొందరు మాట్లాడుతున్నారని, తాము ఈ అంశంపై వాస్తవాలు తెలియకుండా మాట్లాడనన్నారు. గత ప్రభుత్వంపై వచ్చిన అభియోగాలన్నింటిని దృవీకరించాల్సిన అవసరం ఉందన్నారు.

**ఆడపిల్లల జోలికి ఎవ్వరైనా రావాలంటే భయపడే విధంగా చేస్తాం**

రాష్ట్రంలో ఎవ్వరైనా సరే ఆడపిల్లల జోలికి వస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. దుష్టులను చూస్తూ ఊరుకోమన్నారు. మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి, హత్య ఘటనను ఆయన ప్రస్తావిస్తూ, ఇది తన హృదయాన్ని కలిచివేసిందన్నారు. ఈ విషయాన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. నిందితులు మైనర్లు అయినంత మాత్రాన జాలి చూపించేది లేదన్నారు. ఇటువంటి పరిస్థితులు రాష్ట్రంలోకి వచ్చాయంటే ఇందుకు కారణం గత ప్రభుత్వ విధానాలన్నారు. గంజాయి. మాదక ద్రవ్యాలు మైనర్లును నాశనం చేసే రీతిలో గత ప్రభుత్వం ప్రోత్సహించిందన్నారు.

# కేంద్ర మంత్రి 'పెమ్మసాని' జోక్యంతో రద్దయిన రైళ్ల పునరుద్ధరణ

## స్పందించిన దక్షిణ మధ్య రైల్వే

**అమరావతి, జూలై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రైల్వే ప్రయాణికుల ఇక్కట్లను కేంద్ర గ్రామీణాభివృద్ధి , కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఒక్క లేఖతో పరిష్కరించారు. గూడూరు-విజయవాడ, విజయవాడ-గూడూరు మీదుగా ప్రయాణించే రెండు రైళ్ల రాకపోకల రద్దుపై రైల్వే అధికారులుతో మాట్లాడి తక్షణమే అందుబాటులోకి వచ్చేలా చేశారు. నూతన రైల్వే లైన్ నిర్మాణం, రైల్వే సిగ్నలింగ్ ఆధునీకరణ నేపథ్యంలో ఇటీవల 25 ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దుచేస్తున్నట్టుగా రైల్వేశాఖ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా గూడూరు-విజయవాడ, విజయవాడ-గూడూరు మీదుగా రాకపోకలు సాగించే రెండు రైళ్లను కూడా దక్షిణమధ్య రైల్వే అధికారులు తాత్కాలికంగా రద్దుచేశారు. దీంతో ఒంగోలు-బాపట్ల-తెనాలి మీదుగా విజయవాడకు నిత్యం ప్రయాణించే కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు ఇబ్బందులకు గురవుతున్నారు.



ప్రయాణికుల సమస్యను దృష్టిలో ఉంచుకుని దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌కు కేంద్ర మంత్రి పెమ్మసాని సోమవారం లేఖ రాశారు. డాక్టర్ పెమ్మసాని జోక్యతో రైల్వే జిఎం తక్షణమే స్పందించారు. విజయవాడ-గూడూరు, గూడూరు-విజయవాడ మార్గం గుండా ప్రయాణించే 12734, 12733 రైళ్లను పునరుద్ధరిస్తూ సోమవారం సాయంత్రానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ రెండు రైళ్ల రద్దుతో స్తంభించిన ప్రయాణాలు ఈ ఆదేశాలతో మళ్లీ ముందుకు కదటంతో ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు.

# కేదార్‌నాథ్ ఆలయం నుంచి 228 కిలోల బంగారం మాయం?

**ముంబయి, జులై 15:** దేశంలోని పన్నెండు జ్యోతిర్లింగ పీఠాల్లో ఒకటైన ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ ఆలయం నుంచి 228 కిలోల బంగారం మాయమైందని జ్యోతిర్మఠం శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద్ తెలిపారు. కేదార్‌నాథ్‌లో గోల్డ్ కుంభకోణం జరిగిందని మీడియాతో మాట్లాడుతూ ఆయన చెప్పారు. కేదార్‌నాథ్‌లో గోల్డ్ స్కామ్ జరిగింది. ఆ విషయాన్ని ఎందుకు ప్రస్తావించడం లేదు? అక్కడ ఒక కుంభకోణం జరిగిన తర్వాత ఇప్పుడు ఢిల్లీలో కేదార్‌నాథ్ నిర్మిస్తామని అంటున్నారు. అప్పుడు మరో స్కామ్ జరుగుతుంది. కేదార్‌నాథ్ నుంచి 288 కిలోల బంగారం మాయమైంది. దానిపై ఎలాంటి ఎంక్వయిరీ ప్రారంభం కాలేదు. దీనికి కారణం ఏమిటి? ఇప్పుడు ఢిల్లీలో మరో కేదార్‌నాథ్ నిర్మిస్తామంటున్నారు. ఇది జరక్కూడదు అని అవిముక్తేశ్వరానంద్ సరస్వతి అన్నారు. ఢిల్లీలో మరో కేదార్‌నాథ్ ఆలయ నిర్మాణానికి వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తమవు తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నిరసనల్లో కేదార్‌నాథ్ ఆలయ అర్చకులు పాల్గొన్నారు. ఢిల్లీలో జులై 10న జరిగిన ఆలయ శంకుస్థాపన కార్యక్రమానికి ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ ధామి హాజరయ్యారు.

# వారాహి నవరాత్రుల పూర్ణాహుతి

**జోరు వర్షంలోనూ ఆషాడమాస సారె**

**19, 20 తేదీల్లో శ్రీ కనకదుర్గాదేవి మహిమలు ప్రవచనామృతం**

**ఇంద్రకీలాద్రి, జూలై 15, ప్రభాతవార్త :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న వారాహి నవరాత్రోత్సవాలకు సోమవారం పూర్ణాహుతి నిర్వహించారు. రుద్రహోమం నిర్వహించే యాగశాల ప్రాంగణంలో ఈ పూర్ణాహుతి నిర్వహించగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఇఒ కెఎస్ రామారావు, ఆయన సతీమణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

**జోరున వర్షం- వెల్లువలా భక్తబృందాల ఆషాడం సారె:** ఆషాడమాసం సందర్భంగా దుర్గమ్మకు ఆషాడం సారె సమర్పించడానికి వస్తున్న భక్తజనం సోమవారం జోరుగా కురుస్తున్న వానలోనూ అదే భక్తితో సారెను సమర్పించారు. దుర్గమ్మ ఆలయంలోని కేశఖండనశాల విభాగం వారు తమ కుటుంబాలతో కలిసి దుర్గమ్మకు సోమవారం ఆషాడం సారెను అందజేశారు. ఆలయ మర్యాదలతో ఇఒ కెఎస్ రామారావు ఎదురేగి వారికి మంగళ స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనానికి తోడ్కొనివెళ్ళారు. అనంతరం 6వ అంతస్తులోని దుర్గమ్మ వారివద్ద ఆషాడం సారెనుండి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేశఖండనశాల విభాగంలోని అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు వేదాశీర్వచనాలు అందించారు. అలాగే దుర్గమ్మకు సోమవారంనాడు సాయంత్రం 5 గంటలవరకు కేశఖండనశాల సిబ్బంది 150 మంది, విజయవాడకు చెందిన శ్రీకరి సేవా సమితి వారు 150 మంది బృందం, వాసవి క్లబల్ ఆదర్ష్ మహిళా సంఘం బృందం 100 మంది, కె మల్లికార్జునరావు బృందం 45 మంది, రామకృష్ణ కోలాటసంగం బృందం 30 మంది, గుడివాడ నుండి మురళి కృష్ణ కోలాటం వారి బృందం 45 మంది, నూజివీడు నుండి దుర్గా బృందం 35 మంది, గుంటూరు నుండి బాలాజీ సేవాసమితి 50 మంది బృందం, సాయినందం భక్తిబృందం 60 మంది, ఉండవల్లి సెంటర్ నుండి టి లక్ష్మి బృందం 50 మంది, శ్రీ రామభక్తబృందం 35 మంది, మరియు వివిధ ప్రాంతాలకు చెందిన మొత్తం 23 భక్తబృందాలు వారు కలిపి 1030 మంది సభ్యులు దుర్గమ్మ కు ఆషాడం పవిత్ర సారెను అందించారు. ఆషాడం సారె ను తీసుకొచ్చిన బృందాలకు , సభ్యులకు ఇఒ కెఎస్ రామారావు, అధికారులు మంగళకర స్వాగతాలు పలికి దుర్గమ్మ దర్శనానికి ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు తమ సారెను 6వ అంతస్తులోని దుర్గమ్మవారి వద్ద వుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తబృందాలకు వేదాశీర్వచనాన్ని అందించారు.



పూజలందుకుంటున్న వారాహి మాత, వారాహి నవరాత్రుల పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

**19, 20 తేదీల్లో శ్రీ కనకదుర్గాదేవి మహిమలు ప్రవచనామృతం**

ఈనెల 19, 20 తేదీల్లో శ్రీ కనకదుర్గాదేవి మహిమలు అంశంపై బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ తమ దివ్య ప్రవచనామృతాన్ని అందజేస్తారని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. సాయంత్రం 6 నుండి 8 వరకు జరిగే ఈ ప్రవచన కార్యక్రమ ఏర్పాట్లను ఇఒ సోమవారం సమీక్షించారు. అధికారులనడిగి ఏర్పాట్ల వివరాలను తెలుసుకుని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ భక్తులు ఈ ప్రవచనానికి విశేషంగా హాజరై దుర్గమ్మవారి ఆశీస్సులు అందుకోవాలన్నారు.

# ఫ్యాన్సీ నంబర్లతో తెలంగాణ రవాణా శాఖకు భారీగా ఆదాయం

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా శాఖకు ఫ్యాన్సీ నెంబర్లు భారీగా ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయి. అదృష్ట సంఖ్య అని కొందరు వాహనదారులు, క్రేజ్ పేరుతో మరికొందరు ఫ్యాన్సీ నంబర్లను ఎంత భారీ మొత్తమైనా చెల్లించి కొనుగోలు చేయడానికి వెనుకాడటం లేదు. ఈ ట్రెండ్ ఇప్పటిది కాకపోయినప్పటికీ ఈమధ్య కాలంలో బాగా పెరిగింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత గత పదేళ్లుగా రవాణా శాఖ వాహనాల రిజిస్ట్రేషన్ టీఎస్ పేరుతో ఆన్‌లైన్ విక్రయంలో అమ్మకాలు జరిగాయి. అయితే, గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ పేరును టీజీగా మార్చాలని నిర్ణయించింది. ఈమేరకు రాష్ట్ర మంత్రివర్గ తీర్మానాన్ని కేంద్ర రవాణా శాఖ ఆమోదించింది. దీంతో రవాణా శాఖ గ్రీన్ సిగ్నల్ ఇస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో టీఎస్ పేరును టీజీగా మార్చడానికి మార్గం సుగమమైంది. ఈ నేపథ్యంలో టీజీ పేరుతో రాష్ట్రంలో వాహనాల రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. దీంతో ఆదాయంపై కన్నేసిన రాష్ట్ర రవాణా శాఖ ఫ్యాన్సీ నంబర్లను వేలం వేయడం ద్వారా భారీగా ఆదాయాన్ని రాబట్టాలని నిర్ణయించింది. గత మార్చి నెలలో ఖైరతాబాద్‌లోని రవాణా శాఖ ప్రధాన కార్యాలయంలో మొట్టమొదటి టిజి 09 0001 నంబర్‌కు రవాణా శాఖ వేలం నిర్వహించగా, రూ.9.61 లక్షలకు ఓ వాహనదారుడు కొనుగోలు చేశాడు. అలాగే, టిజి 09 0909, టిజి 09 0005, టిజి 09 0369, టిజి 09 0007, వరుసగా రూ.2,30 లక్షలు, రూ.2.21 లక్షలు, రూ.1.2 లక్షలు, రూ.1.07 లక్షలకు అమ్ముడు పోయాయి. తాజాగా, సికింద్రాబాద్ ఆర్టీవో కార్యాలయంలో ఓ ఫ్యాన్సీ నంబరు రవాణా శాఖకు కాసుల పంట పండిం చింది. టీజీ 10 9999 నంబరును వేలం వేయగా, రూ.6,00,999కి అమ్ముడు పోయింది . ఈ నంబరును చేజిక్కించుకోవడానికి మరో ఐదుగురు పోటీ పడ్డారు. చివరగా అత్యధికంగా రూ.6,00, 999 రికార్డు స్థాయి లో అమ్ముడు పోయింది. ఆ తరువాత 10ఎ 0001 అలాగే, 10ఎ 0009 నంబర్లు వరుసగా రూ.3,60,000, రూ.2,61,000 ఆదాయాన్ని రవాణా శాఖకు తెచ్చిపెట్టాయి. చివరగా టీజీ 10ఎ 0005 నంబరు కేవలం రూ.51,500కు అమ్ముడు పోయింది. టిజి 09 0909, 09 0005, 09 0002, 09 09369, 09 0007 నంబర్లు వరుసగా రూ.2.30 లక్షలు, రూ.2.21 లక్షలు, రూ.1.2 లక్షలు, రూ.1.20 లక్షలుతో పాటు రూ.1.07 లక్షలకు వేలంలో అమ్ముడు పోయాయి. కాగా, వేలం ఫ్యాన్సీ నంబర్ల విక్రయంతో మొత్తంగా తెలంగాణ రవాణా శాఖకు రూ.30,49,589 రూపాయల ఆదాయం సమకూరిందని రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

**ఆన్‌లైన్ వేలంలో రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు**

**అదృష్టసంఖ్య, క్రేజ్ పేరుతో ఎంతైనా వెచ్చిస్తున్న వాహనదారులు**

# మళ్లీ మరుగుతున్న 'కావేరి'




## నేడు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిన సిఎం స్టాలిన్!

**చెన్నై, జులై15 :** తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య వివాదం మరోసారి ముదురుతున్నది. కావేరీ జలాల విదాదం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ విషయంలో కర్ణాటక అవలంభిస్తున్న వైఖరిపై తమిళనాడు సిఎం ఎంకే స్టాలిన్ విమర్శించారు. అంతరాష్ట్ర నదీజలాల వివాదంపై సంబంధించి ఈ నెల 16న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 15 నాటికి కర్ణాటకలోని నాలుగు ప్రధాన డ్యామ్‌లలో నీటి నిల్వ టీఎంసీ75.586 టిఎంసిలు ఉండగా.. తమిళనాడు మెట్టూరు రిజర్వాయర్‌లో నీటి మట్టం 13.808 టిఎంసిలు మాత్రమే ఉందని తెలిపారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. ఈ సారి తగిన వర్షాలు కురిసే అవకాశం ఉందని.. కావేరి జలాల నియంత్రణ కమిటీ సూచనల మేరకు కర్ణాటక నీటి విడుదలకు నిరాకరించడం తమిళనాడు రైతులకు ద్రోహం చేయడమేన న్నారు. దీన్ని తమిళనాడు ఎప్పటికీ సహించదని స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళనాడుకు కావేరి నది నుంచి ప్రతిరోజూ ఎనిమిది వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కావేరీ వాటర్ రెగ్యులేషన్ కమిటీ కర్ణాటక ప్రభుత్వానికి ఆదేశించిన విషయం తెలిసిందే.

తమిళనాడుకు రాష్ట్ర అసెంబ్లీలోని అన్ని పార్టీల శాసనసభాపక్ష నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సిఎం స్టాలిన్ పేర్కొన్నారు. భేటీలో వివాదంపై అనుసరించాల్సిన అంశాలపై చర్చించ నున్నారు. సమావేశం 16న ఉదయం 11 గం.లకు సచివాలయంలో జరుగునున్నది. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదం 140 ఏళ్లకు పైగా కొనసా గుతున్నది.


కర్ణాటక నదిపై ఆనకట్టు నిర్మించాలని నిర్ణయించగా ..దాన్ని తమిళనాడు వ్యతిరేకించింది. ఈ వివాదం చాలా సంవత్సరాలు కొనసాగగా.. బ్రిటిష్ ప్రభుత్వం జోక్యం చేసుకొని రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదుర్చింది. ఈ ఒప్పందం ప్రకారం .. 556 వేల మిలియన్ క్యూబిక్ అడుగుల నీటిని తమిళనాడుకు, 177 వేల మిలియన్ క్యూబిన్ అడుగుల నీరు కర్ణాటకకు మళ్లించాలని నిర్ణయించారు. కావేరి నది కర్ణాటకలోని కొడగు జిల్లాలో పుట్టి తమిళనాడు గుండా ప్రవహించి బంగాళా ఖాతంలో కలుస్తుంది. నదిలో కొంత భాగం కేరళ, పుదుచ్చేరి సైతం ఉన్నది.

1972లో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ 1976లో నదీ జలాలకు సంబంధించి నాలుగు రాష్ట్రాల మధ్య ఒప్పందం చేసుకున్న ప్పటికీ నదీ జలాల విషయంలో ఇంకా విదాదం కొనసాగుతూ వస్తున్నది. బ్రిటీష్ ఒప్పందం చేసుకున్నప్పటకీ నదీ జలాల విషయంలో ఇంకా వివాదం కొనసాగుతూ వస్తున్నది. బ్రిటీష్ కాలంలో రిగిన ఒప్పందాన్ని కర్ణాటక పరిగణిలో ఇంకా వివాదం కొనసాగుతూ వస్తున్నది. బ్రిటిష్ కాలంలో జరిగిన ఒప్పందాన్ని కర్ణాటక పరిగణ లోకి తీసుకునేందుకు ఆసక్తి చూపడం లేదు. తమిళనాడుమాత్రం ఆ ఒప్పందమే సరైందన భావిస్తుంది.



పూరీలో సోమవారం జరిగిన 'బహుదాయాత్ర'లో జగన్నాధ రథలు తిరిగి వస్తున్న దృశ్యం

## నాలుగోసారి నేపాల్ ప్రధానిగా
# కెపి శర్మ ఓలి ప్రమాణం



**ఖాట్మండ్, జులై 15:** అస్థిరతకు మారుపేరైన హిమాలయ దేశం నేపాల్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. నూతన ప్రధానమంత్రిగా కెపి శర్మ ఓలి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు 22 మంత్రులు ప్రమాణం చేశారు. కాగా, నేపాల్ ప్రధానిగా ఓలి బాధ్యతు చేపట్టడం ఇది నాలుగోసారి కావడం విశేషం. నేపాల్ ప్రధానిగా కెపి శర్మ మరోసారి నియమితులైన విషయం తెలిసిందే. అంతకుముందు ప్రధానిగా ఉన్న పుష్పకమల్ దహల్ అలియాస్ ప్రచండ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం ఇటీవలె కుప్పకూలింది. ప్రజా ప్రతినిధుల సభలో విశ్వాస పరీక్షలో ప్రధాని పుష్పకుమార్ దహల్ ప్రచండ ఓడిపోయారు. 275 సీట్లున్న సభలో విశ్వాస తీర్మానం నెగ్గడానికి 138 సీట్లు కావాల్సి ఉండగా ప్రచండకు అనుకూలంగా 63 సీట్లు మాత్రమే వచ్చాయి. 194 ఓట్లు వ్యతిరేకంగా పడటంతో ప్రచండ ప్రధాని పదవి నుంచి వైదొలిగారు. దీంతో నేపాల్, యునైటెడ్ మార్క్సిస్ట్ లెనినిస్ట్, నేపాల్ కాంగ్రెస్‌లతో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వంలో కొత్త ప్రధానిగా ఓలిని అధ్యక్షుడు రామ్‌చంద్ర పౌడెల్ నియమించారు. మరోవైపు ఓలి నేతృత్వంలోని సిపిఎన్, యుఎంఎల్, మరో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా సారథ్యంలోని నేపాలీ కాంగ్రెస్ కూటమి మధ్య కొన్ని రోజుల క్రితమే అధికారం పంచుకోవడంపై ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే.

ఈ ఒప్పందం ప్రకారం తొలి 18 నెలలు ఓలి ప్రధానిగా ఉంటారు. ఆ తర్వాత పార్లమెంట్ గడువు ముగిసే వరకు దేవ్‌బా ప్రధానిగొ కొనసాగుతారు. ఓలి గతంలో మూడు సార్లు నేపాల్ ప్రధానిగా పనిచేశారు. 2015, 2016, 2018, 2021, ఆ తర్వాత కూడా కొన్ని రోజులు ప్రధానిగా పనిచేశారు. ఇప్పుడు నాలుగోసారి అధికారం చేపట్టారు.



## కాషాయ పాలకులు తప్పు చేసినా
# వేలెత్తి చూపుతాం
## స్వామి అవిముక్తేశ్వరానంద్

**ముంబై, జులై 15:** ప్రధాని నరేంద్రమోడీతో సమావేశంపై జ్యోతిర్‌మఠ్ శంకరాచార్యస్వామి అవిముక్తేశ్వరానంద్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ తన వద్దకు వచ్చి ప్రణామం చేశారని అన్నారు. తమ దగ్గరికి వచ్చిన వారిని ఆశీర్వదించడం తమ బాధ్యత అని చెప్పారు. అవిముక్తేశ్వరానంద్ సోమవారం ముంబైలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మోడీ తమ శత్రువేమీ కాదని అన్నారు. తాము ఆయన మేలు కోరేవారమని చెప్పారు. మోడీ ఎలాంటి తప్పు చేసినా అప్పుడు కూడా తాము వారిని వేలెత్తి చూపుతామని స్పష్టం చేశారు.

కాగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు ప్రధాని మోడీ ముంబైకి వచ్చిన సందర్భంగా స్వామి అవిముక్తేశ్వరానంద్‌ను కలిశారు.

# డికె శివకుమార్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ!
## ఆదాయానికి మించిన ఆస్తుల కేసు



**న్యూఢిల్లీ, జులై 15:** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టేసింది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు సుప్రీం కోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారంలో తనపై నమోద్దైన సిబిఐ కేసును కొట్టేయాలంటూ ఆయన దాఖలుచేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. దీనిపై కర్ణాటక హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం వెల్లడించింది. డికె పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలిపింది. 2013-18మధ్య అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో శివకుమార్ మంత్రిగా వ్యవహరించారు. ఆ సమయంలో డికె సంపాదనలో రూ.74 కోట్లు లెక్కకు మించిన ఆదాయం ఉందని ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆయన నివాసం, ఆఫీసుల్లో ఐటి శాఖ సోదాలు జరిపి కొంత మొత్తాన్ని స్వాధీనం చేసుకుంది. అనంతరం ఈ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ దర్యాప్తు చేపట్టింది. ఈ విచారణ ఆధారంగా 2020 సిబిఐ ఆయనపై కేసు నమోదు చేసింది. ఈ కేసును సవాల్ చేస్తూ శివకుమార్ 2021లో కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు.

అప్పట్లో దీనిపై ఉన్నత న్యాయస్థానం కొంత కాలం మధ్యంతర స్టే విధించింది. ఈ క్రమంలోనే సిబిఐ కేసును కొట్టేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను గతేడాది అక్టోబరులో హైకోర్టు కొట్టేసింది. అంతేగాక.. దీనిపై దర్యాప్తు చేసి మూడు నెలల్లోగా నివేదిక అందివ్వాలని సీబీఐ ఆదేశించింది. ఈ తీర్పుపై డీకే సుప్రీం కోర్టును ఆశ్రయించగా.. ఆయనకుఏ ఎలాంటి ఉపశమనం లభించలేదు. ఆయన క్వాష్ పిటిషన్‌ను కోర్టు సోమవారం కొట్టివేసింది.

# జగన్నాధుడి ఆలయం రహస్య గదిలో పాములు?



**పూరీ, జులై 15:** పూరీ జగన్నాథ స్వామి ఆలయం రహస్య గదిలో పాములు కాపాలా ఉన్నాయంటూ జరిగిన ప్రచారంపై విశ్రాంతి జడ్జి జస్టిస్ బిశ్వనాథ్ స్పందించారు. ఒడిశాలోని విశ్వప్రసిద్ధ శ్రీ క్షేత్రంలో పూరీ జగన్నాథుని రత్న భాండాగారాన్ని అధికారులు తెరిచిన విషయం తెలిసిందే. యావత్ దేశం ఉత్కంఠంగా ఎదురు చూస్తోన్న వేళ 46ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆలయంలోని రహస్య గది తలుపులు మెజిస్ట్రేట్ సమక్షంలో తెరిచారు. ఈ సందర్భంగా స్వామి వారికి చెందినవిలువైన వస్తువుల్ని లెక్కించేందుకు 11 మందితో ఏర్పాటు చేసిన బృందానికి సారథ్యం వహిస్తున్న ఒడిశా హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ బిశ్వనాథ్ మాట్లాడారు. మేజిస్ట్రేట్ సమక్షంలో గది తాళాలు పగులగొట్టిన తర్వాత తమ బృందం గదిలోకి ప్రవేశించిందని తెలిపారు. ఈ 'రహస్యగది' లోపల భాండాగారానికి పాములు కాపాలాగా ఉన్నాయంటూ పెద్ద ఎత్తున జరిగినప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. తమ బృందంలో ఏడెనిమిది మంది ఆలయ మేనేజ్‌మెంట్ సభ్యులు ఉన్నారని.. వీరంతా బహుడా యాత్ర సన్నహాల్లో బిజీగా ఉన్నందున తనిఖీలకు, ఆభరణాల తరలింపు నకు తగిన సమయం లభించలేదని చెప్పారు. అందువల్ల దేవతా మూర్తుల ఆభరణాలు, విలు వైన రత్నాలను తరలింపునకు మరో తేదీని నిర్ణయిస్తామని తెలిపారు. శ్రీ జగన్నాథ్ ఆలయం పాలనాధికారి పాడిమాట్లాడుతూ.. అవుటర్ ట్రెజరీలో భద్రపరిచిన ఆభరణాలను ఆలయం ప్రాంగణంలోపల తాత్కాలికంగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించినట్లు చెప్పారు. ఆ తర్వాత దీనికి మెజిస్ట్రేట్ సమక్షంలో సీలు వేసినట్లువెల్లడించారు.

ఇదిలాఉండగా .. పెంచిన తల్లి సన్నిధిలో జగన్నాథుని లీలలు ముగియ డంతో సోమవారం బలభద్ర, సుభద్ర, సుదర్శ నులతో కలిసి స్వామి శ్రీక్షేత్రానికి బయల్దేరారు. నందిఘోష్, తాళధ్వజ, దర్పదళన్ రథాలపై చేరుకోనున్నారు. ఈ వేడుకనే బహుదా యాత్రగా పేర్కొంటారు.

# నేనసలు చనిపోయాననే అనుకొన్నా! : ట్రంప్



**వాషింగ్టన్, జులై 15:** కాల్పుల ఘటన తర్వాత మళ్లీ ఇలా అందరి ముందుకు వస్తానని అనుకోలేదని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మృత్యువు నుంచి తృటిలో తప్పించుకున్నారు. ఆయన ప్రసంగిస్తుండగా ఓ వ్యక్తి కాల్పులు జరపడంతో చెవికి గాయమైన సంగతి తెలిసిందే. దీని గురించి తాజాగా ట్రంప్ స్పందించారు. ఆ దాడిలో తాను చనిపోయాననే అనుకున్నానని వ్యాఖ్యానించారు. ఈ మేరకు అమెరికన్ వార్తా సంస్థతో మాట్లాడారు.'అసలు నేను మీ ముందు ఇలా ఉండేవాడిని కాదు. కాల్పుల ఘటనలో చనిపోయాననే అనుకున్నా. ఇదొక చిత్రమైన పరిస్థితి' అని ట్రంప్ వ్యాఖ్యానించినట్లు మీడియా సంస్థ వెల్లడించింది. ఆ సమయంలో ఆయన చెవికి బ్యాండేజ్ ఉన్నట్లు పేర్కొంది. రిపబ్లిక్ నేషనల్ కన్వెన్షన్‌లో పాల్గొనేందుకు విమానంలో ప్రయాణిస్తూ మాజీ అధ్యక్షుడు ఈ విధంగా స్పందించారు. 'ఇలాంటి చర్య మనదేశంలో జరగడం నమ్మశక్యంగా లేదు. కాల్పుల శబ్దాలు వినగానే ఏదో జరుగుతోందని అర్థమైంది. నా కుడి చెవి పైభాగం నుంచి బుల్లెట్ దూసుకెళ్లింది' అని ట్రంప్ దాడి వెంటనే స్పందించిన సంగతి తెలిసిందే.

ఈ ఘటన తర్వాత అధ్యక్ష రేసు ఏకపక్షమవుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తూటా తాకిన వెంటనే కిందకు వంగి..తర్వాత పిడికిలి బిగించి బలంగా పైకి లేచిన ట్రంప్ తీరు పలువురుని ఆకట్టుకొంది. 'అమెరికాకు కావాల్సింది ఇలాంటి యోధుడే' అంటూ రిపబ్లికన్లు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మరోవైపు ఆయన వ్యతిరేకులు కుట్ర సిద్ధాంతాలకు తెరతీశారని ఆరోపించారు. ఇదంతా సానుభూతి కోసమా..? ఇలాంటి నమ్మలేమని ఓ నెటిజన్లు పోస్టు పెట్టారు.



# రష్యా సైన్యానికి హాజీపూర్ బూట్లు
## భారత్ పాదరక్షలకు పెరుగుతున్న డిమాండ్

**వైశాలి, జులై 15:** రష్యా-ఉక్రెయిన్ మధ్య చాలాకాలంగా భీకర యుద్ధం కొనసాగుతోంది. అలాంటి రష్యాలో ఆ దేశ సైనికులు వేసుకునే బూట్లు భారత్‌లో తయారవుతాయన్న సంగతి అతికొద్ది మందికి మాత్రమే తెలుసు. రష్యా సైనికులు ధరించే ఈ బూట్లు బీహార్‌లోని హాజీపూర్‌లో తయారవుతున్నాయి. అసలు అయితే హాజీపూర్ నగరం.. వ్యవసాయ ఉత్పత్తులకు ప్రసిద్ధి. అలాంటి నగరం రష్యా సైనికులకు బూట్లను తయారుచేయడం ద్వారా అంతర్జాతీయ ఖ్యాతిని పొందింది. హాజీపూర్‌లోని కాంపిటెన్స్ ఎక్స్‌పోర్ట్సు సంస్థ జనరల్ మేనేజర్ సాహిబ్‌కుమార్ రాయ్ మాట్లాడుతూ.. 2018లో ఈసంస్థద్వారా బూట్లతయారీ ప్రారంభించామని తెలిపారు. తొలుత ఈ బూట్లను రష్యాకు ఎగుమతి చేశామని తెలిపారు. ఈ బూట్లను ఆ దేశ వాతావరణానికి అనుగుణంగా తయారు చేసినట్లు వెల్లడించారు. మైనస్ 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలను సైతం ఈ బూట్లు తట్టుకుంటాయని చెప్పారు. ఇక ఈ బూట్ల బరువు స్వల్పంగా ఉంటాయన్నారు. వీటిని ధరించడం వల్ల జారిపడే అవకాశం ఉండద న్నారు. ఈ బూట్లకు వాడే సోల్ సైతం ప్రత్యేకత కలిగి ఉంటుందన్నారు.కాంపిటెన్స్ ఎక్స్‌పోర్ట్సు.. బిహార్‌లో ప్రపంచ స్థాయి సంస్థగా ఖ్యాతికెక్కిందన్నారు. తమ సంస్థలో 300 మంది ఉద్యోగులు ఉంటే.. వారిలో 70 శాతం మంది మహిళలే ఉన్నారని తెలిపారు. గతేడాది రూ. 100 కోట్ల విలువైన 1.5 మిలియన్‌ల జతల బూట్లను ఎగుమతి చేశామన్నారు. వచ్చే యేడాది దీనిని 50 శాతం మేర పెంచే ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు.

# శరద్‌పవార్‌ను కలిసిన అజిత్‌పవార్ అనుచరుడు



**ముంబై, జులై 15:** మహారాష్ట్ర మంత్రి, ఎన్సీపి చీఫ్ అజిత్‌పవార్ అనుచరుడు ఛగన్ భుజ్‌బల్ ఎన్సీపి(ఎస్పీ) చీఫ్ శరద్‌పవార్‌ను సోమవారం కలిశారు. ఆయన నివాసానికి వెళ్లిన భుజ్‌జల్ మరాఠా కోటా, ఒబిసి నిరసనలపై చర్చించారు. ఈ సమస్యల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని శరద్‌పవార్‌ను కోరారు. అనంతరం మంత్రి ఛగన్ భుజ్‌బల్ మీడియాతో మాటాడారు. శరద్‌పవార్‌తో దాదాపు గంటన్నరసేపు సమావేశమైనట్లు తెలిపారు. మరాఠా కోటా, ఒబిసి నిరసనల నేపథ్యంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో పరిస్థితులు చాలా ఉద్రిక్తంగా ఉన్నాయన్నారు. కాగా, శరద్‌పవార్ మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలోని ఒబిసిల సమస్యలను పరిష్కరించారని ఛగన్‌భుజ్‌బల్ తెలిపారు. అందుకే ఇప్పుడు ఆయన జోక్యాన్ని కోరినట్లుచెప్పారు. సిఎం ఏక్‌నాథ్ షిండే, రాష్ట్రంలోని ముఖ్యనేతలతో చర్చించడానికి ఆయన అంగీకరించారన్నారు. ఆయనకు ఆరోగ్యం బాగో లేదు కాబట్టి కోలుకోవడానికి రెండు రోజులు అవసరమని చెప్పారన్నారు. అలాగే శరద్‌పవార్ విశ్రాంతి తీసుకోవడంతో ఆయనను కలిసేందుకు సుమారు గంటన్నర వేచి ఉన్నానని అన్నారు. మరోవైపు శరద్‌పవార్‌ను ఛగన్‌భుజ్‌బల్ కలవడం ఎన్సీపిలో చర్చకు దారితీసింది. సీనియర్ నేత అయిన ఆయన అజిత్‌పవార్ ఎన్సీపిలో ఇమడలేకపోతున్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో తిరిగి శరద్‌పవార్ వర్గంలో చేరేందుకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి.

# జమ్మూ కాశ్మీర్ మాజీ సిఎం భార్యకు సుప్రీం నోటీసులు



**న్యూఢిల్లీ, జులై 15:** జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా దాఖలు చేసిన విడాకుల పిటిషన్‌లో ఆయన భార్య పాయల్ అబ్దుల్లాకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. గతంలో తన భార్యతో విడాకులు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా తిరస్కరించింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. జస్టిస్ సుధాన్షు దులియా, జస్టిస్ అహ్సానుదిన్ ధర్మాసనం విచారణ జరిపి ఆరు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆయన భార్యకు నోటీసులు జారీ చేసింది.

ఒమర్ అబ్దుల్లా ఇప్పటికే 15 యేళ్ల నుంచి విడిగా ఉంటున్నారని ఆయన తరఫు న్యాయవాది కపిల్‌సిబల్ కోర్టుకు తెలియజేశారు. ఇన్ని యేళ్లపాటు విడిగా ఉన్న వారి వివాహ బంధం సజీవంగా లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసు ఆర్టికల్ 142ను ఉపయోగించి తన క్లైంట్ ఒమర్ అబ్దుల్లాకి విడాకులు మంజూరు చేయాలని కోర్టును కోరారు.

2016తో తనకు తన భార్య నుంచి విడాకులు కావాలని ఒమర్ అబ్దుల్లా ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించగా.. ఆయన చెప్పిన కారణాలు సరైనవి కాదని, నిరూపించడానికి అవకాశం లేదని విడాకుల పిటిషన్‌ను తిరస్కరించింది. అనంతరం ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా.. ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించడంతో ఒమర్ అబ్దుల్లా సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.

# అసోం, ఉత్తరాదిలో భారీ వర్షాలు
## పలుచోట్ల విద్యాసంస్థలకు సెలవులు



**న్యూఢిల్లీ, జులై 15:** కేరళ, గోవా, మహారాష్ట్ర, ఒడిస్సా, మేఘాలయ, అస్సాం, పశ్చిమబెంగాల్, సిక్కిం, బీహార్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకతో సహా దేశంలోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తడం, ఈదురుగాలుల కారణంగా చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరుగుతున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల్లో అధికారులు స్కూళ్లు, కాలేజీలు సహా అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటిస్తున్నారు. అంతేకాదు రానున్న రోజుల్లో భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో మరింత అలర్ట్ అయ్యారు. భారీ వర్షాల దృష్ట్యా కర్ణాటక, గోవా, కేరళ రాష్ట్రాల్లోవాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ రాష్ట్రాల్లో పాఠశాలలు, కళాశాలలు సహా అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాయి. గోవాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ వాతావరణశాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. దీంతో జులై 15,16 తేదీల్లో విద్యాసంస్థలకు అక్కడి ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. కేరళలోని మలప్పురం, కన్నూర్, కాసరగోడ్‌లకు సోమవారం రెడ్ అలర్ట్ ప్రకటించగా ఎర్నాకులం, త్రిసూర్, పాలక్కాడ్, కోజికోడ్, వాయనాడ్ జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. త్రిసూర్, మలప్పురం,కోజికోడ్, కన్నూర్, కాసరగోడ్, ఎర్నాకులం, వాయనాడ్‌తో సహా ఏడు జిల్లాల్లోని అన్ని పాఠశాలలు మూసివేశారు. ఉత్తర కన్నడ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కర్ణాటకలోని కార్వార్, అంకోలా, కుంటా, హోన్నావర్, భత్కల్, సిర్సి, సిద్ధాపూర్, ఎల్లాపూర్, దండేలి, జోయిడా తాలూకాలలోని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు.

# ఇమ్రాన్‌ఖాన్ పార్టీ పిటిఐపై నిషేధం!

**ఇస్లామాబాద్, జులై 15:** జైలు శిక్ష అనుభవిస్తున్న తెహ్రీక్ - ఈ - ఇన్సాఫ్ చీఫ్, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు పాకిస్థాన్‌లోని షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని ప్రభుత్వం షాక్ ఇచ్చింది.జైలు శిక్ష అనుభవిస్తున్న తెహ్రీక్ -ఈ -ఇన్సాఫ్ చీఫ్, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు పాకిస్థాన్‌లోని షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఇమ్రాన్ పార్టీ పిటీఐని నిషేధించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆ దేశ సమాచార, ప్రసార మంత్రి అత్తాఫూర్ తరార్ సోమవారం ప్రకటించారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై పిటిఐని నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించినట్లు పాక్ మీడియా పేర్కొంది. పిటిఐని నిషేధించడానికి విదేశీ నిధుల కేసు, మే 9 అలర్లు, సైఫర్ ఎపిసోడ్ సహా పలు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని తాము విశ్వసిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కాగా, రిజర్వ్‌డ్ సీట్ల విషయంలో పిటిఐకి, అక్రమం వివాహం కేసులో ఇమ్రాన్ ఖాన్‌కి ఇటీవలే సుప్రీంకోర్టులో ఉపశమనం కలిగిన విషయం తెలిసిందే. సుప్రీం తీర్పు వెలువడిన రెండు రోజులకే ప్రభుత్వం ఈ నిర్ణయంతీసుకోవడం గమనార్హం. మహిళలు, మైనారిటీలకు రిజర్వు చేసిన సీట్లను కేటాయించేందుకు ఆ పార్టీకి అర్హత ఉందని ఆ దేశ సుప్రీం కోర్టు రెండు రోజుల క్రితం కీలక తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. సుప్రీం తీర్పుతో జాతీయ అసెంబ్లీలో 23 రిజర్వ్‌డ్ స్థానాలను పీటీఐ దక్కించుకుంది. తద్వారా పార్టీ సీట్లు 86 నుంచి 109కి పెరిగాయి. దీంతో పిటిఐ ఆ దేశంలో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా అవతరించింది. 71 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్ 1996లో పీటీఐని స్థాపించారు. 2018లో ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది.

## గోకులం పథకం పునరుద్ధరణకు ప్రభుత్వం నిర్ణయం

### వందలాది మంది పాడి రైతులకు ప్రయోజనం -జగన్ ప్రభుత్వం పక్కన పెట్టిన పథకానికి పునర్జీవం



ఆనందపురం, జూలై 15, ప్రభాతవార్త

పాడి రైతుకు ఎంతో ప్రయోజనకరమైన గోకుల పథకాన్ని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పక్కన పెట్టగా ఆ పథకాన్ని పురరుద్ధరించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆదేశాలు రావడంతో పాడి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కమ్మల పాకల స్థానంలో రేకులు షెడ్లు నిర్మించి ఎండా వానలకు గురికాకుండా పశువులకు సురక్షిత అవాసం ఏర్పాటు చేయడం గోకుల పథకం ముఖ్య ఉద్దేశం పాడి పశువుల సంరక్షణ రైతులకు ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో 2014 లో అప్పటి టీడీపీ ప్రభుత్వం గోకుల పథకం ప్రారంభించింది షెడ్ల నిర్మాణానికి రైతులు తమ వాటా కింద 10శాతం నిధులు సమకూర్చితే ప్రభుత్వం 90శాతం ఉపాది హామీ నిధులను మంజూరు చేసింది కాగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంతలోకి వచ్చిన వెంటనే రాజకీయ నెపంతో అవకతవకులు జరిగాయిని పథకాన్ని పూర్తిగా పక్కన పెట్టింది చాలా మంది రైతులు తమ వాటా చెల్లించి నిర్మాణాలు పూర్తి చేసుకున్నా బిల్లులు మాత్రం చెల్లించలేదు. దీంతో ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం పథకాన్ని పునరుద్ధరించి రైతులకు బాసటగా నిలవాలని నిర్ణయించింది విశాఖ జిల్లాల్లో అప్పట్లో సుమారు 3వేలు యూనిట్లకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. కాగా సగానికి పైబడి షెడ్లు సగంలోనే ఉండిపాయాయి కాగా అలాంటి వారిని ఆదుకోవడంతో పాటు కొత్తగా అర్హులైన పాడి రైతులందరికీ గోకులం షెడ్లను మంజూరు చేయలని నిర్ణియించింది రెండు పశువులు ఉండే షెట్లు కు రూ. 1.15 లక్షలు నాలుగు పశువుల షెడ్లుకు రూ. 1.85 లక్షలు ఆరు పశువులు సెడ్డుకు రూ. 2.30లక్షలు చొప్పున ఉపాధి హామీ పథఖం నిధులను అందించనుంది అందులో రైతులు తమ వాటి కింద 10శాతం నిధులను సమకూరిస్తే సరిపోతుంది గొర్రెలు మేకలు కోళ్ళ పెంపకం కోసం షేడ్లును నిర్మించి కోవాడానికి కూడా ప్రభుత్వం అనుమతిని ఇస్తుంది. అయితే నిధులలో 70శాతం మాత్రమే రాయితీ లభించగా రైతులు తమ వాటి కింద 30శాతం నిధులను సమకూర్చవలసి ఉంటుంది. 20గొర్రెలు షెడ్డుకు రూ. 87వేలు, 200కోళ్ల పెంకానికి రూ. 1.32లక్షలు చొప్పున నిధులను అందిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విధి విధానాలు వెలువడిన వెంటనే అర్హులైన రైతులందరికి పథకం వర్తింజేసి పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## కొండవాలు కాలనీ వాసులకు పొంచి ఉన్న ప్రమాదం

### -రక్షణ గోడ నిర్మించాలని వినతి



ఆనందపురం, జూలై 15, ప్రభాతవార్త

ఆనందపురం ప్రభుత్వ కార్యాలయాలకు అనుకొని ఉన్న కొండపై నిర్మించిన కాలనీవాసులకు ప్రమాదం పొంచి ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొండ అంచువరకూ ఇళ్ళు నిర్మించడంతో ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా ప్రమాదాలకు గురవుతున్నారు మండల పరిషత్ కార్యాలయాలకు ఆనుకొని ఉన్న కొండ అంచు వరకు కాలనీ స్థలాలను కేటాయించగా చాలమంది ఇళ్లు నిర్మించుకున్నారు. 15అడుగుల ఎత్తున గల కొండ చివర అంచు వరకు ఇళ్లను నిర్మించారు. కాగా వర్షాలు కురిసే సమయంలో కొండ అంచులు కోతకు గురై మట్టి కిందకు కొట్టుకుపోతుంది దీంతో కొంతకాలానికి ఇల్లుల అంచుల వరకు మట్టి కొరివేతకు గురైతే ఇల్లుల కూలిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ముందు చూపు లేకుండా ప్రభుత్వకార్యాలయాల వరకు ఇలులు చొచ్చుకొని వచ్చేటట్టు స్థలాలు కేటాయించడం పట లపలు విమర్శలు వినిపిస్తున్నాయి. కొండ అంచులు కోతకు గురి కాకుండా రక్షణ గోడ నిర్మించి రాబోయే ప్రమాదాల నుంచి కాపాడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## పంచాయితీ కార్యాలయంలో ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి చిత్రపటాల ఆవిష్కరణ



ఆనందపురం, జూలై 15, ప్రభాతవార్త

మండలంలో బంటుపల్లి వారి గ్రామా పంచాయితీ కార్యాలయంలో సోమవారం ఎన్టీఏ కూటమి నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఫోటోలను కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పంచాయితీ పరిధిలో ఉన్నసమస్యలను పార్టీలకు అతీతంగా పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోన పైడ్రాజు శ్రీను, కార్యదర్శి ప్రసాద్ కూటమి నాయకులు బంటుపల్లి శ్రీనివాసరావు బుజ్జి ఆర్ నాగరాజు, నరసింగరావు మీసాల శ్రీను, సత్తిబాబు, సంతోష్, శ్రీను, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో సమస్యలపై ఎమ్మెల్యేకి వినతిపత్రం



అగనంపూడి, జూలై 15, ప్రభాతవార్త

వార్డులో పలు సమస్యలపై వార్డు ఇంచార్జి ఇల్లపు ప్రసాదు స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు వార్డులో సమస్యలపై వినతిపత్రం అందిజేశారు. వార్డులో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి శ్రీనివాసరావు, మాజీ ఉపసర్పంచ్ గణేష్, టిడిపి యూత్ లీడర్ అచ్చుతు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ ఫుల్ ఫ్యామిలి సినిమా పేకమేడలు



### జూలై 19న విడుదల

విశాఖపట్నం, జూలై 15, ప్రభాతవార్త

పేడమేడలు సినిమా యూనిట్ విశాఖలో సందడి చేసింది. క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్ బ్యానర్‌పై నా పేరు శివఫేమ్ వినోద్‌కిషన్ హీరోగా అనూష కృష్ణ హీరోయిన్‌గా నీలగిరి మామిళ్ల దర్శకత్వంలో రాకేష్ వర్రే నిర్మాణంలో యూత్ ఫుల్ ఫ్యామిలి సినిమా పేకమేడలు చిత్రం ప్రమోషన్‌లో భాగంగా సోమవారం డాబాగార్డెన్స్ వద్ద గల 7లాంప్ హోటల్లో విలేకరులు సమావేశంలో నిర్వహించారు. హీరో వినోద్‌కిషన్ మాట్లాడుతూ క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్ పతాకంపై నిర్మించిన ఈ సినిమా ఈనెల 19న విడుదల అవుతుందన్నారు. స్మారన్ మంచి సంగీతం అందించారు. హీరోయిన్ అనూష కృష్ణ మాట్లాడుతూ తనకు తెలుగులో ఇది తొలి సినిమా గతంలో కన్నడ సినిమాలు చేశాను అన్నారు. సింహాచలం స్వామి ఆశీస్సులు తీసికున్నాం అన్నారు. దర్శకుడు నీలగిరి మామిళ్ళ ఈ సినిమా బాగా తెరకెక్కించారు అన్నారు. నిర్మాత రాకేష్ వర్రె మాట్లాడుతూ సినిమా ప్రమోషన్ కోసం విశాఖ రావడం ఇదే తొలిసారి అని తెలిపారు. తాను గతంలో బాహుబలి, మిర్చి సినిమాల్లో నటించాను అని గుర్తు చేసుకున్నారు. చిత్రం ట్రైలర్‌కి మంచి ఆదరణ వచ్చింది. విశాఖ ప్రేక్షకులు సినిమాలు బాగా ఆదరిస్తారు అని సంతోషం వ్యక్తం చేశారు తాను హీరోగా నటించిన సినిమా విశాఖలో అల్లుడిని అని తెలిపారు. మధ్య తరగతి ప్రజలు పడే బాధలు హాస్యభరితంగా తెరక్కించాం ఆఖరి అరగంట క్లైమాక్స్ సినిమాకి హైలెట్ అవుతుందన్నారు. స్మానన్ మంచి సంగీతం అందించారు. అని ప్రశంసించారు. కథ డిమాండ్ ఆధారంగానే వేరే హీరోను తీసుకున్నాం అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## సెయింట్ థెరిస్సా హైస్కూల్ 1978-79 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

జగదాంబ, జూలై 15, ప్రభాతవార్త



నర్సీపట్నం, పెద్దబొడ్డేపల్లి సెయింట్ థెరిస్సా ఆర్సీఎం హైస్కూల్‌లో చదువుకున్న 1978–1979 బ్యాచ్ మిత్రులందరూ కలుసుకుని వారి వారి అనుభవాలను నెమరు వేసుకున్నారు. మిత్రులు ఎస్‌కె నాగూర్, ఎవిఆర్‌కె రాజు, వై. నరసింహారావు, వి. సన్యాసిరాజు రిటైర్‌మెంట్ సందర్భంగా ఆనాటి మిత్రులంతా కలిసి ఆ నలుగురు దంపతులను బొకే, శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. తర్వాత వారు చదువుకున్న ఉపాధ్యాయులు ఆనంతరావు, శంకరరావు, పాపారావు, మాష్టారులను రిటైరైన మిత్రులంతాకలిసి ఘనంగా సన్మానించారు. వీరికి సన్మానించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆనందరావు మాష్టారు మాట్లాడుతూ మీరంతా పదోతరగతి చదివి 45 సంవత్సరాలు గడిచిపోయినా మమ్మల్ని మరచిపోకుండా ఉండడం విశేషం అని, ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే శంకరరావు మాస్టారు మాట్లాడుతూ 2016 నుండి ప్రతి ఏటా ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశ్, రాజు పద్మావతిరెడ్డి, సత్తిబాబు తదితరులు కార్యక్రమాన్ని సక్రమంగా జరిపించారు.

## సంగీత, నృత్య కళాకారులను అందరూ ప్రోత్సహించాలి

జగదాంబ, జూలై 15, ప్రభాతవార్త




సంగీత, నృత్య కళాకారులను ప్రోత్సహించాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం అల్లూరి విజ్ఞానకేంద్రంలో నాట్యపరిమళ మ్యూజికల్ డాన్స్ అకాడమి ఆధ్వర్యంలో సంగీతం, నృత్యంపై నైపుణ్యపరీక్ష నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను, బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంవిరాజశేఖర్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ భారతీయ కళలను ఆదరిస్తున్న సంగీత నృత్యకళాకారులను ప్రోత్సహించాలనా న్నరు. భారతీయ సనాతన సాంప్రదాయంలో భాగమైన కళలను కళాకారులను ప్రోత్సహిస్తే మన భారతీయ కళావైభవం విశ్వవ్యాప్తం అవుతుందన్నారు. గౌరవ అతిథి మిలీనియం శేఖర్ ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ కెఎంకెరమేష్, ఫోటోజర్నలిస్టు ఎంవి. శ్రీనివాసరెడ్డి, సంస్థ వ్యవస్థాపకులు కె. సత్యనారాయణరెడ్డి, కె. లిపికారెడ్డి, వై. బాలగణేష్ విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గిరిజన అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం : అరుకు ఎంపీ తనుజారాణి



విశాఖపట్నం జూలై 15, ప్రభాతవార్త

గిరిజన ప్రాంత అభివృదిధక శక్తివంచన లేకుండా తన వంతు బాధ్యతగా కృషి చేస్తామని అరుకు ఎంపీ డా. తనుజారాణి అన్నారు. నగరంలోని సోమవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో గిరిజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందిన పాడేరు. అరుకు ఎమ్మెల్యేలు అరుకు ఎంపీలను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ గిరిజనులకు నష్టం కలిగించే విధంగా ఉన్న జీవో 3పై పార్లమెంట్లో చర్చించి గిరిజనాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధికై అసెంబ్లీలో అన్ని అంశాలపై చర్చించి ప్రభుత్వం నుంచి నిధుల మంజూరునకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగానే వచ్చే నెల 9వ తేదీన నిర్వహించినున్న ప్రపంచ గిరిజన దినోత్సవ వేడుకలకు సంబందించిన పోస్టర్ను వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమలో గిరిజన సంఘాల ప్రతినిధులు లకే చిట్టిబాబు విశాఖ జిల్లా గిరిజన ఐక్యవేదిక ముఖ్య సలహాదారు రామారావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు కొక్కుల రామారావు, ఆత్మతృప్తి చారిటబుల్ వ్యవస్థాపకులు అంబిడి రాజయ్య, గిరిజన ఉద్యోగులు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చిత్తయ్య, బహుజన టీచర్స్ జిల్లా అధ్యక్షులు ఈశ్వరరావు, గిరిజాగృతి సంఘం అధ్యక్షుడు మోరి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల సమక్షంలో భాజపాలో చేరిన మహ్మద్‌గౌస్

విశాఖపట్నం, జూలై 15 ప్రభావార్త



సంఘసేవకుడు మహ్మద్ గౌస్ కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్‌ల సమక్షంలో సోమవారం సాయంత్రం లాన్స్‌బే కోలనీ లోగల బీజేపీ కారా ్యలయంలో మం త్రులు కండువ కప్పో పార్టీలోకి ఆహ్వానించారు. మూడున్నర దశాబ్దాలుగా చినవాల్తేరు లోని మహ్మాదదీయా మసీదు అధ్యక్షుడిగా సేవలందించారు. కార్పొరేషన్ ఎన్నికల్లో 18వ వార్డు నుంచి గౌస్ తన భార్యను స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయాంలో కాంగ్రెస్ లో చేరారు. దేశ అభ్యున్నతికి ఆహర్నిశలు శ్రమిస్తున్న ప్రధాని మోదీ నాయకత్వంపై ఆకర్షితుడినై భాజాపా లో చేరానన్నారు. సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు ఎమె ్మల్యే విష్ణుకుమార్‌రాజు, జిల్లా అధ్యక్షులు మేడపాటి నరేంద్ర లకు గౌస్ ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఘనస్వాగతం



మధురవాడ, జూలై 15, ప్రభాతవార్త

మంత్రిగా బాద్యతలు స్వీకరించి మొదటిసారిగా విశాఖకు సోమవారం విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్‌కు విశాఖ విమానాశ్రయములో శంకర్‌పౌండేషన్ కంటి ఆసుపత్రి తరుపున కె బంగార్రాజు డిప్యూటీ జనరల్ మేనేజర్ ఘనస్వాగతం పలికారు. శంకర్‌ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సాధించిన ప్రగతి గురించి సమాజానికి నిర్విరామంగా చేస్తున్న ఉచిత కంటి సేవలు గురించి మంత్రి కి వివరించారు. ఆసుపత్రిని సందర్శించవలసినదిగా బంగార్రాజు ఆహ్వానించారు. ఈసందర్బంగా శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వార్షిక రిపోర్టును మంత్రికి అందజేశారు. పెనుమత్స విష్ణుకుమార్‌రాజు విశాఖ నార్త్ స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో పరిహారంతో సమస్యలను తీర్చాలంటూ కలెక్టర్‌కు సర్పంచులు మొర

రాజవొమ్మంగి, జూలై 15, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలంలో జరుగుతున్న 516ఈ జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో నష్టపరిహారంతో బాటు సమస్యలను తీర్చాలంటూ సర్పంచులు ఆగూరి సుబ్బలక్ష్మి, కొంగర మురళీ కృష్ణలు జిల్లాకలెక్టర్ దినేష్‌కుమార్‌కు అర్జీలను ఇచ్చారు. అల్లూరి జిల్లాకలెక్టర్‌గా బాద్యతలను స్వీకరించిన తదుపరి మొట్టమొదటిగా రంపచోడవరం ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందనకు ఆయన వచ్చారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో సర్పంచులు పుష్పగుచ్చాలను ఇచ్చి సమస్యలను పరిష్కరించాలని కోరారు. తంటికొండ పంచాయతీలో జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా తంటికొండ గ్రామానికి చేరి ఉన్న కొండ ప్రాంతం నీరు చెరువుల్లోకి వెళ్ళడానికి డ్రైన్‌లు నిర్మించాలని, రోడ్డు మద్యలో రెండు ప్రాంతాల్లో నిర్మిస్తున్నవంతెనలను త్వరగా పూర్తి చేసి నీరు చెరువులోకి వెళ్ళే విధంగా చూడాలని కోరారు. ఈపనులు వేగంగా పూర్తి చేసి రైతులకు సాగు సమస్య లేకుండా చూడాలన్నారు. సింగంపల్లి, వట్టిగడ్డ, తంటికొండ ప్రాంతాల్లో తొలగించిన చేతిపంపులు ప్రాంతాల్లో నూతన చేతిపంపులు నిర్మించాలని, రోడ్డు నిర్మాణ పనుల్లో తొలగించిన రెండు బస్‌షెల్టర్లు నిర్మించేలా చూడాలని, ఇళ్ళు కోల్పోయిన వారికి నష్ట పరిహారాన్ని ఇప్పించాలని సర్పంచ్ సుబ్బలక్ష్మి కోరారు. తంటికొండ నుండి గింజర్తి వెళ్ళే రహదారి మద్యలో వట్టిగడ్డ వాగుపై వంతెన నిర్మించి సిసి రోడ్డును ఏర్పాటు చేయడానికి నిధులను ఇప్పించాలని సర్పంచ్ సుబ్బలక్ష్మిని కలెక్టర్‌ను కోరారు. జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా జెడ్డంగి తొలగించిన సురక్షిత త్రాగునీటి పథకం, ఆలయాలకు నేటికీ నష్టపరిహారం అందలేదన్నారు. ఇళ్ళు కోల్పోయిన వారికి నష్టపరిహారం నేటికీ ఏడాది అవుతున్నా అందలేదని కలెక్టర్ సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు కలెక్టర్ సమస్యలను వివరించారు. రంపచోడవరం సబ్‌కలెక్టర్‌ను ఈసమస్యలుపై పంపించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారని సర్పంచులు తెలిపారు. గడుఓకుర్తి పంచాయితీ దోనెలపాలెం సమీప గొబ్బిలమడుగు కొండపై 1100 మీటర్లు బిటి రహదారి అసంపూర్తిగా ఉండిపోయిందని గడుఓకుర్తి పంచాయతీ సర్పంచ్ సవిరాల చంద్రుడు కలెక్టర్‌కు అర్జీని ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచులు ఆగూరి సుబ్బలక్ష్మి, కొంగర మురళీకృష్ణ, సవిరాల చంద్రుడు, తొంటా ఆదిరాజు, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు పాల్గొన్నారు.

## పడిగాపులు కాసేకన్నా..పనిచేసుకోవడమే మిన్న!

### ప్రభుత్వం స్పందించక చందాలతో రైతుల చెక్‌ధ్యాంవంతెన నిర్మాణం

కొయ్యూరు, జూలై15, ప్రభాతవార్త



'ఎవరో వస్తారని, ఏదోచేస్తారని పడిగాపులు కాసేకన్నా, మనపని మనం చేసుకుపోతే మిన్న' అని భావించిన ఆ రైతులు చందాలు వేసుకునిమరీ, తమ ఆయకట్టుకు సాగునీరు అందించే తాత్కాలిక వంతెన చెక్‌ధ్యాంను నిర్మించుకున్న అరుదైన సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మర్రివాడ పంచాయితీ, దొడ్డవరం గ్రామశివారులో గైరమ్మ కాలువపైగల వంతెన చెక్‌ధ్యాంపై ఆధారపడి దొడ్డవరం, మర్రివాడ, తాళ్లపాలెం, చీడిపాలెం తదితర గ్రామాలకు చెందిన సుమారు 1500ఎకరాల ఆయకట్టు ప్రాంతం ఆధారపడి ఉంది. అయితే రెండేళ్లక్రితం ఈయొక్క గైరమ్మ వంతెనచెక్‌ధ్యాం కూలిపోయింది. దీనితో ఈ ఆయకట్టు రైతులంతా గతేడాది సాగుకు దూరమయ్యారు. తమ వంతెనచెక్‌ధ్యాంను పునర్నిర్మించాలని రైతులు ఎంతోమంది ప్రజాప్రతినిధులను, అధికారులను వేడుకున్నారు. అయితే ఏ ఒక్కరూ నేటికీ స్పందించిన దాఖలాలు లేవు. దీనితో ఈ ఏడాదికూడా రైతులు సాగుకు దూరమయ్యే పరిస్తితి ఉండటంతో, ఇక అధికారుల, ప్రజాప్రతినిధుల స్పందనకై పడిగాపులుకాసేకన్నా మన పనిమనం చేసుకుపోతే మంచిదని భావించిన రైతులు చందాలువేసుకుని రేకుడబ్బాలతో సోమవారం వంతెనచెక్‌ధ్యాంను తాత్కాలికంగా నిర్మించుకున్నారు. ఇకపై కూడా అధికారులు, ప్రజాప్రతినిధుల కోసం ఎదురుచూడకుండా తమపని తాము చేసుకుంటామని ఆయకట్టుప్రాంత రైతులు స్పష్టంచేసారు. కాగా రైతులు చందాలతో ఈ తాత్కాలిక వంతెనచెక్‌ధ్యాం నిర్మాణంచేపట్టడం స్థానిక రాజకీయనేతల్లో చర్చనీయాంశమైంది.

## శ్రీ కృష్ణావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన జగన్నాథుడు

చోడవరం, జూలై 15, ప్రభాతవార్త



జగన్నాథ స్వామి వారి రథోత్సవంలో భాగంగా అయిదోరోజు సోమవారం స్వామివారు శ్రీ కృష్ణా వతారంలో భక్తులకు దర్శనమి చ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఈ నెల 17వ తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ పది రోజులు స్వామివారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శన మిస్తారు. చోడవరంలో గల కేశవస్వామి ఆలయంలో ఉపాలయంగా శ్రీ జగన్నాథ స్వామి వారు పూజలు అందుకుంటున్నారు. ప్రతి ఏడాది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటారు. అర్చకులు సుదర్శనం సీతారామాచార్యులు ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

## అల్లూరి జిల్లాలో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక ప్రణాళిక

### జిల్లాలో గంజాయి పూర్తిగా ఆపేందుకు చర్యలు -జిల్లా అభివృద్ధికి ప్రత్యేక దృష్టి -అల్లూరి జిల్లా నూతన ఎస్పీ అమిత్‌బర్దర్ - ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అమిత్‌బర్దర్

పాడేరు, జూలై15, ప్రభాతవార్త:



అల్లూరిసీతారామరాజు జిల్లాలో ప్రణాళిక బద్దంగా గంజాయిని పూర్తిగా నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్‌బర్దర్ వెల్లడించారు. సోమవారం సాయంత్రం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అమిత్ బర్దర్ స్థానిక విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ కార్యాలయంలో మాట్లాడారు. అల్లూరి జిల్లాలో గంజాయి రవాణాను పూర్తిగా ఆపడానికి పకడ్బంధీగా చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ ప్రాంతం నుంచి గంజాయిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి నియంత్రించడంతో ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటా మన్నారు. గంజాయి నిర్మూలనకు ప్లాన్ ప్రకారం పని చేయనున్నామన్నారు. ఈ ప్రాంతానికి గంజాయి ఎవరు రవాణా చేసినా వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గంజాయిని పూర్తిగా నిర్మూలించడానికి అన్ని చర్యలు తీసుకుంటా మన్నారు. జిల్లాలో ఉన్న అన్ని సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లా అభివృద్ధికి అధికారు లతో చర్చించి కృషి చేస్తామన్నారు. ప్రజలందరికీ నమస్కారం., జిల్లా ఎస్పీగా బాధ్యతలు సీకిరించడం జరిగిందని అయితే ముఖ్యమంగా గంజయి నిర్మూలనే లక్ష్యంగా పనిచేయనున్నామన్నారు. ఇక నుంచి జిల్లాలో గంజాయి నియంత్రణ నిర్మూలనే లక్ష్యంగా కృషి చేస్తామని ఎవరూ గంజాయి జోలికి వెల్లవద్దని ఈ ప్రాంతానికి గంజాయి ఎవరూ తీసుకువచ్చినా చట్ట ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ హెచ్చరించారు. జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షణ గంజాయి నిర్మూలనే లక్ష్యంగా పని చేస్తామన్నారు. జిల్లాలో ఉన్న సమస్యలపై అలాగే గంజాయి రవాణా సాగుపై పత్రికల్లో వచ్చిన వాటిపై స్పందించడం జరుగుం దన్నారు. ఇదిలా ఉండగా పాత్రికేయుల సమావేశం ముందు జిల్లా ఎస్పీ అల్లూరి జిల్లాలో గంజాయి రవాణా, గంజాయి సాగు, స్మగ్లర్ల కదలికలు తదితరం అంశాలపై ఎస్పీ పాత్రికేయు లను అడిగితెలు సుకుంటూ గంజాయిపై ఆరా తీసారు. ఈ సమావేశంలో పాడేరు ఎఎస్పీ ధీరజ్, ఎస్‌బి సిఐ హిమగిరి తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అమిత్ బర్దర్‌కు పాడేరు పోలీస్ ఇన్‌స్పెక్టర్ దేవరాపల్లినవీన్‌కుమార్, రమేష్, ఎస్ఐలు పూలబొకెలను అందజేసి స్వాగతం పలి కారు. అల్లూరి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టే ముందు ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించు కోగా ఎస్పీ పేరిట ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాన్ని అందజేసారు. అనంతరం తొలిసారి అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన ఎస్పీకి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి, శాలువా కప్పి ఘనంగా ఆలయ కమిటీ సత్కరించారు.

## వైభవంగా స్వాతి నక్షత్ర పూజలు

సింహాచలం జూలై 15 ప్రభాతవార్త



సింహాద్రి శ్రీవరాహలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో సోమవారం స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని విశేష పూజలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. వేకువ జామునే స్వయంభువులను కొలిచిన అర్చకులు బాలాలయం లోని కవచ మూర్తులకు అష్టోత్తర శతఘటాభిషేక పూజలు నిర్వహిం చారు. ముందుగా ఆలయ కల్యాణ మండపంలో కలశాలకు పూజలు జరిపారు. పంచసూక్త పఠనంతో హోమం నిర్వహించి ఉత్సవమూర్తులను, ప్రతిష్ట అలంకారమూర్తులను అభిషేకించారు. తులసీ దళాలతో సహస్ర నామార్చనలు జరిపారు. సీతారామచార్యులు అర్చకస్వామి అమ్మవార్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది నిత్యకల్యాణ మండపంలో విశేష హోమాలు, పూజలు నిర్వహించారు. అనంతరం నృసింహ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. భక్తులకు యజ్ఞ ప్రసాదం అందజేశారు. భక్తులకు యజ్ఞప్రసాదం అందజేసి వేదమంత్రాలతో ఆశీర్వదించారు.

## ఎన్‌సిసి ఇంటర్ గ్రూప్ పోటీలు



విశాఖపట్నం, జూలై 15 ప్రభాతవార్త

ఆల్ ఇండియా సైనిక్ ఎన్‌సిసి శిబిరానికి పూర్వగామిగా, అంతర్‌గ్రూప్ పోటీలు ఈ నెల 7 నుండి 16వరకు నిర్వహిస్తున్నారు. ఎన్‌సీసీ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో గ్రూప్ కు చెందిన 4(ఎ) నేవల్ మెడికల్ యూనిట్ ఎన్‌సీసీ చే సమన్వయం చేయబడిన శిబిరంను విశ్వకర్మంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ డైరెక్టరేట్ లోని అనేక నౌకాదళ యూనిట్ల నుండి వచ్చిన క్యాడెట్ల నైపుణ్యాలు, పోటీ స్ఫూర్తిని ప్రదర్శించారు. ఈ ముగింపు వేడుకకు ఏపీ అండ్ తెలంగాణ డైరెక్టరేట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమాడోర్ వీఎమ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.



## సాయినామ సంకీర్తన వారోత్సవాలు ప్రారంభం

జగదాంబ, జూలై 15, ప్రభాతవార్త

అల్లిపురం వెంకటేశ్వరమెట్టపై వేంచేసియున్న శ్రీసాయి దుర్గా గణపతి ఆలయంలో సాయినామ సంకీర్తన వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తులు పాల్గొని సాయి నామ సంకీర్తన చేసారు. సోమవారం నుండి గురుపౌర్ణమి వరకు ప్రతిరోజు ఉదయం 10 నుండి 12 గంటల వరకు సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటలవరకు ఆలయ సన్నిధానంలో సాయినామ సంకీర్తన నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ ప్రతినిధి పద్మ తెలిపారు. భక్తులు సాయినామ సంకీర్తనలో పాల్గొని బాబాను దర్శించుకుని సాయినామ సంకీర్తన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. గురుపౌర్ణమి నాడు బాబా వారి సన్నిధిలో అభిషేకములు, ప్రత్యేక పూజలు సంకీర్తనలు నిర్వహించి సాయినామ సంకీర్తన వారోత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

## ప్రైమ్ డే అమెజాన్‌లో 3,200కొత్త ఉత్పత్తులు

విశాఖపట్నం, జూలై 15, ప్రభాతవార్త

ఈ ప్రైమ్ డే సందర్భంగా చిన్న వ్యాపార సంస్థలు ఆమెజాన్ ఇన్‌లో ఇల్లు, వంటగది, ఫ్యాషన్ వస్త్రధారణ, నగలు చేతితో తయారు చేసిన ఉత్పత్తులు, మరెన్నో విభాగాలలో 3200ప్లస్ కొత్త ఉత్పత్లును విడుదల చేయనున్నాయి. బెహోమా డ్రీమ్ ఆఫ్ గ్లోరీ ఒరికా స్పైసెస్, ఇతర బ్రండ్‌లు అమెజాన్ ఇన్‌లో తమ ప్రత్యేకమైన ఉత్పత్తులను ప్రదర్శిస్తాయి దేశలోని వివిధ ప్రాంతాలలోని కస్టమర్ల లను చేరుకోనున్నాయి. ఈవెంట్‌లలో ఒకటి ఇది మా అమ్మకందారులకు కస్టమర్‌లకు అసమానమబైన విలువను అందించడంలో మాకు సహాయపడుతుంది. మా విక్రేతలు ముఖ్యంగా చిన్న, మధ్య తరహా వ్యాపారాల పనితనం సృజనాత్మకత ఉత్పత్తి ఆవిష్కరణ వ్యవస్థాపక స్ఫూర్తిని వేడుక జరుపుకుంటూ వరుసగా 8వ సంవత్సరం షాపింగ్ కార్యక్రమం తిరిగి తీసుకురావడం పట్ల మేము సంతోషిస్తున్నాము విక్రేతలు తమ ఉత్పత్తులు బ్రాండ్‌ల దృశ్యమానతను పెంచడమే కాకుండా వంద శాతం సేవలందించే పిన్‌కోడ్‌లను విస్తరించి అంతగా అమోజన్ విస్తృతమైన కస్టమర్ బేస్‌ను నేరుగా చేరుకుంటారు ఈ తరహా షాపింగ్ ఈవెంట్‌ల ద్వార చిన్న మధ్యతరహా వ్యాపారాలు ఇకామర్స్ శకక్తిని స్వీకరించడానికి తమ విజయానికి కొత్త మార్గాలను తెరువడానికి భారతదేశం పెద్ద ఆర్థిక వృద్ధికి దోహదపడే శక్తివంతమైన ఆన్‌లైన్ మార్కెట్ ప్లేస్‌ను ప్రోత్సహించడం మా లక్ష్యాం అని అమెజాన్ ఇండియా సెల్లింగ్ పార్టనర్ సర్వీసెస్ డైరెక్టర్ అమిత్ నందా అన్నారు.

## 'కెనరా రోబెకో బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్'ను విడుదల చేసిన కెనరా రోబెకో

ఆరిలోవ, జూలై 15, ప్రభాతవార్త

భారతదేశపు రెండవ పురాతన అసెట్ మేనేజర్ కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్, మార్కెట్లు బాగా పనిచేసినప్పుడు ఆల్ఫాను ఉత్పత్తి చేయడానికి, ప్రతికూల పరిస్థితులలో నష్టాలను తగ్గించడానికి ఉద్దేశించిన ఓపెన్-ఎండెడ్ డైనమిక్ అసెట్ అలోకేషన్ ఫండ్ అయిన కెనరా రోబెకో బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్‌ను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ ఎన్ఎఫ్ఓ ఈ నెల 12, తెరవబడి 26న మూసివేయ బడు తుంది. ఈక్విటీలలో 65% లేదా అంతకంటే ఎక్కువ ఫండ్ యొక్క స్థూల కేటాయింపు ఉంటుంది. కెనరా రోబెకో బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్ ఈక్విటీలు, డెట్‌లకు ఎక్స్‌పోజర్‌లను శక్తివంతంగా మారుస్తుంది, ఇది ఆదాయ ఉత్పత్తితో దీర్ఘకాలిక మూలధన వృద్ధి లక్ష్యంగా చేసుకుంటుంది. సంభావ్య నష్టాలను తగ్గించు కుంటూ మార్కెట్ ర్యాలీలలో తమ భాగస్వామ్యాన్ని నియంత్రించడానికి ప్రయత్నిస్తున్న పెట్టుబడిదారులకు ఇది అనుకూలంగా ఉంటుందని కెనరా రోటెకో మ్యూచువల్ ఫండ్ సీఈఓ రజనీష్ నరులా అన్నారు. కెనరా రోబెకో బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్ అనేది ఆస్తి కేటాయింపు ఉత్పత్తి, ఈ ప్రొప్రైటరీ మోడల్ వివిధ మార్కెట్ పరిస్థితులలో అసెట్ అలోకేషన్ ఫార్ములాలను సెట్ చేయడానికి ట్రెయిలింగ్ పీ/బీ, 'ఈక్విటీ రిస్క్ ప్రీమియం మరియు 'ఫార్వర్డ్ పీ/ఈ'లను ఉపయోగిస్తుంది"అని కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్ ఈక్విటీస్ హెడ్ దత్త భండ్వాల్దార్ అన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
మంగళవారం, 16 జూలై, 2024


1912 కు ఫోన్ చేసి ..

## వ్యవసాయ కనెక్షన్ పొందండి



- ఏపిఈపిడిసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చైర్మన్ పృథ్వీతేజ్ ఇమ్మడి

9లో



## ఆసుపత్రుల పునర్వైభవానికి కృషి చేస్తాం

- విశాఖ పార్లమెంట్ సభ్యుడు శ్రీభరత్

9లో



జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సోమవారం దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో పాటు విశాఖ నగర పరిధిలో కూటమి ఎమ్మెల్యేల విజయంలో తన వంతు పాత్ర పోషించినందుకు ప్రశంసించారు. కార్యక్రమంలో పార్టీ ఎమ్మెల్యేలు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌ను కూడా సత్కరించారు.

- విశాఖపట్నం, ప్రభాతవార్త



## వైద్యమంటే వ్యాపారంగా భావిస్తున్నారు

కెజిహెచ్ ఆసుపత్రి రివ్యూ సమావేశంలో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్



9లో

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని

## మంత్రికి సుందరపు వినతి



9లో

## కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుతాం

- మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



9లో

మీ కుటుంబంలో... 

## పెద్ద కొడుకుగా ఉంటా

- మధురవాడను మోడ్రన్ సిటీగా తయారు చేస్తా
- పలు అభివృద్ధి కార్యక్రమాల స్వీకారానికి ప్లాన్ రెడీ
- ల్యాండ్ టైటలింగ్ యాక్టును రద్దు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే
- ఆధునీకరించిన జివిఎంసి -2 కార్యాలయ ప్రారంభోత్సవంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



9లో

## జివిఎంసి గ్రీవెన్స్‌కు 95 వినతులు

- అదనపు కమిషనర్ (అభివృద్ధి) కెఎస్ విశ్వనాథన్



9లో

## ఎస్పి గ్రీవెన్స్‌కు 39 ఫిర్యాదులు




9లో

## ప్రాణం తీసిన కక్ష

- విశాఖలో మాజీ సైనికుడి దారుణ హత్య
-దారుణంగా కత్తులతో నరికి కడతేర్చిన దుండగలు
- భూ తగాదాలే కారణం
- పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన నిందితులు

9లో

## ఏఐ అండ్ మెషిన్ లెర్నింగ్‌పై 20న వెబ్‌నార్



9లో

- వైజాగ్ బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.పూర్ణ సత్యనారాయణ
- బ్రోచర్ విడుదల

## అర్జీలు త్వరితగతిన పరిష్కరించండి

- అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశం



9లో

## హెల్మెట్ పెట్టుకోండి ప్లీజ్

వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గోపాలపట్నం ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్



9లో

## సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు చేపట్టండి



9లో

విశాఖ కలెక్టర్, జివిఎంసి ఇన్‌చార్జి కమిషనర్ ఎంఎన్ హరేందిర ప్రసాద్

విశాఖ సిటీ పోలీస్

## గ్రీవెన్స్‌కు 110 అర్జీలు




9లో

## దివ్యాంగ సురక్షకు 4 కాల్స్



9లో

గోకులం పథకం

## పునరుద్ధరణకు ప్రభుత్వ నిర్ణయం

6లో

## నేనున్నాను...!

కరాసా పోలీస్ క్వార్టర్సును పరిశీలించిన సిపి శంఖబ్రత బాగ్చీ



9లో

## పేదల సాగు భూములకు నష్ట పరిహారం చెల్లించాలని వినతి



**నక్కపల్లి, జూలై, 15, ప్రభాతవార్త**

నక్కపల్లి మండలం దోనివానిలక్ష్మీపురం గ్రామంలో ప్రభుత్వం వారు వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో సర్వే నెంబర్ 85 లో ఉన్న 110 ఎకరాలు భూమిని 150 పేదలు సాగు చేసుకుంటున్నారు. అటువంటి ఈ భూములను సాగుచేసుకుంటున్న పేదలకు నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేసి అనంతరం కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, మాజీ ఎంపీటీసీ సభ్యులు గింజాల వెంకట రమణ మాట్లాడుతూ పేదలకు ఈ భూములు తప్ప వేరొక ఆధారం లేదని కలెక్టర్ 2013 భూ సేకరణ చట్టాన్ని పరిగణనలోకి తీసుకుని పేద సాగు దార్లు కు జిరాయితీతో సమానం గా నష్టపరిహారం, ప్యాకేజీ ఇవ్వాలని వినతి పత్రాలు చేశారు, దీని పై స్పందించిన కలెక్టర్ విచారణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చేపలు పరదేశి,వాసపల్లి బాబ్జీ,కిల్లాడి వరహాలు ,ఏడిద చిలకమ్మ,గింజాల సింహాద్రి,సిరి పల్లి జగమణి,చేపలరాజు,గరిగిన అమ్మాజీ తదితరుపాల్గన్నారు

## పాఠశాలలో పుస్తకాల పండగ విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

**నక్కపల్లి, జూలై, 15, ప్రభాతవార్త**



మండలంలోని జానకయ్యపేట, గుడిచర్ల, జి.జగన్నాథపురం, పెద్ద తీనార్ల, ఎస్.రాయవరం మండలం పెట్టు గొల్లపల్లి వివిధ పాఠశాలల్లో 2024 విద్యా సంవత్సరానికి అందజేసిన పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు పండగలో విద్యార్థులు ఉన్నారు. వివిధ పాఠశాలలో సోమవారం ఆయా ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పిటిసి కుర్రం దాసు నూకరాజు, జనసేన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కుర్రం దాసు అప్పలరాజు, దేవర రామకృష్ణ, సత్తిబాబు, ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, టిడిపి నాయకులు గోసల తాతారావు, వైబోయిన వెంకటరమణ, అల్లు రమణ, నడిగట్ల వెంకటరమణ, నల్లల రత్నాజీ అల్లు నరసింహమూర్తి, మోహన్ లతోపాటు ఉపాధ్యాయులు విజయ్ కుమార్, టిడిపి జనసేన నాయకులు పి. దేవుడు. రాజు ,స్కూల్ చైర్మన్ మొల్లి శ్రీను, పెట్టుగొల్ల పల్లి గ్రామ టీడీపీ నాయకులు వియ్యపు కనకరావు, కూరందాసు రామరావు తదితరులు ఉన్నారు.

## హెల్మెట్ ధరించి మాత్రమే వాహనం నడపాలి.. న్యాయవాదులు ట్రాఫిక్ ఎస్ఐ...



**ఎలమంచిలి,జూలై, 15, ప్రభాతవార్త**

ఎలమంచిలి పట్టణంలోని బస్టాండ్ కూడలి వద్ద హెల్మెట్ పై అవగాహన కార్యక్రమాన్ని న్యాయవాదులు పోలీసులు సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్లు ధరించి మాత్రమే బైక్ నడపాలని బైక్ వెనక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ ఎస్ఐ న్యాయవాదులు వాహనదారులకు అవగాహన కల్పించారు హెల్మెట్ ధరించడం వల్ల అనుకోని ప్రమాదం సంభవించిన ప్రాణానికి ఎటువంటి హాని జరగదని తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ, న్యాయవాదులు సంఘ అధ్యక్షుడు ధూళి నూకరాజు, న్యాయవాది కూనిశెట్టి శ్రీనివాస్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది న్యాయవాదులు , ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు

## 63వేల మెట్రిక్ టన్నుల ఇసుకను ఎవరు తెచ్చారు : స్పీకర్

**నర్సీపట్నం జూలై, 15,, ప్రభాతవార్త**



నర్సీపట్నం మండలం గబ్బాడ ఇసుక పాయింట్లో 63వేల మెట్రిక్ టన్నుల ఇసుకను ఎవరు తెచ్చారో తెలియని పరిస్థితి నెలకొందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. సోమవారం ఆర్డీవో జయరాంతో కలిసి ఈ ఇసుక పాయింట్ ను సందర్శించి మాట్లాడారు. ఇసుకను ఎవనరు తెచ్చారో ప్రభుత్వ అధికారులు కూడా చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. ఈ ఇసుకను తరలించిన వారిపై కేసు నమోదు చేసే వరకు ఇసుక తరలించడానికి వీలు లేదన్నారు.

## ఎస్ఈబిఎస్ఎ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా శివనారాయణరాజు



**నర్సీపట్నం జూలై, 15,, ప్రభాతవార్త**

సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా అనకాపల్లి జిల్లా నర్సీపట్నంకు చెందిన కే.శివనారాయణరాజు నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం జాతీయ అధ్యక్షులు కె. రామకృష్ణ, హ్యూమన్ రైట్స్ సెల్ అధ్యక్షులు కోనా మంగయ్యలు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శివనారాయణరాజు మాట్లాడుతూ ఎస్ఈబిఎస్ సంస్థ భారత ప్రభుత్వ నీతి అయోగికి అనుబంధ సంస్థ అన్నారు. ఈ సంస్థ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జిల్లాల వారీగా కమిటీలను సమావేశం నిర్వహించి సంస్థ బలోపేతంకు కృషి చేస్తూ ప్రస్తుత సమాజంలో ప్రజాసమస్యల పరిష్కారం నిమిత్తం తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

## కళ్యాణ మండపం నిర్మాణంపై స్పీకర్ సమీక్ష

**నర్సీపట్నం జూలై, 15,, ప్రభాతవార్త**



నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం సత్యనారాయణస్వామి ఆలయం వద్ద నిర్మాణంలో ఉన్న కళ్యాణ మండపం పూర్తి చేయడానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సోమవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు 60 శాతం పనులు పూర్తయ్యాయని, మిగతా 40 శాతం పనులను త్వరగా పూర్తి చేయడానికి వర్క్ ఎస్టిమేషన్ అందజేశారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్ అధికారులు ఇఇ వివిఎస్. నగేష్ బాబు, డీఈ ఈశ్వరరావు, ఎఇ నర్సింగరావు పాల్గొన్నారు.

## జాబ్ డ్రైవ్ నిర్వహించి ఉద్యోగాలు కల్పించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గీతాకృష్ణ.



**నర్సీపట్నం జూలై, 15,, ప్రభాతవార్త**

డిగ్రీ, పీజీ పూర్తయిన విద్యార్థులకు జాబ్ డ్రైవ్ లు నిర్వహించి ఉద్యోగాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి.గీతాకృష్ణ కోరారు. సోమవారం నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం గీతాకృష్ణ మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలో డిగ్రీ, పీజీ చదువుకున్న వారు ఎంతో మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారన్నారు. కావున వారికి ఆయా సంస్థల ద్వారా జాబ్ డ్రైవ్ నిర్వహించి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ సాయి రాజు పాల్గొన్నారు.

## బుద్ధ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన జగనాథుడు

**మాడుగుల జూలై, 15, ప్రభాతవార్త**



మాడుగులలో జరుగుతున్న శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవాలలో భాగంగా ఏనిమిదో రోజు సోమవారం స్వామివారు బుద్ధ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. బుద్ధ అవతారంలో దర్శనమిచ్చిన స్వామివారిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ రథోత్సవంలో భాగంగా స్వామివారు దశావతారాలలో రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిస్తారు. ఈ ఉత్సవాలు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

## ఇత్తడి సేకరణకు విశేష స్పందన



**మాడుగుల జూలై, 15, ప్రభాతవార్త**

మాడుగులలో గల పురాతన శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో గల ధ్వజస్తంభానికి ఇత్తడి తొడుగు వేసేందుకు గ్రామస్తులు కొందరు యువకులు ముందుకు వచ్చి ఇళ్లల్లో గల పాత ఇత్తడి సేకరణకు నడుం బిగించారు. ఈ ధ్వజస్తంభం ఇత్తడి తొడుగుకు సుమారు 400 కేజీలు ఇత్తడి అవసరం ఉంది. ఇప్పటివరకు 290 కిలోల ఇత్తడి గ్రామస్తుల ద్వారా రెండు రోజులు పాటు సేకరించారు.ఇంకా 100 కిలోల ఇత్తడి అవసరం ఉంది. అయితే గ్రామంలో ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఇతర సేకరణ జరగాల్సి ఉంది.కాబట్టి గ్రామస్తులు ముందుకు వచ్చి కావలసిన ఇత్తడి అందించేందుకు తగు సహకారం అందించాలని నిర్వాహకులు కోరుతున్నారు. కోరిన వెంటనే స్పందించి సహకరించిన గ్రామస్తులకు దాతలకు వారు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దాడి రత్నాకర్ జన్మదిన వేడుకలు

**కసింకోట జూలై, 15, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా కసింకోట లో ఉన్న బాలసదన చిల్డ్రన్ హోమ్ లో ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులకు (ఫ్రూట్, బుక్స్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెదపాటి కళ్యాణి, పిల్లల శంకర్, కొండ్రపు కృష్ణం నాయుడు, మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు పెదపాటి కళ్యాణి, ఉపాధ్యక్షులుకొండ్రపు కృష్ణం నాయుడు, కార్యదర్శి పిల్లల శంకర్, కొండ్రపు ఉమామహేశ్వరి, చెన్నాడ జగన్నాథరావు, సిమ్మ శ్రీనివాస్, మన్నరపు వెంకయ్య నాయుడు, కే నాగవేణి పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీ విజేత పిఎన్బి జట్టు



**మాధవధార, జూలై, 15, ప్రభాతవార్త**

బ్యాంకర్స్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా తగరపువలస మెడోస్ క్రికెట్ గ్రౌండ్ లో ఆదివారం యూనియన్ బ్యాంక్ - పంజాబ్ నేషనల్ బ్యాంక్ జట్ల మధ్య జరిగిన ఫైనల్ క్రికెట్ మ్యాచ్ లో 9 వికెట్ల తేడాతో పంజాబ్ నేషనల్ బ్యాంక్ జట్టు విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో జిల్లా నుండి 12 బ్యాంక్ జట్టు పాల్గొన్నాయి. ఈ టోర్నీ లో విన్నింగ్ టీమ్ కెప్టెన్ కె. శివ ప్రసాద్, పి ఎన్ బి విశాఖపట్నం ఏ జి ఎం లు ప్రదీప్ జబల, ఏ శివ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## గ్రంథాలయ భవనాలు నిర్మించాలని స్పీకర్‌కు వినతిపత్రం అందజేత



**నర్సీపట్నం జూలై, 15,, ప్రభాతవార్త**

పౌర గ్రంథాలయ సేవా సమితి ప్రతినిధులు, విశ్రాంత గ్రంథ పాలకులు కె.త్రిమూర్తులు, జి.మురళీకృష్ణ సోమవారం నర్సీపట్నంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్థిక రాజధానిగా చెప్పబడుతున్న విశాఖపట్నంలో జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా కేంద్ర గ్రంథాలయం భవనాలు నిర్మాణం చేపట్టాలని వినతిపత్రం సమర్పించారు, అందుకు స్పీకర్ సానుకూలంగా స్పందించారు. సంబంధిత మంత్రి లోకేష్ మాట్లాడి భవన నిర్మాణాలు చేపట్టేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థకు విశాఖపట్నం మహారాణిపేటలో 100 కోట్ల విలువచేసే ఎకరం స్థలం ఉందని, సదరు స్థలాన్ని బడా రాజకీయ నాయకులు అధికారికంగానే కబ్జా చేయాలని చూశారని ఆ ప్రయత్నాన్ని పౌర గ్రంథాలయ సేవా సమితి పదేళ్లుగా పోరాడి స్థలాన్ని కాపాడిందాని త్రిమూర్తులు రెడ్డి తెలియజేశారు. భవనాలు నిర్మాణం జరిగితే ప్రజలకు, చదువరులకు, పోటీ పరీక్షార్థులకు, విద్యార్థులకు, నిరుద్యోగ యువకులకు ఎంతో ఉ పయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు.

## దారమఠం భూములు కౌలుకు వేలం

**గొలుగొండ జూలై, 15, ప్రభాతవార్త**

పాత మల్లంపేట రెవెన్యూ పరిధిలో ఉన్న దార మల్లేశ్వర స్వామి ఆలయ భూములు కౌవులు వేలం పాట. ఈ మేరకు ఆలయ ఈవో విశ్వతేజ ఒక ప్రకటనలో వివరాలు తెలియజేశారు. పాత మల్లంపేట రెవెన్యూ లో సర్వే నెంబర్ 741 ఉన్న 1 ఎకరా 83 సెంట్లు భూమిని శిస్తు రూపంలో కౌవులకు ఇచ్చేందుకు వేలం పాట జరుపనున్నట్లు తెలిపారు. జులై 22 ఉదయం 11 గంటలకు పాత మల్లంపేట పంచాయతీ కార్యాలయం వద్ద వేలంపాట జరుపుతున్నామని ఈవో అన్నారు. మూడు సంవత్సరాల పాటు 2024 నుండి 2027 వరకు కాల పరిమితి ఉంటుందన్నారు. పాటలో పాల్గొనే వారు తమ ఆధార్ కార్డుతో ఐదువేల రూపాయలు ధరావత్ చెల్లించి పాటలో పాల్గొనవచ్చు అన్నారు. కోర్టు తగాదాలు గానీ, పోలీస్ కేసులు ఉన్నట్లయితే అటువంటివారు పాల్గొనడానికి అనర్హులన్నారు. పాట దక్కించుకున్న వారు ఒక ఏడాది పూర్తి శిస్తూ ముందే చెల్లించి, మూడు ఖాళీ చెక్కులను అందజేయాలన్నారు. పాట జరిపించుటకాని నిలుపు దళ చేయడం పూర్తిగా ఆలయ అధికారుల నిర్ణయగా తెలియజేశారు.

## పార్టీ క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమం విజయవంతం : శీనివాసరావు



**ఎలమంచిలి,జూలై, 15, ప్రభాతవార్త**

ఎలమంచిలి పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో బోద్ధపు శ్రీనివాసరావు మాట్లాడుతూ జనసేన పార్టీ నాలుగవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జనసైనికులు కుటుంబాలకు భరోసా కల్పించేలా ప్రమాదవశాత్తు గాయపడిన వారిని ఆదుకునేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 18 నుండి 28 వరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీని బలోపేతానికి మరింత కృషి చేయాలని ఒక యజ్ఞంలో నిర్వహించాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కార్యకర్తలకు ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ తో పాటు అనేక సదుపాయాలను ఏర్పాటు చేశారని ప్రతి ఒక్కరికి పార్టీ సభ్యత్వ నమోదు గురించి పూర్తిగా వివరించి సభ్యత్వ నమోదును అత్యధికంగా చేసేటట్లు అందరూ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు కొటారు నరేష్, పల్లా సత్యనారాయణ, రమేష్ నాయుడు, గుర్రాలశేఖర్, వీర మహిళలు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

## హుకుంపేట ఎంపీటీసీ కుటుంబానికి మాజీ మంత్రి కిడారి పరామర్శ

**పాడేరు, జూలై, 15, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం హుకుంపేట పంచాయతీ దాలిగుమ్మడి గ్రామం స్థానిక ఎంపీటీసీ భర్త,వి.ఆర్.పి కొమ్మ సింహాచలం పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హఠత్మరణం చెందడాని తెలుసుకున్న మాజీ మంత్రి,టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ విషయం తెలుసుకుని హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని అనారోగ్య పరిస్థితి అడిగి తెలిసికునే లోపు తుదిశ్వాస విడిచాడు. కొమ్మ సింహాచలం కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి ఎంపీటీసీ కుటుంబాన్నికి అండగా ఉంటామని ఎటువంటి అద్దైర్యా పడకుండా ఉండాలని ధైర్యంగా ఉండాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి వెంట దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ కర్ణ అచ్చిబాబు,టీడీపీ యువ నాయకుడు తంగుల మహేష్, క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాధ్, మురళి ఉన్నారు.

## ఆటో బోల్తా.. జాంకరం పుట్టు అంగన్‌వాడీ టీచర్ మృతి



**పాడేరు, జూలై, 15, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా,హుకుంపేట మండలం గడుగు పల్లి వద్ద సోమవారం ఉదయం 10-30 గంటల సమయంలో జరిగిన ఆటో బోల్తా ఘటనలో,ఓల్డా పంచాయితీ జాంకారం పుట్టు గ్రామానికి చెందిన అంగన్ వాడీ టీచర్ బద్నైని కళావతి, అక్కడికక్కడే దుర్మరణం చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి,అంగన్ వాడి టీచర్ పెద్ద కుమార్తె కోణం బాలికల ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుతోంది,రెండో కుమార్తె కు కూడ,ఇటీవల అదే పాఠశాల లో సీటు వచ్చింది,పాఠశాలలో అడ్మిషన్ కోసం అంగన్ వాడి భర్త మోహన్,కుమార్తె, తండ్రి,ఆటో డ్రైవర్ తో పాటు నలుగురు ప్రయాణిస్తున్న ఆటో గడుగు పల్లి కు రాగానే ఉన్నట్టుండి కుదుపులకు లోనై బోల్తా పడగ...అంగన్ వాడి టీచర్ తలకు దెబ్బ తగిలింది, స్థానికులు అంబులెన్స్ లో చికిత్స కోసం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు.అప్పటికే మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.అంగన్ వాడి టీచర్ మృతి కుటుంబానికి తీరని లోటని,ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నట్లు,హుకుంపేట మండల పరిషత్ వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, సీఐటీయూ మండల కార్యదర్శి అప్పల కొండ పడాల్ లు ఓ ప్రకటలో తెలిపారు.

## ఘనంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావు జన్మదిన వేడుకలు

**పాడేరు, జూలై, 15, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా. వంపూరు.గంగులయ్య సమక్షంలో అల్లూరి సీతారామరాజు జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు బేతల.కేజీయా రాణి ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన.శంకర్ రావు జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్టింగ్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పాడేరు మండల అధ్యక్షులు నందోలి. మురళీ కృష్ణ,మండల నాయకులు,కుంచె. ప్రసాద్, ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ అనిల్ కుమార్, సంతోష్,బీసీ సంక్షేమ నాయకులు,గోవింద్, వెంకట్, సురేష్, కొట్టగుల్లి. భార్గవి,శ్రీశైలం శ్రీను, రాఘవేంద్ర,కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులకు పిఓ అభినందనలు

### చింతూరు ఐటిడిఏ పిఒ కావూరి చైతన్య



**చింతూరు, జూలై, 15, ప్రభాతవార్త**

ఐ.టి.డి.ఏ., చింతూరు పరిధి లోని పాఠశాలల నుండి ట్రిపుల్ ఐటి-24 పరీక్షలలో నలుగురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగినది. జెడ్.పి.హెచ్. ఎస్.. చింతూరు పాఠశాలకు చెందిన పి. ఆదిలక్ష్మి, తండ్రి రాజులు, తల్లి ముత్తమ్మ, అభిచర్ల గ్రామము, వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు, అదే పాఠశాల నుండి వి. వసుందర తండ్రి వేలు మురుగన్, తల్లి మంగ, కల్లేరు గ్రామము, వృత్తి రీత్యా వ్యాపారము, ఏపిటిడబల్యూఆర్ఎస్ (బాలికలు) కూనవరం నుండి బి. హర్షిత, తండ్రి సత్తిబాబు, తల్లి అచ్చెమ్మ, రేగులపాడు గ్రామము, వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు మరియు ఆశ్రమ పాఠశాల నరసింహపురం నుండి పి. నవ్య తండ్రి పొడియం శ్రీను, తల్లి ముత్తమ్మ, అల్లిగూడెం గ్రామము, వ్యవసాయ కూలి. వీరికి ఒక్కొక్కరికి 2,000/- నగదు పారితోషకం కావూరి చైతన్య, ప్రాజెక్టు అధికారి ఐ.టి.డి.ఏ, చింతూరు వారు అందించడం జరిగినది. కావూరి చైతన్య ప్రాజెక్టు అధికారి, ఐ.టి.డి.ఏ చింతూరు వారు మాట్లాడుతూ తాను కూడా ఐ.ఐ.ఐ.టి లోనే చదువు కున్నానని డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికై ప్రాజెక్టు అధికారి పనిచేయుచున్నానని ఐ.ఐ.ఐ.టి లో చదువుకున్న వారిలో చాలా మంది ప్రభుత్వ, ఇంజనీరింగ్ సాఫ్ట్వేర్ మొదలగు రంగాలలో ఉత్తమ ఉద్యోగాలలో రాణిస్తున్నారని ఈ చింతూరు డివిజన్ నుండి ఐ.ఐ.ఐ.టి లకు ఎంపికైన వారు కూడా రాణించాలని వీరు కూడా ఉన్నత ఉద్యోగములు సాధించి ప్రజలకు ఉత్తమ సేవలు చేయాలని తెలియపర్చారు.ఉత్తమ ఫలితములు సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయులు సిబ్బంది తల్లిదండ్రులు అందరికీ ప్రాజెక్టు అధికారి వారు కృతజ్ఞతలు తెలియపర్చడం జరిగినది.

## అల్లూరి జిల్లా కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికిన ఆదివాసీలు

### భుజాలపై మోస్తూ పూల వర్షం కురిపించిన గిరిజనులు

**రంపచోడవరం, జూలై, 15, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కలెక్టర్ కు ఆదివాసీలు అపూర్వ స్వాగతం పలికారు. భుజాలపై మోసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సంప్రదాయ కొమ్ము డాన్సులు రేలా నృత్యాలతో జిల్లా కలెక్టర్ గా తొలిసారి రంపచోడవరంలో అడుగుపెట్టిన దినేష్ కుమార్ కు స్వాగతం పలికారు. పూల వర్షం కురిపించారు. గతంలో ఇక్కడ సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారిగా ఆదివాసీలకు సేవలు అందించిన దినేష్ కుమార్ జిల్లా కలెక్టర్ గా మళ్లీ ఇక్కడకు రావడం గిరిజనులకు అమితానందం కలిగించింది. తమ కష్టాలు కన్నీళ్లు బాధలు తెలిసిన అధికారి మళ్లీ తమ ప్రాంతానికి రావటం ఆదివాసీల అభిమానానికి కారణమైంది. స్థానిక సాయినగర్ నుండి రంపచోడవరం ఐటీడీఏ వరకు కలెక్టర్ దినేష్ కుమార్ ను పూల వర్షం కురిపిస్తూ భుజాలపై స్వాగతం పలికారు. తనపై ఆదివాసీలు చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలుపుతూ రెట్టించిన ఉత్సాహంతో నిరంతరము పనిచేస్తానన్నారు. ఉద్యోగాన్ని సేవా దృక్పథంతో చేయడం వల్లనే ఈ అవకాశం వచ్చింది అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అన్న క్యాంటీన్ పనులను పరిశీలించిన స్పీకర్ అయ్యన్న

**నర్సీపట్నం జూలై, 15,, ప్రభాతవార్త**



నర్సీపట్నం మున్సిపాలిటీలో ఉన్న అన్న క్యాంటీన్ పనులను శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సోమవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటిన్లు ప్రారంభిం చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నర్సీపట్నంలో నాలుగు రోజులు ముందుగానే ప్రారంభిసా మన్నారు. తమ సొంత అవసరాల మీద పట్టణ ప్రాంతాలకు వచ్చే పేదలకు తక్కువ ధరకు భోజనం అందించడమే అన్నా క్యాంటిన్ల ఉద్దేశ్యమన్నారు. గత ప్రభుత్వ హాయాంలో వీటన్నింటినీ మూసివేయడమే కాకుండా, కొన్ని చోట్ల ధ్వంసం చేశారని చెప్పారు. రాష్ట్రంలో పలు చోట్ల టీడీపీ నాయకులు తమ స్వంత ఖర్చులతో వీటిని ఇప్పటికే నిర్వహిస్తున్నారన్నారు. అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో స్వాతంత్ర్య దినోత్సవ రోజు నుంచి పూర్తిస్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

## 17న అనకాపల్లి జోన్‌లో తాగునీటికి అంతరాయం

**విశాఖపట్నం, జూలై, 15, ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 7వ జోన్ అనకాపల్లి పరిధిలో జీవీఎంసీ అమృత్ 2.0 లో భాగంగా తాగు నీటి సరఫరా మెరుగుపరుచుటకు గాను ఈనెల 17వ తేదీ బుధవారం అనకాపల్లి జోన్ లో తాగు నీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు కెవిఎన్ రవి సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.జీవీఎంసీ అమృత్ ప్రాజెక్టు 2.0లో తాగునీటి సరఫరా మెరుగుపరచుటకు పి. ఎస్.సి పైపులైన్ల స్థానంలో 500 ఎంఎం వ్యాసార్థం కలిగిన డి.ఐ పైపులైన్లను వేస్తామన్నారు జులై 17వ తేదీ బుధవారం అనకాపల్లి (తుంపాల) హెడ్ వాటర్ వర్క్స్ నుండి ప్రస్తుతం ఉన్న పీ.ఎస్.సి పైప్ లైన్ల ద్వారా తాగు నీరు సరఫరా చేసే అనకాపల్లి ప్రాంతం అంతా త్రాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. తాగునీరు సరఫరా అంతరాయమునకు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తామని తెలిపారు. కావున ప్రజలకు తాగునీటికీ కలుగు అసౌకర్యానికి చింతిస్తూ మంచినీటి సరఫరా విభాగము జీవీఎంసీ వారికి నగర ప్రజలు సహకరించవలసినదిగా కమిషనర్ వారి తరుపున కోరుచున్నామని పర్యవేక్షక ఇంజనీరు తెలియజేశారు

## సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

**రంపచోడవరం, జూలై, 15, ప్రభాతవార్త**



రంపచోడవరం డివిజన్ లో మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు పంపామని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ.యస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్, ఇరువురు కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్లోని 7మండలాలలో గిరిజనులకు సంబందించి వివిద రాకలైన సమస్య దరఖాస్తులను స్వీకరించి సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ వారం మొత్తం సుమారు 257దరఖాస్తుల వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జాన్ రాజ్, అంబేద్కర్,జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూర్య కుమారి, దోమ ప్రాజెక్ట్ డైరెక్టర్ యం. శివయ్య, ఎ యం ఓ సి. శ్రీహరి, జిల్లా అగ్రికల్చరల్ అధికారి నందు, వెహికల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్,పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, జిసిసి డి యం. జి. పార్వతీశ్వరరావు, డి ఎల్ పి ఓ రఘునందన్,ఎడియం & హెచ్ఓ జి.శిరీష , సర్వే ఇన్స్పెక్టర్ కె.దేవేంద్రుడు, ఇఇ లు సుబ్బయ్య, ఎండి యూసఫ్, జి దేవిడ్ రాజ్, రవికుమార్,పి హెచ్ ఓ చిట్టిబాబు,రాజేంద్ర బాబు, సాయి సతీష్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అనిగేరు గ్రామానికి వంతెన నిర్మాణం తక్షణమే చేపట్టాలి



**అడ్డతీగల, జూలై, 15, ప్రభాతవార్త**

అడ్డతీగల మండలం అడ్డతీగల పంచాయతీ లోగల గ్రామానికి ఆగిపోయిన వంతెన నిర్మాణం తక్షణమే చేపట్టాలని తెలుగుదేశం జనసేన పార్టీ మండల నాయకులు డిమాండ్ చేశారు. తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు అనిగేరు గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామనిగ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యడ్ల శ్రీను, ముర్ల తమ్మిరెడ్డి, ముర్ల బాలు రెడ్డి, చొల్లంగి గోపి, అడ్డతీగల మండలం జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, పొడుగు సాయి, బాబి, వెంకటేష్ పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో అద్దె భవనాల్లోనైనా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయాలి

### టిడిపి ప్రధాన కార్యా దర్శి బురకా కన్నారావు



**వి.ఆర్.పురం, జూలై, 15, ప్రభాతవార్త**

గిరిజనులు, వివిధ వర్గాల నిరుపేద ప్రజలు అత్యధికంగా నివసించే, మన్యంలోని వి.ఆర్.పురం,చింతూరు లాంటి మండలాల్లో అద్దె భవనాల్లో అయినా అన్నా క్యాంటీన్లు ప్రారంభించాలని, తెలుగుదేశం పార్టీ వి.ఆర్.పురం మండల ప్రధాన కార్యాదర్శి బురకా కన్నారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. సోమవారం ఈ మేరకు కన్నారావు ప్రభాతవార్తతో మాట్లాడారు. పేద వాడికి పట్టెడన్నం పెట్టి ఆకలి తీర్చాలనే దృఢ సంకల్పంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంద్రా ఆగస్టు (స్వాతంత్ర్య దినోత్సవం) రోజు నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటిన్లు ప్రారంభించనుండటం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. అన్నా క్యాంటీన్లు పేదవాడికి ఎంతో దోహదపడతాయన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, పున:ప్రారంభం కాబోతున్న అన్నా క్యాంటీన్లు, అన్ని వర్గాల పేద ప్రజల్లో ఆనందం నింపనున్నాయని కన్నారావు స్పష్టం చేశారు.

## బిజెపి కేంద్ర రాష్ట్ర మంత్రులకు స్వాగతం పలికెందుకు వెళ్లిన బీజేపీ శ్రేణులు

**గాజువాక, జూలై, 15,ప్రభాతవార్త**



గాజువాక పంతులు గారి మేడ బిజెపి కార్యాలయం నుండి విశాఖ వినాశ్రయంకి బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో సోమవారం కార్ల ర్యాలీగా వెళ్లారు. కేంద్ర బారీ పరిశ్రమలు ఉక్కు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మకి, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌లకు స్వాగతం పలికేందుకు ర్యాలీగా బయలుదేరి వెళ్లిన కార్లకు ప్రచార రథంకి నరసింగరావు జెండా వూపి ప్రారంభంచారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ కూటమిలో బిజెపి తరపున గెలుపొందిన బిజెపి కేంద్ర బారీ పరిశ్రమలు ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాసవర్మకి , రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కి ఎంపిలకు ఎం.ఎల్ఏ లకు విశాఖ పోర్టు సాగరమాల ఫంక్షన్ హాల్ లో అభినందన సభ ఏర్పాటు చేసారని అన్నారు. అందులో బాగంగా విమానాశ్రయంకి వెళ్లి మంత్రులకు స్వాగతం పలికామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు సోంబాబు, యల్లాజీరావు, శంకరరావు, శ్రీదేవి, నాగేశ్వరావు ,పేర్ల.అప్పారావు, తాతారావు, ముసలయ్య, దిలీప్, జగదీష్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక కోశాధికారిగా బలివాడ సత్యారావు




**గాజువాక, జూలై, 15,ప్రభాతవార్త**

గాజువాక లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం 2024-25 సంవత్సరానికి గాను సోమవారం గాజువాక లయన్స్ క్లబ్ లో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా లయన్ సత్యాల కోటేశ్వర రావు, కార్యదర్శిగా పాలిశెట్టి లక్ష్మణ్, కోశాధికారిగా బలివాడ సత్యారావు ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి నాగభూషణ రావు లయన్స్ క్యాన్సర్ హాస్పిటల్ కి రెండు లక్షలు డోనేట్ చేసారు. లాయర్ వెన్నెల ఈశ్వర రావు ఒక పెద విద్యార్థి కి చదువుకు అయ్యే మొత్తం ఖర్చును భరిస్తూ పది వేల రూపాయలు ఇచ్చి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగులుగా వి.ఉమామహేశ్వరరావు, మంత్రి జగన్నాథ రావు పాల్గొని లయన్స్ క్లబ్ ప్రాధాన్యత ను వివరించారు రాబోయే రోజుల్లో లయన్స్ క్లబ్ నుండి మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని ప్రకటన విడుదల చేశారు. అందరి సహాయ సహకారాలతో గాజువాక క్లబ్ కి జిల్లా స్థాయిలో ఉన్నతమైన స్థానానికి తీసుకెళ్లె దిశగా ప్రయత్నం చేస్తానని అధ్యక్షులు సత్యాల కోటేశ్వరరావు తెలియపరచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్లబ్ సభ్యులు ఆలపాటి సుబ్బారావు, ఎం .ఎల్. కె. ఎన్ అత్చ్యుత రావు, నున్న శ్రీనివాసరావు, వీరయ్య, డా.శేషు ప్రసాద్, జైరాం, శ్రీధర్ మంత్రి జగన్నాధరావు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గాబాయి దేశ్ ముఖ్‌ను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి

**గాజువాక, జూలై, 15,ప్రభాతవార్త**



స్వాతంత్ర సమరయోధురాలు, సంఘసంస్కర్త, సామాజిక కార్యకర్త అయిన దుర్గాబాయి దేశ్ ముఖ్ ను మహిళలు ఆదర్శం గా తీసుకోవాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన డాక్టర్ దుర్గాబాయి దేశ్ ముఖ్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె ముఖ్య వక్తగా ప్రసంగిస్తూ- దుర్గాబాయ్ దేశ్ ముఖ్ చెన్నైలో, హైదరాబాదులో ఆంధ్ర మహిళా సభను స్థాపించారని, ఆమె భారత రాజ్యాంగ పరిషత్ లో, ప్రణాళిక సంఘంలో సభ్యురాలిగా పని చేశారని, మహిళల హక్కుల కోసం పోరాడారని అన్నారు. ఆమె తెలుగింటి ఆడపడుచు కావడం గర్వకారణమని అన్నారు. విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీలో ఆమె ఎం.ఎ.పొలిటికల్ సైన్స్ చదివారని , చెన్నైలో న్యాయ శాస్త్రాన్ని అభ్యసించారని అన్నారు. పేద మహిళల కోసం ఆమె అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. ఆంధ్ర మహిళ అనే పత్రికను స్థాపించారని, అనేక వసతి గృహాలు, నర్సింగ్ , వృత్తివిద్యా కేంద్రాలు మహిళల కోసం ఏర్పాటు చేశారని అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథక సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, అధ్యాపకులు శిరీష, త్రివేణి, సలోమి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గాబాయి దేశ్ ముఖ్ పై నిర్వహించిన క్విజ్ లో విజేతలైన విద్యార్థినులకు బహుమతులను పంపిణీ చేశారు. సమావేశంలో పాల్గొన్న వారందరినీ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసెల్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అభినందించారు.

# సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు చేపట్టండి

## విశాఖ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎంఎస్ హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం -ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధిలో సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూతోపాటు అతిసార వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విశాఖ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్ నందు జీవీఎంసీ అదనపు కమిషనర్ (డెవలప్‌మెంట్) కె.ఎస్.విశ్వనాథన్ ఇతర ఉన్నతాధికారులతో కలసి సీజనల్ వ్యాధులు, స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో సీజనల్ వ్యాధులు, అతిసార వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత సురక్షిత తాగునీరు కాలువలలో, గెడ్డలలో పూడికల తొలగింపు మొదలైన వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటి వరకు ప్రధాన గెడ్డలలో, కాలువల్లో పూడికలు తొలగింపు, తాగునీటి పైపులైన్ల పరీక్షలు, నీటి నాణ్యత తనిఖీలు ఈఎల్ఎస్ఆర్, జిఎల్ఎస్ఆర్ ట్యాంకుల క్లీనింగు, ప్రజా, సామాజిక మరుగు దొడ్లలో తనిఖీలు, 5సం.లోపు పిల్లలను గుర్తింపు, తదితర విషయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మలేరియా, డెంగ్యూ వ్యాధులు నమోదు, వాటి నియంత్రణకు తీసుకున్న చర్యలు, ప్రజల్లో చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, నిత్యం దోమల నియంత్రణకు ఫాగింగు, స్ప్రెయింగు వాటిపై వివరాలను డిఎంఓ తులసిని, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున, అలాగే దోమలు వృద్ధి చెందకుండా ఎప్పటికప్పుడు ఫాగింగ్, స్ప్రేయింగ్ చేపట్టాలని, ప్రజలు ప్రతీవారం ఫ్రైడే డ్రైడే పాటించేటట్లు అవగాహన కల్పించాలని, కాలువల్లో, గెడ్డల్లో పూడికలుతొలగించాలని, రోడ్లపైన, ఖాళీ ప్రదేశాలలో వర్షపు నీరు నిలవ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులపై ప్రతి ఇంటికి వెళ్లి జ్వర పీడితు0లను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డా.వి.సన్యాసిరావు, ప్రధాన ఇంజనీర్ రవికృష్ణరాజు, పర్యవేక్షక ఇంజనీర్లు సాంసన్‌రాజు, వేణు గోపాలరావు, కెవిఎన్ రవి, వినయకుమార్, పివివి సత్యనారాయణరాజు, అందరు ఎఎంఓహెచ్‌లు, బయోలజిస్ట్ సాంబమూర్తి, మలేరియా ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# మీకుటుంబంలో పెద్ద కొడుకుగా ఉంటా..

## మధురవాడ ను మోడ్రన్‌గా తయారుచేస్తా... -పలు అభివృద్ధి కార్యక్రమాల శ్రీకారానికి ప్లాన్ రెడీ -ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసిన ఘనత కూటమి దే -ఆధునీకరించిన జీవీఎంసీ జోన్ 2 -కార్యాయం ప్రారంభోత్సవంలో గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం జూలై 15, ప్రభాతవార్త

మధురవాడను మోడల్‌గా అభివృద్ధి చేస్తానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు మంగళవారం సాయంత్రం రూ.50లక్షలు వ్యయంతో మరమ్మత్తులు ఆధునీకరించిన జీవీఎంసీ శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించారు. సిబ్బంది అధికారులు పుష్పగుచ్ఛం అందిజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన భీమిలి నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకోలేనని ప్రతి కుటుంబంలో పెద్ద కొడుకుగా ఉంటాననిఅన్నారు. రానున్న రోజుల్లో విశాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడానికి ప్లాన్ రెడీ అవుతుందన్నారు. మధురవాడలో సమావేశాలు నిర్వహణ ఇతర అవసరాలు కోసం విశాల భవనం అవసరం ఉందని అందుకే లా కాలేజీ రోడ్డులో గతంలో తాను శంకుస్థాపన చేసిన చోట భవనం నిర్మాణం చేస్తామన్నారు. అధికారులుప్రజా ప్రతినిధులు సమన్వయంతోపనిచేయాల్సి ఉందన్నారు. విశాఖ నగరం భోగాపురం ఎయిర్పోర్టు మధ్య ఉన్న మధురవాడ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిని పూర్తిచేస్తామన్నారు. ఆంద్ర రాష్ట్రంలోనే విశాఖ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. విశాఖలో ఎక్కడ లేని భూ కబ్జాలు జరిగాయన్నారు. వైజాగ్ ఫైల్స్‌ను రెడీ చేస్తున్నామని అన్నారు. మధురవాడలో పలు సమస్యలు ఇప్పటికే తన దృష్టికి తీసువచ్చాయన్నారు వాటిలో త్వరలోనే సంబందిత అధికారులతో చర్చించి పరిష్కార దిశగా కృషిచేస్తానని అన్నారు. అధికారంలో కి వచ్చిన నెలరోజుల్లోనే అనేక రకాలుగా అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 13లక్షల కోట్లు అప్పులు ఉన్నాయని చెప్పారు. రూ. 7వేలు పెన్షన్లు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందిందన్నారు. దేశంలో ఎన్నడూ లేని విధంగా ఇచ్చే కార్యక్రమంలో పాల్గొన్నారని అన్నారు మొదటి రోజే 95శాతం పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆగస్టు 15నుంచి రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు ప్రారంబించడం జరుగుతుందన్నారు. రూ. 16వేల కు పైగా మోగా డీఎస్సీ పోస్టులపై సంతకం చేశారని అన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను రద్దు చేసిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. ఉద్యోగస్తులకు కూడా నెలలో మొదటి రోజుజీతాలుపడ్డాయన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీ శైలజావల్లి, ఈఈ శాంతిరాజు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైద్యం అంటే వ్యాపారంగా భావిస్తున్నారు..

## కేజీహెచ్ రివ్యూ సమావేశం - ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

విశాఖపట్నం, జూలై 15, ప్రభాతవార్త

విశాఖలో కేజీహెచ్, ఆంద్రవిశ్వవిద్యాలయం గొప్ప చరిత్ర గలవని రా ష్ట్ర ఆరోగ్య వైద్య విద్యాశాఖ మంత్రివై సత్యకుమార్ యాదవ్ అన్నారు. సోమవారం సాయంత్రం కింగ్ చార్జిఆసుపత్రి సందర్శనలో భాగంగా హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్స్ మెడికల్ కళాశాలలో నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కేజీహెచ్‌లో చేయవలసిన అభివృద్ధి పనులు కోసం ఆయన చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య శాఖ మంత్రిగా మొదటగా తిరుపతి అసుపత్రికి వెళ్లానని కేజీహెచ్ తన రెండవ పర్యటన అని తెలిపారు. ఒకప్పుడు డాక్టర్లు అంటే సమాజంలో గౌరవం ఉండేదని కాలక్రమేణా డాక్టర్లు కూడా వైద్యం అంటే సేవా అనే భావన కన్నా వ్యాపారంగా భావిస్తున్నారని తెలిపారు. గ్రామలలో నివసించేవారు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకంలేక ప్రైవేటు ఆసుపత్రులకు వెళుతున్నారు. 5కోట్ల మందికి కేన్సర్ స్క్రీనింగ్ చేయిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రివ్యూ మీగింగ్ లో వైద్య విద్య విషయంలో సలహాలు ఇచ్చారని గుర్తు చేశారు. మెడికల్ కళాశాల నిర్మాణాల పనుల్లో 9వేల కోట్లు అప్పు ఉందని గత ప్రభుత్వం పాలనలో చేసిన అప్పులు ఎక్కడికి పోయాయో వెలికితీసే పనిలో ఉన్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు ప్రజలారోగ్యాలపై దృష్టి సారించలేదని విమర్శించారు. ఇక్కడికి వచ్చినప్పుడు అనేకసమస్యలపై వినతిపత్రంలు ఇవ్వడానికి సిబ్బంది వచ్చారని రాష్ట్రంలో తీర్చిడానికి అనేక సమస్యలు ఉన్నాయని చెప్పారు. వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన ఆసుపత్రిని చూసి ఒకవైపు సంతోషం మరో వైపు బాద కూడా ఉందన్నారు.దేశంలో మూడవ సారి నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చి ఇండియావైపు ప్రపంచదేశాల దృష్టి సారించే విధంగా చేశారని కొనియాడారు. కేజీహెచ్ న ఇకాపాడి పూర్వ వైభవం తీసుకురావల్సిన బాధ్యత అందిరపై ఉందన్నారు. నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కేజీహెచ్‌పై మళ్లీ రివ్యూచేయాలని కోరారు. కార్యక్రమం అనంతరం కేజీహెచ్ సిబ్బంది తమ సమస్యలపై ఇచ్చిన వినతులను మంత్రి స్వీకరించారు. సమావేశంలో ఎంపీ శ్రీభరత్, గాజువాక ఎమ్మెల్యే పల్లా, ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి సీతంరాజు సుధాకర్, బుచ్చిరాజు కేజీహెచ్ సూరింటెండెంట్ శివానంద, ఏయూ మెడికల్ కాలేజ్ విద్యా ర్ధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయానికి 39 ఫిర్యాదులు

అనకాపల్లి, జూలై 15, ప్రభాతవార్త

జిల్లా అదనపు ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సోమవారం 39ఫిర్యాదులు అందాయని జిల్లా అదనపు ఎస్పీ బి విజయభాస్కర్ తెలిపారు. ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు.వచ్చిన 39ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు కుటుంబ కలహాలు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయని నేరుగా ఫిర్యాదుదారులనుంచి అర్జీలను స్వీకరించి ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామని అన్నారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలోడిఇ డీసీపీ ఎం ఉపేంద్రబాబు ఎస్పై సావిత్రి పాల్గొన్నారు.

# నేనున్నాను...!

## కరాసా పోలీసు క్వార్టర్స్‌ను పరిశీలించిన సీపీ శంఖబ్రత బాగ్చీ -7995095799 కాల్ చేసి సమస్యలు తెలియజేసిన పోలీస్ కుటుంబ సభ్యులు

విశాఖక్రైం -ప్రభాతవార్త

ప్రజల సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తున్న పోలీసులు వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కరిస్తూ నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చీ అందరి ప్రశంసలను అందుకుంటున్నారు. 7995995799 నెంబర్‌కు పోలీస్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం ఆయన జాయింట్ సీపీ ఫకీరప్పతో కలిసి కరాసా వద్ద గల పోలీసు క్వార్టర్స్‌ను పరిశీలించారు. ఖాళీగా ఉన్న ప్రాంతాలను వృక్షాలతో నింపుకొని, ఇతరుల ప్రాంతాలను కబ్జా చేయొద్దని, మొక్కలు నాటాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీసు కుటుంబ సభ్యులతో మాట్లాడి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. నీళ్లకు ఇబ్బందిగా ఉందని, డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా లేదని, సీసీ టీవీ కెమెరాలు లేవని, కొన్ని కిటికీలు తలుపులు మార్చాల్సిన అవసరం ఉందని, కొన్ని సిమెంట్ మరమ్మత్తులు చేయాలని, రాత్రి పూట లైటింగ్ లేదని సీపీ దృష్టికి తీసుకొచ్చారు. నిర్ణీత సమయంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తూ అవసరమైనా చర్యలు తీసుకోవాలని సీపీ సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీసు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఏ సమస్యలు ఉన్నా తాను ఇచ్చిన 79950 95799 నెంబరుకు సంప్రదించాలని తెలిపారు.

# దివ్యాంగ్ సురక్షకు 4 కాల్స్

విశాఖ క్రైం - ప్రభాతవార్త

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రవేశ పెట్టిన దివ్యాంగ్ సురక్ష టోల్ ఫ్రీ నంబర్‌కు మొత్తం 4గురు దివ్యాంగులు తమ సమస్యలను నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చీకి విన్నవించుకున్నారు. సోమవారం సాయంత్రం 5 నుంచి 6గంటల వరకు సీపీ తన ఛాంబర్ నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. సైన్ లాంగ్వేజ్ తెలిసిన నిపుణులతో సీపీ ఫిర్యాదులను తీసుకున్నారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సీపీని పలువురు దివ్యాంగులు ఫోన్ చేసి కృతజ్ఞతలు తెలిపారు. కేవలం విశాఖ నుంచే కాకుండా, ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కూడా ఈ టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి బాధితులు తమ సమస్యలను తెలిపారు. వీటన్నింటిని సంబంధిత అధికారుల దృష్టికి రాతపూర్వకంగా, ఫోన్లో, వాట్సాప్ ద్వారా తీసుకువెళ్లాలని సీపీ తెలిపారు. సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఇక దివ్యాంగ్ సురక్ష కంట్రోల్, ఇతర సిబ్బందిని పర్యవేక్షించాలని నియమించిన ఇన్‌స్పెక్టర్లు ఆదేశించారు.

# 1912కు ఫోన్ చేసి వ్యవసాయ కనెక్షన్ పొందండి

## ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి

విశాఖపట్నం, జూలై 15, ప్రభాతవార్త

కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కావలసినవారు టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేసి సర్వీస్ పొందవచ్చని ఏపీఈపీడీసీఎల్ సీఎండి ఇమ్మడి పృథ్వీతేజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంస్థ పరిధిలో ని శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం రాజమహేంద్రవరం ఏలూరు సర్కిళ్ల పరిధిలోని వినియోగదారులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం కాల్ సెంటర్ 1912కు ఫోన్ చేయడం ద్వారా పొందవచ్చని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కొసం ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని వివిధ మీ సేవా కేంద్రాలు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతోందన్నారు. ఈకార్యక్రమంలో కొత్త వ్యవసాయ కనెక్షన్ల నమోదు సమయంలో పత్రాలను అప్లోడ్ చేసేటప్పుడు రైతులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను దృష్టిలో పెట్టుకొని రైతులు నేరుగా ఏపీఈపీడీసీఎల్ కాల్ సెంటర్ నంబర్ 1912కు ఫోన్ చేసే సమయంలో రైతులు తమ ఆధార్ నంబర్, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ వాల్టా సర్టిఫికేట్ నంబర్ కులధృవీకరణ పత్రం ఎస్సీ, ఎస్టీ, వినియోగదారులకు వర్తిస్తుందనివంటి వివరాలను తెలియజేయాలన్నారు. వినియోగదారులు మెరుగైన నాణ్యమైన సేవలను పారదర్శకంగా పొందడానికి ఇకనుంచి గ్రామ వార్డు సచివాలయాలు మీ సేవ కార్యాలయాలను సందర్శించడం కానీ ఎవరినీ ఆశ్రయించవలసిన అవసరం కానీ ఎవరినీ ఆశ్రయించవలసిన అవసరం కానీ లేదని వినియోగదారులు వ్యవసాయ విద్యుత్ సేవల కోసం 1912కి నేరుగా సంప్రదించి సేవలను పొందవచ్చని సంస్థ పరిధిలోని వ్యావసాయ విద్యుత్ కనెక్షన్ కావలసిన రైతులందరూ వినియోగించుకోవాలని సీఎండి పృథ్వీతేజ్ విజ్ఞప్తి

# జిల్లా పంచాయతీ అధికారి నుంచి నాభార్యకు రక్షణ కల్పించండి

## జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుచేసిన పంచాయతీకార్యదర్శి భర్త -నా భార్యకు ఏదైనా జరిగితే డిపిఒదే బాధ్యత

అనకాపల్లి, జూలై 15, ప్రభాతవార్త

జిల్లా పంచాయతీఅధికారిరి శిరీషారాణి నుంచి నా భార్యకు రక్షణ కల్పించండి అంటు పంచాయతీకార్యదర్శి సమిహ భర్త హాజీ అస్గర్ ఆలీ ఈ మేరకు సోమవారం జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదుచేసారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ నా భార్య మునగపాక మండలం, పల్లపు ఆనందపురంలో పంచాయతీకార్యదర్శిగా పనిచేస్తున్నప్పుడు ఎమ్మెల్యే కన్నబాబుతో విభేధాలు తలెత్తాయన్నారు. నవ్వు ఎలా ఉద్యోగం చేస్తాఒ నేను చూస్తానని ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడం అంశం పలు పత్రికల్లో వచ్చిందన్నారు. అప్పటి నుంచి డిపిఒ తన భార్యపై కక్ష సాధింపులకు దిగారని అన్నారు. ఫోర్జరీ ఆరోపణలుచేస్తూ గత ఏడాది జూలై7న తన భార్యకు డిపిఒ సస్పెన్షన్ ఆర్డర్ జారీ చేసారన్నారు. శాఖాపరంగా ఎటువంటి ఎంక్వైరీ అయిన ఆరు నెలల కాలంలో పూర్తిచేయాలని, ఏడాది కాలం గడుస్తున్నా నేటికీ తన భార్యకు పోస్టింగ్ ఇవ్వకుండా మానసికంగా వేధిస్తున్నారన్నారు. నిజంగా నా భార్య తప్పు చేస్తే ఎందుకు నిరూపించుకోలేక పోతున్నారన్నారు. డిపిఒ శిరీషారాణి 2019లో డిఎల్పిఒగా ఉన్నప్పటి నుంచి తన భార్యను వేధిస్తున్నారన్నారు. సస్పెన్షన్ ఆర్డర్ ఎత్తివేయాలంటు తన భార్య డిపిఒ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉందన్నారు. ఎవక్వైరీ పేరుతో ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. జీతం లేకుండా ఎలా బ్రతకాలని తన భార్య ప్రశ్నిస్తే ...ఎక్కువ మాట్లాడకు నా భర్త తెలుగుదేశంపార్టీ నాయకుడు..నేను తలచుకుంటే నిన్ను జైలుకు పంపుతానని హెచ్చరించారన్నారు. నాటి నుంచి నా భార్య మానసికంగా, శారీరకంగా దెబ్బతిని ఆసుపత్రిపాలయ్యిందని ఆవేదనను వ్యక్తంచేసారు. నా భార్యకు ఏదైనా హాని జరిగితే డిపిఒ శిరీషారాణి భాధ్యతవహించాలన్నారు. జిల్లాకలెక్టర్ తమకు న్యాయంచేస్తారని వచ్చామని, ఇక్కడా న్యాయం జరగకపోతే కోర్టును ఆశ్రయించడం తప్ప వేరే దారి లేదని ఆవేదనను వ్యక్తం చేసారు.

# ఎఐ అండ్ మెషిన్ లెర్నింగ్‌పై ఈనెల 20న వెబ్‌నార్

విశాఖపట్నం, జూలై 15, ప్రభాతవార్త

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, జెనరేటివ్ ఎ1 అనేది రానున్న కాలంలో అత్యంత సాంకేతికతను అందిపుచ్చుకుంటుందని వైజాగ్ బాబా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ బి.పూర్ణసత్యనారాయణ అన్నారు. 'ఎఐ అండ్ మెషిన్ లెర్నింగ్ ఫ్రమ్ బేసిక్స టు బిల్డింగ్ మోడల్స్ వెబ్‌నార్ బ్రోచర్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీ అందిపుచ్చుకుందుకు మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో జూలై 20న సాయంత్రం 6 గంటలకు ఈ వెబ్‌నార్‌ను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఉచిత వెబ్‌నార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ట్రయినింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పి.జాషువా రాజు మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ మరియు ప్లేస్‌మెన్స్‌లో మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ అగ్రగామిగా నిలిచిందన్నారు. ఎ1 అండ్ ఎంఎల్‌లో ఈ వెబ్‌నార్ ప్రాధాన్యత సంతరించుకుంటుందని ఆయన వివరించారు. ప్రస్తుత సమాజంలో దీనికి అత్యధిక డిమాండ్ ఉన్న నేపథ్యంలో ప్రతివిద్యార్థికి ఈ వెబ్‌నార్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. 'మానవజాతి చరిత్రలో అన్నింటికంటే ఎ1 ప్రపంచాన్ని మార్చబోతోందని మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వి.రవికుమార్ అభిప్రాయపడ్డారు.వెబ్‌నార్‌లో పాల్గొనాలనుకునే వారు కంపెనీ వెబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్//డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.మిలీనియం సాఫ్ట్.కామ్‌లో జూలై 15 నుండి 20వ తేదీవరకు సాయంత్రం 5.30 గంటల వరకు నమోదు చేసుకోవాలని ఆయన ప్రకటించారు. ఉచిత వెబ్‌నార్‌కు బిఐటిఎస్ కళాశాల సిఎస్ఇ విభాగం హెచ్‌ఒడి ప్రొఫెసర్ ఎస్.దుర్గాప్రసాద్ ముఖ్యఅతిధిగా హాజరవ్వగా, మిలీనియం సాఫ్టవేర్ సొల్యూషన్స్ ట్రైనర్ అండ్ డేటా అనలిస్ట్ అనూరాధ విన్నకోట వక్తగా పాల్గొంటారన్నారు. ఇతర వివరాల కోసం 9248753099, 91540 84157 నెంబర్లలో సంప్రదించాలని రవికుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో బిడిఇ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 95 వినతులు

## అదనపు కమిషనర్ (డెవలప్‌మెంట్) కె.ఎస్.విశ్వనాథన్

విశాఖపట్నం - ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 96 వినతులు వచ్చాయని అదనపు కమిషనర్ (డెవలప్‌మెంట్) కె.ఎస్.విశ్వనాధన్ పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరంలో మేయర్ హరివెంకటకుమారితో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జీవీఎంసీకి సంబంధించి 95 అర్జీలు, ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్‌కు, 1,2వ జోన్‌కు 15, 3వ జోన్‌కు 26, 4వ జోన్‌కు 12, 5వ జోన్‌కు12, 6వ జోనుకు 12, 8వ జోన్‌కు 10, జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి 7 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జీవీఎంసీ రెవెన్యూ విభాగంకు 10, ప్రజారోగ్య విభాగానికి 4, పట్టణ ప్రణాళిక విభాగానికి 58, ఇంజనీరింగు విభాగానికి 16, ఉద్యాన వనం విభాగానికి 3, యుసిడి విభాగానికి 4 కలిపి మొత్తంగా 95 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను, ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డా.వై.శ్రీనివాసరావు, ప్రధాన ఇంజనీర్ రవికృష్ణరాజు, చీఫ్ సిటీ ప్లానరు బి.సురేష్‌కుమార్, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్‌కుమార్, డిసి (రెవెన్యూ) శ్రీనివాసరావు, కార్యదర్శి పి.నల్లిన్నయ్య, డిడిహెచ్ ఎం.దామోదరరావు, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఆదినారాయణ, ఎఫ్ఎ మరియు ఎఒ మల్లికాంబ, అందరు పర్యవేక్షక ఇంజనీర్లు, డిపిఓ చంద్రిక, సివిఓ డా.ఎన్.కిషోర్, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, బయోలజిస్ట్ సాంబమూర్తి, యుసిడి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రుల పునర్వైభవం కోసం కృషి చేస్తాం : విశాఖ ఎంపీ శ్రీభరత్

## రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సహకారంతో విశాఖలో కేజీహెచ్, ఏఎంసి అభివృద్ధి

విశాఖపట్నం, జూలై 15, ప్రభాతవార్త

రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఎంపీ శ్రీభరత్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆసుపత్రుల మౌలిక సదుపాయాలు ఆరోగ్య భద్రతపై అవగాహన వంటి వివిధ సమస్యలపై చర్చించారు. విశాఖలో ఆసుపత్రులు ఉత్తరాంధ్ర వాసులకు ఎన్నో సేవలు అందిస్తున్నాయి అని గత ప్రభుత్వం ఆసుపత్రులు, అందులోని సదుపాయాల విషయంలో అశ్రద్ధ చూపింది అని ఆ సమస్యలన్నింటిని అధిగమించి రానున్న రోజుల్లో రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వ సహకారాలతో విశాఖలో కేజీహెచ్ , ఏఎంసి అభివృద్ధి చేసి ఆసుపత్రలకు పునర్వైభవం తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. సామావేశంలో సభ్యులు అధికారులు ఆసుపత్రుల మౌలిక సదుపాయాలు ప్రజారోగ్య సంరక్షణ ,ఆరోగ్య సమస్యలపై అభిప్రాయాలు తెలిపారు. ఆసుపత్రుల సేవలను మెరుగుపరచడానికి ప్రభుత్వ సహకారంతో మరింత మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. కేజీహెచ్ ఏఎంసి వంటి ప్రముఖ సంస్థలను మరింత అబివృద్ధి చేసి ఉత్తరాంధ్ర వాసులకు మెరుగైన ఆరోగ్య సేంలను అందించడమే మా లక్ష్యం అని అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సహకారంతో విశాఖలోని అసుపత్రులకు అవసరమైన సదుపాయాలను అందించడం మౌలిక వసతులను పునరుద్ధరించడం ఆసుపత్రి సిబ్బందికి ఆవసరమైన వనరులను అందించడం ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంతంలో ప్రజారోగ్య సంరక్షణను మెరుగుపరడంలో కీలకపాత్ర పోషిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు శృంగవరపు కోట ఎమ్మెల్యే లలితకుమారి పాల్గొన్నారు.

# విశాఖ సిటీ పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 110 ఫిర్యాదులు

విశాఖ క్రైం - ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 110 ఫిర్యాదులు వచ్చాయని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. సోమవారం పోలీస్ కమిషనరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో సీపీ ఆధ్వర్యంలో జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఫకీరప్ప, నగర సబ్ డివిజన్ ఏసిపిలు పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదులు స్వీకరించారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులతో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్యభర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుతాం..

## నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

విశాఖపట్నం -ప్రభాతవార్త

కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చి దిద్దేందుకు నగర ప్రజలు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుంచి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపిఎస్ఆర్టీసీ బస్సులో జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి చేరుకుని అందరికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జీవీఎంసీ యంత్రాంగం వారంలో ఒకరోజు ప్రజా రవాణాలను ఉపయోగించాలని నిర్ణయం మేరకు జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో వైజాగ్ అభివృద్ధి నేపథ్యంలో ఎకో జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జీవీఎంసీ అనేక అవగాహన పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతుందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని మంత్రికి సుందరపు వినతి

ఎలమంచిలి, జూలై 15, ప్రభాతవార్త

ఎలమంచిలి నియోజకవర్గంలో పలు సమస్యలపై సోమవారం మంత్రులను ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కలిసారు. నియోజకవర్గంలో నే విద్యుత్ సమస్యలపై పాడైన ట్రాన్స్ఫార్మర్లను వెంటనే వేసి విద్యుత్ నిరంతరంగా సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసకోవాలని విద్యుత్ శాఖ మంత్రిని గొట్టిపాటి రవికుమార్ ను కలిసి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సచివాలయంలో ఇరిగేషన్ శాఖ మంరతి నిమ్మల రామానాయుడుని కలిసి ఎలమంచిలి నియోజకవర్గం పరిధిలో గల సాగునీటి సమస్యలపై వర్షాకాలం కారణంగా పాడైన గేట్లు ఎత్తుపెంచడం తదితర సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసికుంటామని హామీ ఇచ్చారు.

# హెల్మెట్ పెట్టుకోండి ప్లీజ్...

## వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గోపాలపట్నం ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్

విశాఖ క్రైం - ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాలను నివారించడానికి విశాఖ నగర ట్రాఫిక్ పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గోపాలపట్నం ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం హెల్మెట్, ట్రాఫిక్ నిబంధనలపై దాదాపు 300 మంది విద్యార్థులతో అవగాహన ర్యాలీ సోమవారం నిర్వహించారు. హెల్మెట్ ధరించని వారికి అలాగే త్రిబుల్ డ్రైవింగ్ చేసే వారికి వినూత్నంగా పూలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి యువత ఆకతాయి చేష్టలతో ప్రమాదాల్లో దుర్మరణం చెందుతున్నారని, ప్రత్యేకంగా వాహనదారుల్లో అవగాహన కల్పించాలని ప్రతి వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. హెల్మెట్ ధరిస్తే ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చని, వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలన్నారు. రోడ్డు భద్రత నియమాలతో అవగాహన కల్పించి.. ట్రాఫిక్ నియమ నిబంధనల ఆవశ్యకతను వివరించారు. రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

అనకాపల్లి, జూలై 15, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలపై అధికారులు అశ్రద్ధ వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి కలెక్టరేట్ కు వచ్చిన ప్రజలు అర్జీల ద్వారా నమోదయ్యాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని కలెక్టర్ చెప్పారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు ప్రతి అర్జీని అధికారులు పరిశీలించాలని తన పరిధిలో పరిష్కరించే అంశాలపై దృష్టి సారించాలని తన పరిధిలో పరిష్కరించాలన్నారు. మీ వద్దకు వచ్చిన బాధితులకు సాధ్యమైనంతవరకు మీ పరిధిలో న్యాయం చేయాలని అలా చేయలేకపోతే సాధ్యం కాదని వివరిస్తూ స్పష్టంగా చెప్పాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కర వేదిక కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరుకాలన్నారు. కార్యక్రమం చివరిలో మహిళా అబివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి పని ప్రదేశములో మహిళలపై లైంగిక వేధంపులు చట్టం 2013గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు రమామణి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పంచాయతీ అధికారి నుంచి నా భార్యకు రక్షణ కల్పించండి

## జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన పంచాయతీ కార్యదర్శి భర్త

## నా భార్యకు ఏదైనా జరిగితే డీపీవో దే బాధ్యత



అనకాపల్లి, జూలై, 15, ప్రభాతవార్త

జిల్లా పంచాయతీ అధికారిణి శిరీషా రాణి నుంచి నా భార్యకు రక్షణ కల్పించండి అంటూ పంచాయతీ కార్యదర్శి సమిహ భర్త హాజీ అస్గర్ ఆలీ ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ నా భార్య మునగపాక మండలం, పల్లపు ఆనందపురం లో పంచాయతీ కార్యదర్శి గా పని చేస్తున్నపుడు ఎమ్మెల్యే కన్నబాబు తో విభేదాలు తలెత్తాయని అన్నారు. నువ్వు ఎలా ఉద్యోగం చేస్తావో నేనూ చూస్తానని ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడం పలు పత్రికల్లో వచ్చిందని అన్నారు. అప్పటి నుంచి డీపీవో తన భార్య పై కక్ష సాధింపులకు దిగారని అన్నారు. ఫోర్జరీ ఆరోపణలు చేస్తూ గత ఏడాది జూలై 7 న తన భార్యకు డీపీవో సస్పెన్షన్ ఆర్డర్ జారీ చేశారని అన్నారు. శాఖాపరంగా ఎటువంటి ఎంక్వైరీ అయిన ఆరు నెలల కాలంలో పూర్తి చేయాలని, కానీ ఏడాది కాలం గడుస్తున్న నేటికీ తన భార్యకు పోస్టింగ్ ఇవ్వకుండా మానసికంగా వేధిస్తున్నారని అన్నారు. నిజంగా నా భార్య తప్పు చేస్తే ఎందుకు నిరూపించలేకపోతున్నారని అన్నారు. డీపీవో శిరీషా రాణి 2019 లో డీఎల్పీవోగా ఉన్నప్పటి నుంచి తన భార్య ను వేధిస్తున్నారని అన్నారు. సస్పెన్షన్ ఆర్డర్ ఎత్తివేయాలంటూ తన భార్య డీపీవో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తునే ఉందని అన్నారు. ఎంక్వైరీ పేరుతో ఎందుకు జాప్యం చేస్తున్నారని, జీతం లేకుండా ఎలా బ్రతకాలని తన భార్య ప్రశ్నిస్తే...ఎక్కువ మాట్లాడకు నా భర్త తెలుగు దేశం పార్టీ నాయకుడు... నేను తలచుకుంటే నిన్ను జైలుకు పంపుతానని హెచ్చరించారని అన్నారు. నాటి నుంచి నా భార్య శారీరకంగా, మానసికంగా దెబ్బతిని ఆసుపత్రి పాలైందని అన్నారు. నా భార్యకు ఏదైనా జరిగితే డీపీవో శిరీషా రాణి బాధ్యత వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ తమకు న్యాయం చేస్తారని వచ్చామని, ఇక్కడా న్యాయం జరగకపోతే కోర్టును ఆశ్రయించడం తప్ప వేరే దారి లేదని అన్నారు.

# ప్రాణం తీసిన కక్ష

## విశాఖలో మాజీ సైనికుని దారుణ హత్య

## దారుణంగా కత్తులతో నరికి కడతేర్చిన దుండుగులు

## భూ తగాదాలే కారణం

## పోలీస్ స్టేషన్ లో లొంగిపోయిన నిందితులు

విశాఖ క్రైమ్, జూలై, 15,, ప్రభాతవార్త



అనేక రోజులుగా రగులుతున్న భూ వివాదం చివరకు నెత్తురోడింది. విశాఖలో సోమవారం రాత్రి మాజీ సైనికుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటనతో విశాఖ ఉలిక్కిపడింది. స్థానికుల సమచారం మేరకు గాజువాక ,జగ్గు జంక్షన్ ,శ్రీ కృష్ణ నగర్ లో మాజీ సైనికుడు వేమిరెడ్డి అప్పలనాయుడు(45) కుటుంబంతో నివాసం ఉంటున్నాడు.. ఏడేళ్ల క్రితం ఆర్మీలో ఉన్న సమయంలో అప్పలనాయుడు వెన్నెముక దెబ్బ తినడంతో రెండు కాళ్లు చచ్చుపడిపోయాయి .. దీంతో ఆర్మీ నుండి రిటైర్డ్ అవ్వడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకొంటూ ఇంటి వద్దే ఉంటున్నాడు .. ఎక్కడికైనా వెళ్లాలంటే మూడు చక్రాల ద్విచక్ర వాహనంపై వెళ్తూ ఉంటాడు .. ఇదిలా ఉండగా చాల రోజుల క్రితం జగ్గు జంక్షన్ ,శ్రీ కృష్ణ నగర్ కు సమీపంలో వివాదంలో ఉన్న తన స్థలాన్ని అదే ప్రాంతానికి చెందిన సివిల్ పనులు చేసుకొనే బంకా రాము అనే వ్యక్తి కి విక్రయించాడు.. వివాదంలో ఉన్నట్టు చెప్పకుండా తనకు స్థలాన్ని విక్రయించడంతో తరచూ వాళ్ళయిద్దరి మధ్య గొడవలు జరుగుతూ ఉండేవి .. పోలీస్ స్టేషన్ లో కేసులు కూడా పెట్టుకున్నారు .. ఇదిలా ఉండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అప్పటి త్రీ టౌన్ సిఐ కర్ణం ఈశ్వరావు కు చెందిన స్థలాన్ని మాజీ సైనికుడు అప్పలనాయుడు కబ్జా చేశాడని బంకా రాము పుకార్లను వ్యాపింపజేశాడు .. ఆ విషయం తెలుసుకున్న మాజీ సైనికుడు అప్పలనాయుడు బంకా రాముని నిలదీయడంతో వారి మధ్య గొడవలు ఇంకాస్తా పెరిగినట్టు సమాచారం .. దీంతో బంకా రాము మాజీ సైకునిపై కక్ష పెంచుకుని సమయం కోసం వేచి చూసాడు .. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి సుమారు 8.45 నుండి 9 గంటల మధ్యలో మాజీ సైనికుడు వేమిరెడ్డి అప్పలనాయుడు ఇంటి నుండి గాజువాక వెళ్తున్న సమయంలో పాత కర్ణవానిపాలెంలో బంకా రాము అతని అన్న కొడుకు అశోక్ కలిసి అప్పలనాయుడుని అడ్డగించి కొబ్బరికాయల కత్తితో అతి కిరాతకంగా రెండు చేతులు,గొంతు పై దాడి చేసి నరికి హత్య చేసారు .. అనంతరం ఇద్దరు నేరస్తులు పోలీస్ స్టేషన్ కు వెళ్లి లొంగిపోయారు .. సమాచారం అందుకున్న గాజువాక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని అప్పలనాయుడు మృతదేహాన్ని పోస్టుమార్టం కేజీహెచ్ మార్చురీ కు తరలించారు .. సివిల్ గొడవలు కారణంగానే మాజీ సైనికుడు అప్పలనాయుడును నిందితులు హత్య చేసినట్టు డిసిపి -2 సత్తిబాబు,సౌత్ ఎసిపి త్రినాథరావు లు మీడియాకు తెలియజేసారు .. దీనిపై గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు . అయితే మృతుడు సివిల్ తగాదాల్లో ఉన్న భూములు కొనడం ,అమ్మడం చేస్తుండడాన్ని ఆ వ్యవహారమే అతని పాలిట మృత్యువుగా మారిందని స్థానికులు అంటున్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త
25 Glorious years

# ప్రభుత్వం మారినా అధికారుల తీరు మారలేదు...!.

## జర్నలిస్టుల ఆక్షేపణ

విజయనగరం, జులై 15 ప్రభాతవార్త ప్రతినిధి

ప్రభుత్వం మారినా కొంత మంది అధికారుల తీరు ఇంకా మారలేదని ఏపీయూడబ్ల్యూజే విజయనగరం జిల్లా శాఖ విమర్శించింది. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విజయనగరం జిల్లా శాఖ సభ్యులు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవియెన్స్‌లో కలెక్టర్ అంబేద్కర్‌కు వినతి పత్రం అందచేశారు. అనంతరం సంఘ నాయకులు పాత్రికేయులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు జరిగిన అన్యాయంపై ఎంత ఘోషించినా పట్టించుకున్న నాథుడు లేకపోయారని విమర్శించారు. జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ళ స్థలాలను కొంతమంది వైసీపీ నాయకులు కబ్జా చేసినా, దీనిపై తాము ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూశారని ఆక్షేపించారు. కనీసం ఇప్పటికైనా కేఎల్ పురంలో జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ళ స్థలాల విషయమై ఉన్నతాధికారులు దృష్టి సారించాలన్నారు. ఇటీవల జరిగిన సీఎం చంద్రబాబు జిల్లా పర్యటనకు కొంతమంది జర్నలిస్టులను మాత్రమే తీసుకెళ్ళడాన్ని తప్పుబడుతూ ఈ విషయంలో సమాచార శాఖ అధికారులు వ్యవహరించిన తీరును విమర్శించారు. గత ప్రభుత్వానికి, ఇప్పటి ప్రభుత్వానికీ పెద్ద తేడా ఏమీ కనిపించడం లేదని, ప్రస్తుత ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా కొందరు అధికారులు వ్యవహరిస్తున్నారని, ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళ స్థలాలు కేటాయించాలని, హెల్త్ ఇన్సూరెన్స్‌ను అ క్రిడేటెడ్ జర్నలిస్టులతో పాటు నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులకు కూడా వర్తింప చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సచివాలయాలను ప్రభుత్వ భవనాల్లో ఏర్పాటు చెయ్యాలి...!.



## కలెక్టర్‌కు టీడీపీ నేతల వినతి

విజయనగరం, జులై 15 ప్రభాతవార్త ప్రతినిధి

విజయనగరం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న 61 సచివాలయాల్లో 53 సచివాలయాలను అద్దె భవనాలో ్లు నిర్వహిస్తున్నాయని, వీటిని ప్రభుత్వ భవనాల్లో ఏర్పాటు చెయ్యాలని టీడీపీ నేతలు కలెక్టర్ అంబేద్కర్‌ను కోరారు. ఈమేరకు సోమవారం గ్రీవియెన్స్ సెల్‌లో కలెక్టర్‌కు టీడీపీ నేతలు వినతి పత్రం అందచేశారు. సచివాలయాలను అద్దె భవనాల్లో నిర్వహించడం వలన నగర పాలక సంస్థ సాధారణ నిధులకు చిల్లు పడుతోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆ యా సచివాలయాలను ప్రభుత్వ భవనాల్లో నిర్వహిస్తే నగర పాలక సంస్థ సాధారణ నిధులకు చిల్లు పడకుండా ఉంటుందన్నారు. పార్టీ నాయకులు ఐవీపీ రాజు, కనకల మురళి, కందిసాయి జగ్గారావు, బెవర భరత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎం.ఎస్.ఎం.ఈ.పై మంత్రి కొండపల్లి సమీక్ష...!.




విజయనగరం, జులై 15 ప్రభాతవార్త ప్రతినిధి

ఏపీ ఎం.ఎస్.ఎం.ఈ.కార్పొరేషన్ లక్ష్యాలు, పథకాలు, వాటి అమలు తీరు తెన్నులపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమీక్ష నిర్వహించారు. భవిష్యత్తు ప్రగతి, చేపట్టాల్సిన చర య్యల గురించి ఆయన సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.

# తిలక్ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు చేయూత...!.



## విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు

విజయనగరం, జులై 15 ప్రభాతవార్త ప్రతినిధి

స్వాతంత్ర్య సమరయోధులు, పార్లమెంటు మాజీ సభ్యులు స్వర్యీగ కే.ఎస్.తిలక్ 104వ జయంతి కార్యక్రమంలో విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిలక్ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించడం ముదావహమన్నారు.ఆమె పలువురు పేద విద్యార్థినీ విద్యార్థులకు ఆర్థిక సాయం అందచేశారు.

# మహిళలు పని ప్రదేశంలో లైంగిక వేదింపులపై ప్రత్యేక కమిటీ

గరివిడి, జులై 15 ప్రభాతవార్త :



పనిప్రదేశంలో మహిళలపై లైంగిక వేదింపులు నివారణ చర్యలకి సంబంధించి ప్రత్యేక ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీ ఏర్పాటుపై ప్రత్యేక సమావేశం సోమవారం గరివిడిలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఒ గవర మధుసూధనరావు, సిడిపిఒ ఆరుద్ర నేతృత్వంలో జరిగిన సమావేశంలో పలు సూచనలు చేశారు. పని ప్రదేశంలో మహిళలకి ఎటువంటి వేదింపులు జరిగిన కమటీ చర్యలు చేపడుతుందని అధికారులు పేర్కొన్నారు. ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీ అధ్యక్షుడుగా తహశీల్దార్, కన్వీనర్‌గా ఎంపిడిఒ, సభ్యులుగా సిడిపిఒ, వెలుగు ఏపిఎం ఇతర సభ్యులు ఉంటారు. సమావేశంలో అధికారులు మహిళలకి పని ప్రదేశంలో లైంగిక వేదింపులకి సంబందించి పలు అంశాలు వివరించారు. పని ప్రదేశంలో లైంగిక వేదింపులు నివారణ చట్టం 2013 ఉందని చట్ట వ్యతిరేకమైన చర్యలకి పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలి

రామభద్రపురం, జులై 15 ప్రభాతవార్త :




పసికందుపై అత్యాచారం చేసిన మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె.పుణ్యవతి అన్నారు. స్థానిక గాంధీ బొమ్మ జంక్షన్ వద్ద పెద్దఎత్తున ఐద్వా, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ఆధ్వర్యంలో మానవహారం చేశారు. ఈ సందర్భంగా పుణ్యవతి మాట్లాడుతూ డిల్లీ నుంచి గల్లి వరకు చిన్న పెద్ద అని తేడా లేకుండా మహిళలపై అనేక రకాలుగా దాడులు పెరిగిపోతున్నాయన్నారు. పట్టణ కేంద్రాల్లో మహిళలపై అధికంగా దాడులు జరుగుతున్నాయన్నారు. పట్టణ ప్రాంతాల్లో కాకుండా పల్లె ప్రాంతాల్లో కూడా మానవమృగాలు రెచ్చిపోతున్నారన్నారు. పసికందుపై అత్యాచారం చేసిన మానవ మృగాన్ని ఫోక్స్ నిర్భయ చట్టాల కింద కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బలస శ్రీను, అంగన్వాడీ నాయకులు సత్యవతి, రాధ, పందు లక్ష్మి, రమణి తదితరులు పాల్గొన్నారు.

# మా భూములను ఆన్‌లైన్‌లో చేర్పించాలి

దత్తిరాజేరు, జులై 15 ప్రభాతవార్త :



మండలంలోని కె. కృష్ణాపురం గ్రామం కోరప రెవెన్యూలో సుమారు 150 ఎకరాలు భూమిని రైతులు సాగు చేస్తున్నారు. రైతులు పేరున ఆ భూములను భూరికార్డుల్లో చేర్పించాలని గ్రామ రైతులు తహశీల్దార్ సుదర్శన్‌కు సోమవారం కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మా పేరు మీద భూములు ఆన్‌లైన్‌లో లేకపోవడంతో ప్రభుత్వం నుంచి మాకు ఎటువంటి ఎరువులు విత్తనాలు పంట నష్టపరిహారం బ్యాంకు లోన్‌లు వంటి లబ్ధి చేకూరడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా అవసర నిమిత్తం భూమి అమ్మాలన్నా కోనాలన్న ఆన్‌లైన్‌లో లేకపోవడం ఎవరు ముందుకు రావడం లేదన్నారు. గ్రామంలో భూ తగాదాలు గ్రామ తగాదాలు లేవన్నారు. మా ఊరు కోరవ పేరు మీద ఉన్న భూములను రైతులు పేరున మార్చి ఎవరి పేరు మీద ఉన్న భూమిని వారి పేరు మీద ఆన్‌లైన్ చేసి మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గమ్మ, రామకృష్ణ రైతులు పాల్గొన్నారు.

# నిజాలు తేలితే చర్యలు తీసుకుంటాం : పిడి ఎం.ఎస్.రాణి

సాలూరు, జులై 15 ప్రభాతవార్త :



సాలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టులో అంగన్వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న బలగ రాధపై ఈ మధ్యన వివిధ పత్రికలలో వచ్చిన ఆరోపణలపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని పిడిఎంఎస్ రాణి అన్నారు. సోమవారం సమగ్ర శిశు అభివృద్ధి సేవ పథకం కార్యాలయంలో పిడి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ రాధ ప్రతి నెల అంగన్వాడీ వర్కర్ల దగ్గర డబ్బులు వసూలు చేస్తుందని, అలగే అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి ఏటిఎం కార్డులు తన దగ్గర ఉంచుకుని వేదిస్తుందని ఇలా పలు అంశాలపై ఆరోపణలు ఉన్నాయన్నారు. వచ్చిన ఆరోపణలపై ప్రతి ఒక్క అంగన్వాడీ వర్కర్‌ను పిలిచి రాతపూర్వకంగా విచారణ చేస్తామని చెప్పారు. అలాగే ఆ నివేదికను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని, నిజమని తెలితే తక్షణమే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిడిపిఒ సత్యవతి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవో జనార్ధనరావుకు ఘన సత్కారం



గజపతినగరం, జులై 15 ప్రభాతవార్త :

పురిటిపెంట గ్రామ కార్యదర్శిగా పనిచేసి పదోన్నతిపై బొబ్బిలి మండలం వెళుతున్న జనార్ధనరావుకు పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఘన సత్కారంతో వీడ్కోలు పలికారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సత్కార కార్యక్రమంలో జనార్ధనరావును సర్పంచ్ విజయలక్ష్మి, ఉప సర్పంచ్ మండల సురేష్ ఆద్వర్యంలో పంచాయతీ సిబ్బంది పలువురు ప్రజాప్రతినిధులు పూలమాలలు, దుశ్శాలులతో ఘనంగా సత్కరించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ జనార్ధనరావు సుదీర్ఘకాలం గజపతినగరం, పురిటిపెంట, పంచాయతీలలో పని చేసి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, ఉప సర్పంచ్ మండల సురేష్, మాజీ సర్పంచ్ మంత్రి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇండోర్ స్టేడియంను ప్రారంభించిన ఎమ్మెల్యే

శృంగవరపుకోట, జులై 15 ప్రభాతవార్త :



ఎస్.కోట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇండోర్ స్టేడియంను ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ విద్యతో పాటు క్రీడలు పట్ల కూఆ ఆసక్తి కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపిపి నానిగిరి రమణాజీ, నాయకులు ఇందుకూరి శ్రీనురాజు, పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయి సిద్దార్థ కళాశాలలో విజయవంతంగా రక్తదానం శిబిరం




గజపతినగరం, జులై 15 ప్రభాతవార్త :

స్థానిక సాయిసిద్దార్థ విద్యా సంస్థలు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ప్రతియేటా రక్తదాన శిబిరం సాయిసిద్దార్థ విద్యా సంస్థలు యాజమాన్యం నిర్వహిస్తూ వస్తుంది. ఇందులో భాగంగా సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది. 32 మంది రక్తదాతలు తమ రక్తాన్ని దానం చేశారు. ఈ విద్యాసంస్థల కరస్పాండెంట్ శీరంరెడ్డి చంద్రశేఖర్ 45వ సారి రక్తదానం చేయడం విశేషం. గజపతినగరం ఏరియా ఆసుపత్రి రక్త నిల్వల కేంద్రం ఇన్‌చార్జి డాక్టర్ బి.మైత్రేయి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది రక్తపూతలను సేకరించారు. ఈ కార్యక్రమం కరస్పాండెంట్ ఎస్.చంద్రశేఖర్, కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జగన్నాథుని రథోత్సవం



మక్కువ, జులై 15 ప్రభాతవార్త :


మండలంలోని సీబిలి ్ల, పెద్దవలస గ్రామంలో జగన్నాథుని రథోత్సవం వైభవంగా నిర్వహించారు. జగన్నాథుని రథాన్ని ఊరేగింపుగా తీసుకుని వచ్చి మీ్మ జగన్నాథుని విగ్రహాలను గుడిలో పెట్టి ఊరేగింపుని పూర్తి చేశారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో చుట్టు పక్క గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు జగన్నాథస్వామిని దర్శించుకుని మొక్కులు చెలి ్లంచుకున్నారు. జగన్నాథుని రథోత్సవంలో మక్కువ మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మావుడి రంగునాయుడు స్వామిని దర్శించుకున్నారు. ఈ రథోత్సవంలో గ్రామ యువత తేలు కోటేశ్వరరావు, పూడి శ్రీనివాసరావు, దేవాదాయ శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బలభద్రుడి జగన్నాథ రథయాత్ర

బలిజిపేట, జులై 15 ప్రభాతవార్త :



మండలంలోని బలభద్రుడి జగన్నాథ రథయాత్ర శోభాయమానంగా జరిగింది. ఇందులో భాగంగా జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు కలిసి పులిహోర, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అందులో ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్.ఐ వి.పాపారావు చేతుల మీదుగా ఈ కార యక్రమాన్ని ప్రారంభించడం భక్తులకు ప్రసాదం సమర్పించారు. ప్రతి సంవత్సరం మండల కేంద్రంలో జగన్నాథస్వామి యాత్రను మారుదశి రోజున యేటా వస్తున్న సంప్రదాయ ప్రకారంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జగన్నాథడు బలభద్రుడు రుక్మిణి ఈ పూజలు భక్తులంరదూ ఉదయాన్నే క్యూలో ఉండి దర్శించుకుని ఈ రథయాత్రను తిలకించి మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జనసేన పార్టీ కార్యనిర్వహన కార్యదర్శి బాబు, పాలూరు రామారావు, కుమార్ మాస్టార్, సోమినాయుడు, వెంకటనాయుడు, జయరాం, అభిమానులు అందరూ పాల్గొన్నారు.



# పాల సొసైటీ అధ్యక్షులుగా ఈశ్వరరావు ఎన్నిక

వేపాడ, జులై 15 ప్రభాతవార్త :

మండలంలోని బల్లంకి గ్రామ పాల ఉత్పత్తిదారుల సంస్థ అద్యక్షులుగా దేగల ఈశ్వరరావు ఎన్నికయ్యారు. బల్లంకి పాల సొసైటీకి నాలుగేళ్ళగా అధ్యక్ష ఎన్నికలు జరగలేదు. ఈ నేపథ్యంలో ఇరు వర్గాల వారు ఏకాభిప్రాయానికి రావడంతో పాల సంఘ అధ్యక్ష ఎన్నికల సోమవారం ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా ఎంతో ఉత్కంఠ భరితంగా సాగింది. ఈ సొసైటీ 149 మంది సభ్యులు ఉండగా దేగల ఈశ్వరరావుకు 77 మంది మద్దతు పలుకుగా బొడ్డు శ్రీనుకు 71 మంది మద్దతు పలికారు. ఒక అభ్యర్థి ఓటు వేయటానికి రాలేదు. దీంతో ప్రత్యర్థి కంటే ఆరుగు పాల ఉత్పత్తిదారులు మద్దతు అధికంగా రావడంతో దేగల ఈశ్వరరావు, పాల సంఘం అధ్యక్ష పదవిని కైవసం చేసుకున్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

# జనసేన సభ్యత్వాన్ని నమోదు చేయండి

బొబ్బిలి:జులై:15 ప్రభాతవార్త;

జనసేనలో సభ్యత్యంతీసుకొండి పార్టీని బలోపేతం చేయండి అని బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌చార్జి గిరడ అప్పలస్వామి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. జనసేన రాష్ట్ర పార్టీఆదేశాలతో జనసే క్రియాశీలక సభ్యత్యం నమోదు చేయాలన్న ఆదేశంతో ఈనెల 18నుంచి28వరకు కార్యక్రమం ప్రారంభిస్తామని కాపునాయకులు, వీర మహిలలు, మన బొబ్బిలి నియోజకవర్గ పరిదిలో వారు సబ్యత్య నమోదు చేసుకొంటారని అన్నారు. ఈకార్యక్రమను ప్రతీ ఒక్క జనసైనికులు ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రెస్కో ఉద్యోగికి ఆర్థిక చేయూతను అందించిన ఎమ్మెల్యే

గరివిడి, జులై 15 ప్రభాతవార్త :



మండలంలోని కోనూరులో విధులు నిర్వహిస్తున్న రామలింగాపురానికి చెందిన చీపురుపల్లి ఆర్‌ఈసిఎస్ ఉద్యోగి గడపర్తి రాజుకి చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు ఇరవై ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు. రెస్కో సంస్థ ద్వారా మంజూరైన పైకాన్ని కళా బాదితుని కుటుంబానికి అందించారు. గడపర్తి రాజు రెస్కో సంస్థలో ఎనర్జీ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. విధులు నిర్వహణలో భాగంగా విద్యుత్ స్తంభం ఎక్కి కిందికి జారి పడిన ప్రమాదంలో రెండు కాళ్ళు విరిగి మంచాన పడ్డారు. కోనూరు మాజీ సర్పంచ్, టీడీపీ జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షుడు వెంపడాపు రమణమూర్తి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళగా కళా వెంకటరావు స్పందించి రెస్కో సంస్థ ద్వారా పాతిక వేలు మంజూరు చేయించారు. బాధిత కుటుంబం ఎమ్మెల్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రెస్కో ఉద్యోగి రాధాకృష్ణరాజు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు

# మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు

లక్కవరపుకోట, జులై 15 ప్రభాతవార్త :



సమాజంలో ప్రభుత్వ ప్రైవేటు ప్రదేశాలలో కార్యాలయంలో పని చేసే మహిళలు అలాగే ఆడపిల్లలపై ఎవరైనా లైంగిక వేదింపులు అఘాయిత్యాలకు పాల్పడితే ప్రస్తుతం మారిన చట్టాలు ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎల .కోట మండల తహశీల్దార్ ప్రసాదరావు సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళలపై లైంగిక దాడులపై వంద రోజులు అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ 1800కి ముందు ఉన్న చట్టాలను సవరించి మహిళల రక్షణ భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా తెచ్చిన చట్టాల ప్రకారం ఎవరైనా మహిళలు పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన శిక్షలు అనుభవించాల్సి ఉంటుందన్నారు. అనాదిగా మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని చిన్నపిల్లలు జీవితాలను కామాంధులు చిదిమేస్తున్నారని ఈ దోరణి మరాలని మహిళలు కూడా మనుషులే మనతో వారికి స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందని మహిళలు లేకుండా ఈ సృష్టే ఉండదని ప్రతి ఒక్కరూ ఈ విషయం గుర్తించి వారికి రక్షణగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడిఒ జ్ఞానేశ్వరరావు, ఎంఇఒ కూర్మారావు అన్ని శాఖాధికారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలి...!.

విజయనగరం, జులై 15 ప్రభాతవార్త ప్రతినిధి :



రామభద్రపురంలో అత్యాచారానికి గురైన పసికందు కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని కోరుతూ ఎస్.టి కమిషన్ తరపున ప్రభుత్వానికి సిఫారసు చేయనున్నట్లు రాష్ట్ర ఎస్.టి కమిషన్ చైర్మన్ డాక్టర్ డి.వి.జి శంకరరావు తెలిపారు. రామభద్రపురంలో అత్యాచారానికి గురై స్థానిక ఘోషాసుపత్రిలో చికిత్స పొందుతున్న పసికందు కుటుంబాన్ని పరామర్శించే నిమిత్తం రాష్ట్ర ఎస్.టి కమిషన్ చైర్మన్ డాక్టర్ డి.వి.జి శంకరరావు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సోమవారం ఆసుపత్రిని సందర్శించి పసికందు ఆరోగ య్య పరిస్థితిని తెలుసుకున్నారు. పాప ఆరోగ ం బాగుందని, ఈరోజు డిశ్చార్జ్ చేస్తున్నామని వైద్యులు తెలిపారు. అనంతరం ఇరువురూవిలేకర్లతో మాట్లాడుతూ పసికందుపై జరిగిన అమానుష సంఘటనపై సభ్య సమాజం సిగ్గుపడుతోందని, నేరస్తుడిని వెంటనే పట్టుకున్నప్పటికీ శిక్షలు కఠినంగా ఉండాలని, అప్పుడే ఇలాంటి చర్యలకు పాల్పడిన వారికి భయం కలుగుతుందని అన్నారు. ఇటువంటి కేసుల విషయంలో సత్వర తీర్పులు, సత్వర శిక్షలు అమలు చేసేలా పోలీసులు, న్యాయస్థానాలు సహకరించాలని కోరారు.

# అధికారులు పాదర్శకతతో పని చేయాలి : ఎమ్మెల్యే

గరుగుబిల్లి, జులై 15 ప్రభాతవార్త :




కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు వద్దకు చేర్చే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దిశ నిర్దేశం చేశారు. అదేవిధంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో మండలానికి సంబందించి వరి విత్తనాలు ఎంత మేర పంపిణీ చేశారు ప్రస్తుతం ఎరువులు ఎంత మేర తెప్పించారో వివరాలు తెలియజేయాలని మండల వ్యవసాయ అధికారిణి రరేగిడి విజయభారతికి ఎమ్మెల్యే అడిగారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎరువులు, అబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. సమీక్ష సమావేశంలో మండల విద్యాశాఖాధికారులు ప్రగతిని ఎమ్మెల్యేకి వివరించారు. అదేవిధంగా శివ్వాం పంచాయతీ పరిధిలోని సీమవానివలస, దత్తివలస, కారివలస గ్రామాల్లో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనాలు పూర్తిస్థాయిలో మరమ్మలు గురయ్యాయని వర్షాలు కురిసిన సమయంలో తరగతులు విద్యార్థులకు తరగతులు నిర్వహించలేని పరిస్థితులు ఉన్నాయని నాగూరు ఎంపిటిసి సభ్యుడు ద్వారపురెడ్డి సత్యనారాయణ, పాటు, ఎండిఒ నాగభూషణరావు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో సమావేశంలో ఎంపిడిఒ పైల సూర్యనారాయణ, మండల తహశీల్దార్ కె.జయ, విద్యుత్‌శాఖ ఏఈ బొంతాడ శంకరరావు, ఎంపిటిసి సభ్యుడు ద్వారపురెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మా సమస్యలను పరిష్కరించండి : ఎమ్మెల్యేకు కళాసీల వినతి

చీపురుపల్లి, జులై 15 ప్రభాతవార్త :



తమ సమస్యలను పరిష్కరించి తమ జీవితాలను కుటుంబాలను ఆదుకోవాలని చీపురుపల్లి ఎఫ్‌సిఐ గొడౌన్ నందు పని చేస్తున్న కళాషీలు చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావును ఎఫ్‌సిఐ గొడౌన్ కళాసీలు కలిసి తమ సమస్యలను పరిష్కరించాలంటూ పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. జి.అగ్రహారం, మంగపల్లిపేట గ్రామం ఎఫ్‌సిఐ గొడౌన్ కళాసీలు దీర్ఘకాలిక సమస్యలను చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు దృష్టికి తెచ్చారు. టీడీపీ పార్టీ అద్యక్షుడు కామునాయుడు నేతృత్వంలో కళాసీల సమస్యలపై ఎమ్మెల్యేకి వివరిస్తూ తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ గవిడి నాగరాజు, మాజీ టౌన్ ప్రెసిడెంట్ రౌతు నారాయణరావు, వెంపడాపు లక్ష్మణ పాల్గొన్నారు

పంజాబ్ నేషనల్ బ్యాంక్
punjab national bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
సర్కిల్ శాస్త్రా సెంటర్, డి నెం.9-1-45/2/9/1, 8వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత(లు): మెస్సర్స్ శ్యామ్ ఇండస్ట్రీస్ పార్టనర్లు: శ్రీ కె. శ్యామ్ గణేష్ మరియు కె హేమ శాంతి లక్ష్మి మరియు హామీదారు: కె. కోటేశ్వరరావు** వారిని నోటీసులో ఉదహరించబడిన (1). క్యాష్ క్రెడిట్ అకౌంట్ నెం. 10564011000543 క్రింద రూ. 39,97,001.00, (2) టర్మ్‌లోన్ అకౌంట్ నెం. 10567011000346 క్రింద రూ. 11,05,480.00, (3) టర్మ్‌లోన్ అకౌంట్ నెం. 10567011000445 క్రింద రూ. 11,59,001.00, (4) టర్మ్‌లోన్ అకౌంట్ నెం. 105610IL00000068 క్రింద రూ. 11,02,111.00, (5) టర్మ్‌లోన్ అకౌంట్ నెం. 105610IL00000022 క్రింద రూ. 5,12,386.00 చెల్లించవలసిన బకాయి తేది. 09.05.2024 నాటికి **మొత్తం రూ. 78,75,979.00 (అక్షరాల డబ్బై ఎనిమిది లక్షల డబ్బై ఐదు వేల తొమ్మిది వందల డబ్బై తొమ్మిది రూపాయలు)** (ప్రిన్సిపల్+వడ్డీ) + తేది. 01.05.2024 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీతో కలుపుకొని మొత్తమును నోటీసు తేది / నోటీసు అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **09.05.2024 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది** (తేది. 01.05.2024న నిరర్థక ఖాతాగా పరిగణించబడింది).

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **10-07-2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి/ఆస్తుల విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారికి తేది. 09.05.2024 నాటికి చెల్లించవలసిన బకాయి (ప్రిన్సిపల్ + వడ్డీ) అకౌంట్ నెంలు.10564011000543, 10567011000346, 10567011000445, 105610IL00000068, 105610IL00000022 క్రింద **మొత్తం రూ. 78,75,979.00 (అక్షరాల డబ్బై ఎనిమిది లక్షల డబ్బై ఐదు వేల తొమ్మిది వందల డబ్బై తొమ్మిది రూపాయలు)** + తేది. 01.05.2024 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీ కలుపుకొని మొత్తమునకు లోబడివుంటాయి.

సబ్ సెక్షన్ (8), సెక్షన్ 13 చట్ట ప్రకారము ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**తనఖాపెట్టిన ఆస్తి వివరములు:**

**మెస్సర్స్ కె కె ఇంజనీరింగ్ ప్రొప్రయిటర్ కాంద్రేగుల కోటేశ్వరరావు పేరునగల ఆస్తి:** విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, గొల్లపల్లి గ్రామం, సర్వే నెం. 21 భాగం, ప్లాట్ నెం. 77 & 78, బొబ్బిలి ఎపిఐఐసి గ్రోత్ సెంటర్ నందు 3167.46 చ॥గ॥ విస్తీర్ణం గల ఫ్యాక్టరీ భూమి మరియు బిల్డింగ్. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 99 & 100, **దక్షిణం:** ప్లాట్ నెం. 76, **పడమర:** 24 మీ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 79.

**తేది: 10.07.2024**
ప్రదేశం: విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

## పట్టాను రద్దు చేసి ఆస్థలాన్ని గ్రామ సామాజిక అవసరాల కొరకు కేటాయించాలి



రణస్థలం, జూలై 15ప్రభాతవార్త

మండలంలోని కృష్ణాపురం గ్రామంలో గ్రామ సామాజిక అవసరాల కొరకు నియోగించుకోవాలని ఆలోచనతో గ్రామ మద్యలో గల స్థలాన్ని చాలా ఏళ్లుగా ఎవరూ అన్యాక్రాంత చేయకుండా కాపాడుకుంటున్నప్పటికీ గత వైసీపీ ప్రభుత్వ పాలకుల ప్రొద్బలంతో ఎటువంటి అర్హతలు లేని మా గ్రామానికి చెందిన గొర్లె సూరమ్మ పేరున అధికారులు డికె పట్టాను మంజూరు చేశారని సోమవారం ప్రజా పిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు కృష్ణాపురం గ్రామస్తులు పిర్యాదు చేశారు.గ్రామం మద్యలో ఉన్న ఈ స్థలం గ్రామ సామాజిక అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామస్తులందరం నిర్ణయించున్నప్పటికీ గత వైసీపీ పాలకుల ఒత్తిడికి రెవెన్యూ అధికారులు తలొగ్గి ఆస్థలంలో 50సెంట్లు భూమికి డికె పట్టా మంజూరు చేశారని పిర్యాదులో పెర్నొన్నారు. ఈ పట్టాను రద్దు చేసి ఆస్థలాన్ని కృష్ణాపురం గ్రామ సామాజిక అవసరాల కొరకు కేటాయించాలని వారు కోరారు.

## వనరులను వినియోగించుకోవాలి

### పనులు సకాలంలో పూర్తిచేయాలి :జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

సీతంపేట,జూలై 1 ప్రభాతవార్త




స్థానిక వనరులను వినియోగించుకోని పనులు సకాలంలో పూర్తిచేయాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ సూచించారు.సోమవారం సీతంపేట ఏజెన్సీ లో పర్యటించిన కలెక్టర్ స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కారం వేధిక నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పలు సమ స్యలు పరిష్కారం కోరుతు పెద్దఎత్తున వినతులు వచ్చాయి.ఈ సందర్భంగా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లా డుతు కమ్యూనిటీ ఆధారిత అవసరాల పై ఎక్కువ అర్జీలు వస్తున్నాయన్నారు.ఫిర్యాదుల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేయాలని జిల్లా స్థాయి అధికారులకు కలెక్టర్ సూచించారు.గ్రామస్థాయి వనరులు,ప్రజల సేవలను వినియోగించుకోని తద్వారా పనులు త్వరగా కార్యరూపం దాల్చుతాయని పేర్కొన్నారు.గ్రీవెన్స్ వద్ద సదరం కౌంటర్‌ను ఏర్పాటుచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.టెట్,డిఎడ్,బిఎడ్ అభ్యర్థులకు కోచింగ్ ఇచ్చేందుకు ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులను గుర్తించి శిక్షణ ఇవ్వవొచ్చునన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు భోదించే పాఠ్యంశాల్లో హ్యాండ్‌వాష్‌ను భాగం చేయాలన్నారు.వారపు సంతల వద్ద విశ్రాంతి స్థలాలు,విద్యుత్ దీపాలు,తాగునీరు వంటి కనీస అవసరాలను ఏర్పాటుచేయాలన్నారు. దీని పై డిప్యూటి డిఇఓ క్షత్రస్థాయిలో పరిశీలించి నివేధిక తమకు అందజేయాలన్నారు.పాఠశాలల్లో పనితీరు ఆధారిత సూచిక ఉండాలని,పిల్లల్లో పౌష్టికాహారలోపం,బరువు తక్కువగా ఉన్న పిల్లల పై సంబంధిత ఐసిడిఎస్ సిబ్బంది ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు.

**వినతులుః**

సామరెల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల మంజూరుచేయాలని ఎం ఉమామహేశ్వరరావు,గ్రామస్థులు కలెక్టర్ శ్యాంప్రసాద్‌ను కోరారు.సీతంపేట ఐటిఐలో చదువుకునేందుకు అవకాశం కల్పించాలని భామిని మండలం బురుజోల గ్రామానికి చెందిన కె రాజ్‌కుమార్ కోరారు.సీతంపేట గ్రామంలోని శిధిలావస్థలో ఉన్న రక్షిత మంచినీటి పథకం స్థానంలో మరో నూతన రక్షిత మంచినీటి పథకం నిర్మించాలని స్థానిక సర్పంచ్ కళావతి కలెక్టర్,ఐటిడిఎ ఇన్‌చార్జ్ పీవో విష్ణుచరణ్‌ను కోరారు.పెదరామ పంచాయతీ పరిధిలోని కోపువలస గ్రామంలో కమ్యూనిటీహాల్ మంజూరుచేయాలని గ్రామస్థులు ఎస్ సుందర్,నాగేశ్వరరావులు కోరారు.ఇలా అనేక సమస్యలు పరిష్కారం కోరుతు కలెక్టర్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కారం వేధికకు 142వినతులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో పాలకొండ ఆర్డీఓ వెంకటరమణ,డిఎల్‌పీవో బి సత్యన్నారాయణ,జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు,జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్ క్రిష్ణ,ద్వుమా పీడి రామచంద్రరావు,జిల్లా ప్రణాళికాధికారి పి వీరరాజు,జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్‌పాల్,డిఆర్‌డిఏ పీడి వై సత్యంనాయుడు,డిఇఓ పగడాలమ్మ,జిల్లా పంచాయతీ ఇంజనీరింగ్ అధికారి ఎంవిఆర్ క్రిష్ణాజీ,ఏపీవో చినబాబు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జనసేన ఎమ్మెల్యేకు సన్మానం..

సీతంపేట,జూలై 15 ప్రభాతవార్త



పాలకొండ నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణను పార్టీ అధినేత,డిప్యూటి సిఎం కె పవన్‌కళ్యాణ్ సనా ్మనించారు. సోమ వారం విజయవాడలోని మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ తరుపున ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన ఎమ్మెల్యేలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జయక్రిష్ణను పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ దుశ్శాలువా కప్పి జ్ఞాపికతో సన్మానించారు. ప్రజలు మన పై పెట్టుకున్న నమ్మకాన్ని వొమ్ముచేయకుండా ప్రజల కోసం పనిచేయాలని జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఎమ్మెల్యేకు సూచించారు.

## మెరుగైన సేవలందించండి : కలెక్టర్ శ్యాంప్రసాద్

సీతంపేట,జూలై 15 ప్రభాతవార్త



వైద్యుల పై ఎంతో నమ్మకంతో సుదూర ప్రాంతాల నుండి గిరిజనులు,ప్రజలు ఆసుపత్రికి వస్తారని,వారికి మరింత మెరుగైన వైద్యసేవలం దించి ఆదుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ వైద్యసిబ ్బందికి సూచించారు. సోమవారం సీతంపేట ఏజెన్సీ ప్రాంతంలో పర ్యటించిన జిల్లా కలెక్టర్ స్థానిక ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఆసుపత్రిలోని ప్రతీ వార్డుకు వెళ్లి రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరాతీసారు.ఆసుపత్రి రికార్డులు, మందులు,వైద్యసిబ్బంది సమయపాలన వంటి అంశాల పై సిబ్బందిని అడిగితెలుసు కున్నారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలో జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉంటుందని,జ్వరాల అదుపుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ శ్రీనివాసరావును ఆదేశించారు. రేయింబవళ్లు తేడా లేకుండా రోగులకు సేవలందించాలన్నారు.ఈ పరిశీలనలో కలెక్టర్‌తో పాటు ఐటిడిఎ ఇన్‌చార్జ పీవో విష్ణుచరన్,ఆర్డీఓ వెంకటరమణ,ఏపీవో చినబాబులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



శ్రీకాకుళం, జూలై 15 ప్రభాతవార్త

శ్రీకాకుళంలోని శ్రీ ఫంక్షన్ హాల్‌లో 1986-87 పూర్వ విద్యార్థులు అందరూ ఎంతో అప్యాయంగా కలిసి ఒకరితో ఒకరు కలిసి తమ పాత రోజులను గుర్తు చేసుకున్నారు. ముందుగా అందరూ పరిచయం చేసుకుని వారి కుటుంబ విషయాలు, ఏ ఊర్లలో సెటిల్ అయ్యారో, ఏ జాబులు చేస్తున్నారో ముందుగా పరిచయం చేసుకున్నారు. 1986-87 బ్యాచ్‌కు గుర్తుగా అందరూ కలిసి ఆనందంగా ఒక కేక్‌ను కట్ చేసారు. ఎక్కడెక్కడో సెటిల్ అయినవారు కూడా వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషం కలిగించిందని అందరూ తెలిపారు. కార్యక్రమంలో అందరూ యువకులుగా మారి కార్యక్రమం ప్రారంభం నుంచి చివరి వరకు డాన్సులు చేస్తూ చిందులు వేస్తూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా వాట్సాప్ గ్రూపు ద్వారా అందరి ఫోన్ నెంబర్లు సేకరించి గ్రూపుగా కలిపి ఇంతటి కార్యక్రమం చేసిన జి.వాసుదేవరావుకు, చందుకు, బ్యాచ్‌లో పిహెచ్‌డి పొందిన ఆదిత్య శాస్త్రికు సన్మానం జరిపి అభినందనలు తెలిపారు. అలాగే గ్రూపు సభ్యులు కష్టాలలో ఎవరైనా వుంటే వారికి ఒక ఫండ్ ఏర్పాటు చేసి వారికి ఇవాల్లనే ఉద్దేశ్యంతో రుద్ర కోటేశ్వరరావు రూ.50వేలు ఫండ్‌గా గొప్ప మనస్సుతో ప్రకటించారు. ఈ కార్యక్రమానికి గిడతూరి వెంకటేష్ ముఖ్య పాత్ర పోషించగా, లబ్బ శ్రీను, సాహు, రమేష్, చంటి, రుద్ర కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, పి.గోవింద్, దిలీప్ తదితర మిత్ర బృందం సహాయ సహకారాలు అందించారు.

## ద్రవ జీవామృతం తయారీ విధానం ఉపయోగాలు గురించి రైతులకు అవగాహన



కొత్తూరు, జూలై 15 ప్రభాతవార

కొత్తూరు మండలం గూనభద్ర గ్రామంలో స్థానిక ప్రకృతి వ్యవసాయ రైతు అంపిలి బుచ్చిబాబు మరియు మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో ద్రవ జీవామృతం యారీ విధానం ఉపయోగాలపై సోమవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు 100 లీటర్ల ద్రవజీవామృతం తయారు చేయడం జరిగింది. అలాగే ద్రవ జీవామృతం ఉపయోగాలు గురించి రైతులకు వివరించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలో జీవామృతం పాత్ర చాలా కీలకమైనదని రైతులకు తెలియజేశారు. ప్రతి ఒక్క రైతు జీవామృతాలు తయారు చేసి వివిధ పంటలపైన పిచికారి చేసి అధిక దిగుబడులు సాధించవచ్చని తెలియజేశారు. కనీసం పంట కాలంలో 4 నుంచి 5సార్లు పిచికారి చేయడం వలన రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఏపీసీఎన్ ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ రవి, ఐసిఆర్‌పిలు మొఖలింగం, బాలకృష్ణలతో పాటు ప్రకృతి వ్యవసాయ రైతులు దివాకర్, మోహనరావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డితాండ్ర వీఆర్వోపై 'మీ కోసం'లో ఫిర్యాదు

సంతబొమ్మాళి, జూలై 15 ప్రభాతవార్త



అక్రమాలకు పాల్పడుతూ రికార్డులు తారుమారు చేస్తున్న వడ్డితాండ్ర సచివాలయ విఆర్వో కామేశ్వరరావుపై చర్యలు తీసుకోవాలని వడ్డితాండ్ర పంచాయతీ కొత్తూతరు గ్రామానికి చెందిన సాహుకారి జోగారావు 'మీ కోసం'లో సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వడ్డితాండ్ర రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 6/7సిలో జోగారావుకు 13 సెంట్లు భూమి ఉండగా తొమ్మిది సెంట్లు మింగేసి నాలుగు సెంట్లు మాత్రమే చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ విషయంపై గతంలో స్పందనలో పలుమార్లు ఫిర్యాదు చేసినా పలితం లేదని, ఈసారైనా మీకోసం ద్వారా జిల్లా ఉన్నతాధికారులు సమస్య పరిష్కరించి న్యాయం చేయకపోతే నిరాహారదీక్ష, ఆత్మహత్యలే గతి అని ఫిర్యాదులో పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు 1-బి అడంగల్ ఇవ్వవల్సిందని తహశీల్దార్ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ వీఆర్వో కామేశ్వరరావుపై అధికారుల ఆదేశాలు బేఖాతర్ చేస్తూ సమస్య పరిష్కరించలేదని ఫిర్యాదు ద్వారా జోగారావు తెలిపారు. అంతేకాకుండా గతంలో స్పందనలో ఇస్తున్న ఫిర్యాదులు గడువు తేదీ ముగిసే సరికి కుటుంబ తగాదాలు అంటూ తప్పుడు నివేదికలు పంపిస్తున్నాడని ఆవేదన వ్యక ం చేశారు. ఇప్పటికైనా వీఆర్వోపై చర్యలు తీసుకుని 1-బి, అడంగల్, పాస్‌బుక్ మంజూరు చేసి తనకు న్యాయం చేయకపోతే మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడతానని ఫిర్యాదులు తెలిపారు.

## విద్యాభివృద్ధి పెంపొందించేందుకు కృషి : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, జూలై 15 ప్రభాతవార్త



విద్యాభివృద్ధి పెంపొందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం లక్ష్మీనగర్ పాఠశాలలో జరిగిన ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్‌షిప్ పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ విద్యారంగాన్ని మెరుగుపర్చడం లో భాగంగా జ్యోతిరావు పూలే పాఠశాలను ఏర్పాటు చేశామని అన్నారు. 2018లో రూ.22 కోట్లతో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంజూరు చేశారని గురు చేశారు. విద్యారంగంలోని టెక్నికల్, నాన్ టెక్నికల్ విద్యారంగాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కేజీ నుంచి పీజీ వరకు మహిళలందరికీ విద్యనందించుటకు ప్రభుత్వం కృషి చేసు ్తదన్నారు. అంతే కాకుండా గాజుల కొల్లివలసలో ఐటిఐ ఏర్పాట్లుకు సలహాలు జరుగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వంలో విద్యను నిర్లక్ష్యం చేశారని, నేడు విద్యారంగానికి పక్కా ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివని అన్నారు. అనంతరం ఇటీవల ట్రిపుల్ ఐటిలో సాధించిన విద్యార్థులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, వైస్‌చైర్మన్ కె.వి.రాజ్యలక్ష్మి, మండల నాయకుడు తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, సంపదరావు మురళీరావు, తమ్మినేని విద్యాసాగర్, కూన విజయ్, వీరగొట్టపు బాలమురళి, ఎంఈఓ జి.రాజేంద్రప్రసాద్, హెచ్‌ఎం బొడ్డేపల్లి రామకృష్ణ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటిన్‌లో మౌలిక వసతులు కల్పించాలి : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, జూలై 15 ప్రభాతవార్త



అన్నా క్యాంటీన్‌లో మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అధికారులకు ఆదేశించారు. సోమవారం రైతుబజార్ పక్కన ఉన్న పూర్వపు అన్న క్యాంటీన్ పరిశీలించారు. రాబోయే కొద్ది రోజుల్లో అన్నా క్యాంటీన్ ప్రభుత్వం ప్రారంభించడానికి సిద్ధంగా ఉందని దానికి అనుగుణంగా అన్నా క్యాంటీన్‌లో మౌలిక వసతులు కల్పించాలని ఏఈ అప్పలనాయుడుకు ఆదేశించారు. అన్నా క్యాంటీన్లు ఎక్కడ రాజీ పడకుండా సుమారు 13 లక్షల రూపాయలతో అంచనా వ్యయంతో అన్న క్యాంటీన్‌లో మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు చేపడున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. వీటిని తొందరగా పూరి చేయాలని అన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇచ్చిన హామీలన్నీ విడతలవారీగా పక్కా ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, విద్యాసాగర్, తమ్మినేని చంద్రశేఖర్, వీరగొట్టపు బాలమురళి, కూన ఆంజనేయులు, నూకరాజు, సంపదరావు మురళీరావు, కూన విజయ్, ఎన్ని శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రథయాత్ర

పాతపట్నం, జూలై 15 ప్రభాతవార్త



పాతపట్నంలో జగన్నాథస్వామి రథయాత్ర మారు దశమి సందర్భంగా సోమవారం నాడు యాత్ర ముగిసింది. దైవమైన శ్రీజగన్నాథస్వామి తతొమ్మిది రోజులుగా గుండిచా మందిరంలో విశ్రాంతి తీసుకుని లక్ష్మీ సమేతంగా యధాస్థానానికి చేరుకున్నారు. మందిరంలో ఆలయ పండితులు దశావతారములు అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు రథయాత్రలో పాల్గొన్నారు.

## వంశధార గంగమ్మకు జలహారతి



సంతబొమ్మాళి, జూలై 15 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలో పరవళ్లు తొక్కుతున్న వంశధార గంగమ్మకు సోమవారం తెలుగుదేశం నాయకులు జలహారతి ఇచ్చారు. పూర్తిగా జంగిల్‌తో నిండిపోయి సాగునీటికి అడ్డంకిగా మారిన వంశధార పిల్ల కాలువలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు పూడికలు తొలగించిన విషయం తెల్సిందే దీనితో సంతబొమ్మాళి 10ఎల్, 13ఎల్ కాలువలు జలకళతో నిండి ప్రవహిస్తుండడంతో స్థానిక నాయకులు పసుపు కుంకుమ, పూలుతో జలహారతి ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ తెలుగుదేశం అధ్యక్షులు చల్లా జగ్గారావు, మాజీ సర్పంచ్ కుశెట్టి కాంతారావు, అల్లు రమేష్, పప్పు కృష్ణారావు, తంగి రమణ, అప్పన్న, గోపి, లక్ష్మణ, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యంపై కేసు నమోదు

సీతంపేట, జూలై 15 ప్రభాతవార్త

ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో 17 ఏళ్ల బాలిక అదృశ్యం అయినట్లు 13వ తేదీ సాయంత్రం 7 గంటల సమయంలో తతన అక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీతంపేట ఎస్సై జగదీష్ నాయుడు కేసు నమోదు చేయగా, ఆ తర్వాత రోజు అనగా 14వ తేదీన అదృశ్యమైన అమ్మాయి సీతంపేట పోలీస్‌స్టేషన్‌కి వచ్చి తనపైన మిస్సింగ్ కేసు నమోదు విషయం తెలుసుకున్న తర్వాత ఎలా మిస్ అయ్యావని సీతంపేట ఎస్సై అడగ్గా హైదరాబాద్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలంలో గల గచ్చలవలస గ్రామానికి చెందిన ఎస్టీ ఎరుకల కులానికి చెందిన గొర్లె సింహాచలం అలియాస్ యేగేంద్ర అనే వ్యక్తి తనకు మోసం చేసి విశాఖపట్నంలో ఒక గదిలో పెట్టి పలు దఫాలుగా మానభంగం చేసి చేతులతో కొట్టి గాయపర్చినట్లు తెలియపర్చగా ఈ కేసును ఫోక్సోగా మార్చి పాలకొండ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ జివి.కృష్ణారావు దర్యాప్తును ప్రారంభించి ముద్దాయి కోసం గాలిస్తున్నారు.

శ్రీకాకుళం వార్త



## రైతుకు అండగా వ్యవసాయ శాఖ ఉండాలి

వీరఘట్టం, జూలై 15 ప్రభాతవార్త



రైతుకు అండగా వ్యవసాయశాఖ ఉండాలని, రైతే రాజుగా ఎదగాలని, అదే ప్రభుత్వ లక్ష్యమని తోటపల్లి ప్రాజెక్టు మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ అన్నారు. సోమవారం మండలంలోని రైతు సేవ కేంద్రంలో రైతులకు ఎరువులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు అవసరమైన ఎరువులు గాని క్రిమి సంహారక మందులు గాని పనిముట్లు గాని వారికి అందుబాటులో ఉంచాలని ఏ విధమైన కొరత రానీయకుండా చూడాలన్నారు. ఈ ప్రాంంలో ఎక్కువగా వ్యవసాయం పైనే ఆధారపడి ఉంటారని వారికి అనుకూలంగా మసులుకుని అండగా ఉండాలని ఆయన అన్నారు. రైతులకు ఎట్టి పరిస్థితుల్లోను అసౌకర్యం కల్పించవద్దని ఆయన అన్నారు. రైతులకు వ్యవసాయ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వారికి కావల్సిన సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. వ్యవసాయశాఖ సహాయకులు పి.కృష్ణవంశీ మాట్లాడుతూ రైఉ సేవ కేంద్రంలో 20 టన్నుల యూరియా, 20 టన్నుల డీఏపీ అందుబాటులో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ అరకు పార్లమెంటరీ కార్యదర్శి పొన్నాడ నాగేశ్వరరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పారిశర్ల వెంకటరమణ, టీడీపీ గ్రామ నాయకులు నల్లబారి శ్రీనివాసరావు, నిడగంటి చినరామ, గిడుమారు వరప్రసాద్, గేదెల గౌరునాయుడు, కడగల వెంకటనాయుడు, బురిడి సీతాలక్ష్మి, తమరాపు రాంబాబు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అవి నకిలీ విత్తనాలు కావు



వీరఘట్టం, జూలై 15 ప్రభాతవార్త

హిందూస్ కంపెనీకి చెందిన స్వీట్ గ్లోరీ స్వీట్ కార్న్‌లో నకిలీ విత్తనాలు కావని మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు లావణ్య సోమవారం విలేకర్లకు తెలిపారు. మండల కేంద్రంలోని జనతా రైతు డిపోలో జియ్యమ్మవలస మండలం పెదబుడ్డిడికి చెందిన గురాన శ్రీరామ్మూర్తి అనే రైతు జొన్న విత్తనాలు కొన్నానని అవి మొలకెత్తలేదని డిపో వద్ద ఆందోళన చేయగా ఆ విషయం తెలుసుకుని తాను డిపోను తనిఖీ చేశానన్నారు. లాట్ నెంబర్ 164 ఎఫ్ 1 రకానికి చెందిన 160 కిలోలలో 120 కేజీలు వరకు వీరఘట్టం రైతులకు విక్రయించడం జరిగిందని, తాను రైతుల నుంచి తెలుసుకుని ఈ విషయం నిజమో కాదో తెలుసుకునేందుకు వీలుగా కొంత మంది రైతుల పొలాలకు వెళ్లి స్వయంగా చూడడం జరిగిం దన్నారు. అయితే అక్కడ జొన ్న పంట బాగా మొలకెత్తడం తాను గమనించానని, విత్తనాలు బాగానే ఉన్నా యని, రైతులు కూడా ఇదే విషయాన్ని తనకు వివరించారని జియ్యమ్మవలస మండలం ఏఓకి కూడా తెలియజేశానని, విత్తనాలు కొన్న రైతు పొలంలోకి వెళ్లి చూడాలని తాను వివరించినట్లు తెలిపారు.

## వైభవంగా బకుడ



ఇచ్ఛాపురం, జూలై 15 ప్రభాతవార్త

ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం జగన్నాథస్వామి మారు రథయాత్ర వైభవంగా సాగింది. 9 రోజుల పాటు గుండిచా మందిరంలో వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చిన జగన్నాథస్వామి బలభద్ర, సుభద్ర సుదర్శన సమేత రథంపై తిరిగి శ్రీవారి సుదామంనకు చేరుకున్నారు. ఈ రథాయాత్ర పూజల్లో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎంపీపీ నర్తు చామంతి దంపతులు పూజలు నిర్వహించారు. పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలివాడ ప్రకాష్ పట్నాయక్, పిలక సంతురెడ్డి, పిట్ట మామయ్యరెడ్డి, సుగ్గు ప్రేమ్‌కుమార్, తదితరులు పూజల్లో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గుడికి చేరుకున్న శ్రీవారికి లక్ష్మీదేవి తలుపు తీయకపోవడంతో లక్ష్మీనారాయణల మధ్య మరోమారు సంవాద ఘట్టం ఆసక్తికరంగా సాగింది. అర్చకులు ఈ ఘట్టాన్ని రక్తి కట్టించారు. రత్తకన్నకు చెందిన చిడిపోతు బాలాజీ, మట్ట కూర్మయ్యలు నేస్తరికాలు చేపట్టారు.

## నాటుసారాతో పట్టుబడ్డ వ్యక్తి అరెస్టు



మక్కువ, జూలై 15 ప్రభాతవార్త :

మండలంలోని మార్కొండపుట్టి గ్రామంలో అలజంగి సూరిబాబు (38) అనే వ్యక్తి ఐదు లీటర్లు నాటుసారా అమ్ముతుండగా పట్టుబడినట ్లు ఎస్.ఐ నరసింహామూర్తి తెలిపారు. పట్టుబడ్డ వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని ఆయన తెలియజేశారు.

## ప్రజల బాగస్వామ్యంతోనే పారిశుద్ధ్య వారోత్సవాలు విజయవంతం

పార్వతీపురం, జూలై 15 ప్రభాతవార్త :




ప్రజల బాగస్వామ్యంతోనే పారిశుద్ధ్య వారోత్సవాలు విజయవంతం అవుతాయని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. జులై 16వ తేదీ నుంచి ఆగస్టు 2వ తేదీవరకు నిర్వహించనున్న పారిశుద్ధ్య వారోత్సవాలు కార్యక్రమం ఏర్పాట్లు సన్నద్ధతపై అధికారులతో సోమవారం కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ నుంచి వచ్చే నెల రెండవ తేదీ వరకు నిర్వహించనున్న పారిశుద్ధ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో పని చేయాలని, ప్రజలను బాగస్వామ్యం చేయాలని తెలిపారు. పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

## ప్రతి చేతికి పని సాకారం దిశగా

### పలాస సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే శిరీష కృషి : మంత్రి లోకేష్‌కు విజ్ఞాపన...

### సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్ -ఎమ్మెల్యే శిరీషకు స్పష్టమైన హామీ

శ్రీకాకుళం, జూలై 15 ప్రభాతవార్త

పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు స్పష్టమైన ప్రణాళికను రూపొందించుకున్నారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష. ప్రతి చేనుకు నీరు, ప్రతి చేతికి పని అనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే వంశధార నీటిని రైతులకు అందించారు. అయితే ప్రతి చేతికి పని కల్పించేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్య మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష విజయవాడలో సోమవారం కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన వద్ద ప్రస్తావించారు. పలాస ప్రాంతంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తీర ప్రాంతం అధికంగా ఉందని, ప్రస్తుత తరంలోని మత్స్యకార యువత అధికంగా ఉందని సీమెన్, మర్చంట్ నేవీ అంశాలపై శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఉద్దాన ప్రాంతంలో జీడి, కొబ్బరి అధికంగా సాగవుతుందని, అందుకు అనుగుణంగా చిన్నతరహా పరిశ్రమలు, కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసినట్టయితే ఈ ప్రాంతంలోని మహిళలు అదనపు ఆదాయం పొంది ఆర్థిక పరిపుష్టి సాధించే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రతి చేఇకి పని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ ఆమె ఆలోచనలను సావధానంగా విని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఆమెతో పాటు పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి ఉన్నారు.

## మరణించిన స్నేహితుడికి ఆర్థిక సహాయం అందించిన తోటి స్నేహితులు

రాజాం, జూలై 15 ప్రభాతవార్త

ఇటీవల కాలంలో ప్రమాదంలో మరణించిన బుడుమూరు గ్రామానికి చెందిన రేసు రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన తోటి స్నేహితులు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ 1997లో ఎచ్చెర్ల పోలీస్ క్వార్టర్స్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకున్నాము. మా బ్యాచ్‌లో చాలా మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి చాలా వరకు స్థిరపడ్డారు. ఇటీవల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఏర్పాటు చేయడం కూడా జరిగింది. మేమందరం కూడా ఒక తాటిపైకి వచ్చి మన బ్యాచ్‌లో ఎవరికి ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా తమ వంతుగా సహాయ పడదామని నిర్ణయించుకుని ప్రతి నెల ఎంతో కొంత నగదును పొదుపు రూపంలో భద్రపర్చి బ్యాచ్‌లో ఎవరికి కష్టం వచ్చినా ఆర్థిక రూపంలో సహాయం చేద్దామని నిర్ణయించుకున్నాం. మరణించిన రమేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో పుప్పిడి రవికుమార్, వంజినాయుడు, గుప్తా, సత్యం, పిన్నింటి పరమేశ్వరరావు, స్నేహితులు పాల్గొన్నారు.

16-7pg10.qxd:16-7pg10.qxd 1/1/02 5:57 AM Page 1



# మీరు రాకుంటే.. మేమూ రాలేం

## ఛాంపియన్ ట్రోఫీకి భారత్ నిరాకరిస్తే.. శ్రీలంక టి 20 వరల్డ్ కప్‌కు రానన్న పాక్



### భారత్‌కు స్పష్టం చేసిన పాకిస్థాన్

### ఈ ట్రోఫీకి టీమిండియా ఇక దూరమే

**ఢిల్లీ:** తమ దేశంలో జరగబోయే ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్ ట్రోఫీ-2025లో పాల్గొనేందుకు భారత్ నిరాకరించడంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిబిసి) తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ టోర్నీలో ఆడేందుకు భారత్ జట్టు పాకిస్థాన్‌కు రాకపోయినట్లయితే తాము కూడా అది పద్ధతిని అవలంబిస్తామన తెలిపింది. ఇందులో భాగంగా ప్రధానంగా భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇచ్చే టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో తాము అక్కడి వచ్చి ఆడబోమని హెచ్చరించింది. అంతేకాకుండా ఛాంపియన్ ట్రోఫీలో హైబ్రిడ్ మోడల్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడేందుకు తాము అంగీకరించబోమని స్పష్టం చేసింది. ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీకి సంబంధించిన టోర్నీ మొత్తం మ్యాచ్‌లన్నీ పాకిస్థాన్‌లోనే జరగాలని పాక్ క్రికెట్ బోర్డు పట్టుపడుతోంది. కాగా ఛాంపియన్ ట్రోఫీపై భారత్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డులను ఏ విధంగా సమన్వ యం చేసుకోవాలనేదానిపై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ మల్లగ ుల్లాలు పడుతున్నట్లు సమాచారం. ఇక ఈనెల 19వ తేదీ నుండి 22వ తేదీ వరకూ శ్రీలంక వేదికగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వార్షిక సమావేశం జరగనుంది. ఈ సమా వేశంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఛాంపియన్ ట్రోఫీ మ్యా చ్‌ల సమస్యకు ఒక పరిస్కారం దొరికే అవకాశం ఉంది. కాగా పాక్ క్రికెట్ బోర్డు ఐసీసీకి పంపిన ఛాంపియన్ ట్రోఫీ ముసాయిదా షెడ్యూల్ ప్రకారం భారత్, పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. వచ్చే ఏడాది జరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఈ రెండు జట్ల మధ్య 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇండో పాక్ మ్యాచ్‌కు జరిగే ఈ మ్యాచ్‌లన్నీ పాకిస్థాన్‌లోని లాహోర్, కరాచీ,రావల్పిండిలో జరుగుతాయి. ఈ మేరకు ఈ ట్రోఫీకి సంబంధించి పిసిబి ప్రణాళికను రూపొందించింది. ఇందులో లాహోర్‌లో 7మ్యాచ్‌లు, కరాచీలో 3 మ్యాచ్‌లు, రావల్పిండిలో 5 మ్యాచ్‌లు నిర్వహించేందుకు అందులో ప్రతిపాదించింది. ఈ ఇండో పాక్ మ్యాచ్‌లకు పాకిస్థాన్‌లోని లాహోర్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఓపెనింగ్‌తో పాటు, రెండు సెమీ ఫైనల్స్ మ్యాచ్‌లు కరాచీ, రావాల్పిండిలో జరుగుతాయి. ఫైనల్ మాత్రం లాహోర్‌లో నిర్వహించనుంది. ఇక పాకిస్థాన్ చివరిసారిగా 1996లో ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌నకు ఆతిథ్యమిచ్చింది. ఆ తర్వాత 2009 ఛాంపియన్స్ ట్రోఫీ, 2011 వరల్డ్ కప్ నిర్వహించే అవకాశం వచ్చింది. కానీ 2009లో లాహోర్‌లో శ్రీలంక ప్లేయర్లపై ఉగ్రదాడి జరగడం వల్ల భద్రతా కారణాల రీత్యా ఆ రెండు ఈవెంట్‌లను అక్కడి నుండి తరలించారు. చివరిసారిగా 2012-2013లో టీమ్ ఇండియా పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఆ సమయంలో పాకిస్థాన్ క్రికెట్ టీమ్ భారత్‌లో పర్యటించింది. కానీ ఆ తర్వాత నుండి ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా ఇరు దేశాల మధ్య సరిహద్దు, ఇతర సమస్యల కారణంగా ఇండో పాక్ జట్లు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడటం లేదు. ఐసీసీ ఈవెంట్‌లలో మాత్రమే తలపడుతున్నాయి. గత ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగాల్సిన ఆసియా కప్‌ను కూడా హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించారు. అప్పుడు కూడా టీమ్ ఇండియాను పాకిస్థాన్‌కు పంపేందుకు భారత్ ప్రభుత్వం నిరాకరించడంతో చివరకు హైబ్రిడ్ మోడల్‌లో ఆసియా కప్‌ను నిర్వహించారు. అయితే తాజాగా పాక్ హైబ్రిడ్ మోడల్‌ను వ్యతిరేకించడంతో ఇక భారత్ ఈ టర్నీకి దూరంగా ఉండే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.



## కోపా అమెరికా కప్ విజేత అర్జెంటీనా

**ఢిల్లీ:** కోపా అమెరికా ఫుట్ బాల్ టోర్నీ-2024 విజేతగా అర్జెంటీన నిలిచింది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం జరిగిన ఫైనల్లో కొలంబియాను 1-0 తేడాతో ఓడించిన అర్జెంటీనా, 16వ సారి కోపా అమెరికా కప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్ ఆఖరి వరకూ ఉత్కంఠ భరితంగా సాగింది. నిర్ణీత సమయంలో మ్యాచ్ ఫలితం తేలకపోవడంతో 30 నిముషాలు అదనపు సమయం కేటాయించారు. ఎక్స్‌ట్రా సమయం కూడా ముగుస్తుండడంతో ఈ మ్యాచ్ ఫెనాల్టీ షూట్ అవుట్‌కు దారి తీస్తుందని అందరూ భావించారు. సరిగ్గా ఇదే సమయంలో అర్జెంటీనా సబ్‌స్టిట్యూట్ స్ట్రైకర్ లౌటారో మార్టినెజ్ అద్భుతం చేశాడు. 112వ నిముషంలో గోల్ కొట్టిన మార్టినెజ్ తన జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. మిగిలిన 8 నిముషాల్లో కొలంబియా గోల్ సాధించలేకపోవడంతో అర్జెంటీనా టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. కాగా అర్జెంటీనా ఫుట్ బాల్ స్టార్, కెప్టెన్ లియోనెల్ మెస్సీకి ఇదే ఆఖరి కోపా అమెరికా కావడం గమనార్హం. దీంతో అతడికి తన సహచరులు అద్భుతమైన విజయంతో వీడ్కోలు పలికారు. ఈ మ్యాచ్‌లో గాయపడిన మెస్సీ మ్యాచ్ మధ్యలోనే మైదానాన్ని వీడాడు. అనంతరం కన్నీరు పెట్టుకున్నాడు.

## ఇంగ్లండ్, స్కాట్లాండ్ టూర్‌కు ఆసిస్ రెఢీ

### జట్టును ప్రకటించిన ఆస్ట్రేలియా



**ఢిల్లీ:** ఇంగ్లండ్, స్కాట్లాండ్‌తో పరిమితి ఓవర్ల సిరీస్‌లకు ఆస్ట్రేలియా సిద్ధమవుతోంది. ఇందుకలో భాగంగా ఈ రెండు దేశాలతో తలపడే జట్లను ఆస్ట్రేలియా ప్రకటించింది. ఈ మేరకు వీటికి సంబంధించి రెండు వేర్వేరు జట్లను క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. ఓవరాల్‌గా యునైటెడ్ కింగ్‌డమ్ టూర్‌కు కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ దూరమయ్యాడు. అతడికి సెలక్టర్లు విశ్రాంతి ఇచ్చారు. కంగారులు యూకె పర్యటనలో భాగంగా తొలుత స్కాట్లాండ్‌తో 3 మ్యాచ్‌ల టీ 20 సిరీస్ ఆడనుంది. సెప్టెంబరు 2వ తేదీన ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఆ తర్వాత ఆసిస్ ఇంగ్లండ్‌తో 3 టీ 20లు, 5 వన్డేల సిరీస్ ఆడనుంది. ఆస్ట్రేలియా జట్టు ఇంగ్లండ పర్యటన సెప్టెంబరు 11న ప్రారంభం కానుంది. కాగా ఇరు జట్లతో టీ 20 సిరీస్‌కు సీనియర్ ఆటగాళ్లు మిచెల్ స్టార్క్, గ్లెన్ మాక్స్‌వెల్, స్టీవ్ స్మిత్‌కు ఆసిస్ సెలక్టర్లు రెస్ట్ ఇచ్చారు. అయితే వీరు ముగ్గుర వన్డే జట్టులో భాగమయ్యారు. ఈ టూర్‌కు ఆసిస్ వన్డే, టీ 20 జట్టుకు స్టార్ ఆల్ రౌండర్ మిచిల్ మార్ష్ సారధ్యం వహించనున్నాడు. కాగా యువ ఆటగాడు కూపర్ కొన్నోలీకి తొలిసారి ఆస్ట్రేలియా జట్టులో చోటు దక్కింది. అదేవిధంగా యువ సంచలనం ఫ్రైజర్ మెక్‌గర్క్‌కు వన్డే, టీ 20 జట్టులో చోటు దొరికింది. కాగా స్కాట్లాండ్, ఇంగ్లండ్‌తో టీ 20లకుగాను ప్రకటించిన ఆస్ట్రేలియా టీమ్‌లో మిచిల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నె లీ, టీమ్ డేవిడ్, నాథన్ ఎల్లిస్, జేక్ ఫ్రిజర్-మెక్‌గుర్క్, కామెరాన్ గ్రీన్, ఆరోన్ హార్డీ, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, స్పెన్సర్ జాన్సన్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా ఉన్నారు. ఇక ఇంగ్లండ్‌తో వన్డేలకు ప్రకటించిన ఆస్ట్రేలియా జట్టులో మిచ్ మార్ష (కెప్టెన్), సీన్ అబాట్, అలెక్స్ కారీ, నాథన్ ఎల్లిస్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, ఆరోన్ హార్డీ, కామెరాన్ గ్రీన్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, స్పెన్సర్ జాన్సన్, మార్కస్ లాబుస్చాగ్నే-గ్లెన్ మాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా ఉన్నారు.

## ఆస్ట్రేలియా పర్యటనకు మహిళా టీమ్ ఖరారు

### భారత్ జట్టులో తెలుగు ప్లేయర్స్ షబ్నమ్, యశశ్రీ

ఢిల్లీ: వచ్చే నెలలో ఆస్ట్రేలియాలో పర్యటించనున్న టీమిండియా మహిళల ఎ జట్టు ఖరారైయింది. ఆస్ట్రేలియా ఎ మహిళల క్రికెట్ జట్టుతో సిరీస్‌లో పాల్గొనే భారత్ మహిళల ఎ జట్టును భారత్ క్రికెట్





కంట్రోల్ బోర్డుకు చెందిన సెలక్టర్లు ప్రకటించారు. 18 మంది సభ్యులతో కూడిన భారత్ ఎ జట్లుకు కేరళకు చెందిన ఆఫ్ స్పిన్నర్ మిన్ను మణి కెప్టెన్‌గా వ్యవహరించనుంది.
ఈ ఎ జట్టులో హైదరాబాద్ అమ్మాయి సొప్పదండి యశశ్రీ, ఆంధ్రప్రదేశ్ పేస్ బౌలర్ షబ్నమ్ షకీల్‌కు స్థానం కల్పించారు. అగస్టు 7వ తేదీ నుండి 25వ తేదీ వరకూ జరిగే ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా మహిళల ఎ జట్టుతో టీమిండియా మహిళల ఎ జట్టు 3 టీ 20లు, 3 వన్డేలు, 1 నాలుగు రోజుల మ్యాచ్ ఆడనుంది. భారత ఎ మహిళల జట్టులో మిన్న మణి (కెప్టెన్), శ్వేత సెహ్రావత్ (వైస్ కెప్టెన్), ప్రియా పూనియా, శుభ సతీశ్, తేజల్ హాసబ్‌నస, కిరణ్ నవ్‌గిరే, సజన, ఉమా చెత్రి (వికెట్ కీపర్), శిప్రా గిరి (వికెట్ కీపర్), రాఘవి బిష్త్, సైకా ఇషాక్, మన్నత్ కశ్యప్, తనుజా కన్వర్, ప్రియా మిశ్రా, మేఘన సింగ్, సయాలీ సట్గరే, షబ్నమ్ షకీల్, యశశ్రీ ఉన్నారు.



## యూరో ఛాంపియన్స్‌గా స్పెయిన్

### నాల్గోసారి ముద్దాడిన ట్రోఫీ.. 2-1 తేడాతో ఇంగ్లండ్ ఓటమి

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక యూరో ఫుట్ బాల్ కప్-2024 ఛాంపియన్స్‌గా స్పెయిన్ జట్టు నిలిచింది. చివరి వరకూ ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఫైనల్స్‌లో ఇంగ్లండ్‌ను 2-1 తేడాతో స్పెయిన్ జట్టు ఓడించింది. దీంతో నాలుగో సారి యూరో కప్ టోర్నీని ముద్దాడిన టీమ్‌గా స్పెయిన్ నిలిచింది. ఈ విజయంలో ప్రధానంగా మైకెల్ ఓయర్జాబల్ కీలక పాత్ర పోషించాడు. ఆఖరి నిముషం వరకూ హై ఓల్టేజ్ స్థాయిలో సాగిన ఫైనల్ పోరులో 86వ నిముషంలో గోల్ కొట్టిన ఓయర్జాటల్ స్పెయిన్‌కు అద్భుతమైన విజయాన్ని అందించాడు. ఈ ఫైనల్ మ్యాచ్ ఫస్ట్ హాఫ్ నీవా నేనా అన్నట్లు సాగింది. ఇరు జట్లు కూడా తొలి అర్థ భాగంలో ఒక్క గోల్ కూడా సాధించ లేకపోయాయి. ఫస్ట్ హాఫ్ ముగిసే సమయానికి స్పెయిన్, ఇంగ్లండ్ జట్లు 0-0గా నిలిచాయి. ఆ తర్వాత సెకండనహాఫ్‌లో 46వ నిముషంలో నికో విలియమ్స్ అద్భుత మైన గోల్‌తో స్పెయిన్ ఖాతా తెరిచాడు. ఇంగ్లండ్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నప్పటికీ గోల్ సాధించడంలో విఫమైంది. ఈ క్రమంలో మ్యాచ్ 60వ నిముషంలో ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ కేన్ బయటకు వెళ్లిపోయాడు. అతడి స్థానంలో ఎమీ ఫైనల్ హీరో వాట్కిన్స్ వచ్చాడు. అతడు వచిచనా కూడా ఫలితం మాత్రం మారలేదు. ఇంగ్లీష్ జట్టు నిరాశలో కూరుకుపోయిన వేళ మిడ్ ఫీల్డర్ కోల్ పామర్ 73వ నిముషంలో సంచలన గోల్‌తో తమ జట్టుకు తొలి గోల్‌ను అందించాడు. దంతో ఇరు జట్ల స్కోర్లు 1-1తో సమమయ్యాయి. మళ్లీ ఇంగ్లండ్ కమ్‌బ్యాక్ ఇవ్వడంతో స్పెయిన్ కాస్త ఒత్తిడికి గురైంది. అయితే సెకెండ్ హాఫ్ సమయం ముగుస్తున్నప్పటికీ గోల్ మాత్రం ఇరు జట్లు సాధించ లేకపోయాయి. దీంతో ఫెనాల్టీ షూటౌట్ తప్పదని అంతా భావించారు. కానీ మ్యాచ్ 86వ నిముషంలో ఓయర్జాబల్ సూపర్ గోల్‌తో స్పెయిన్‌కు చారిత్రాత్మక విజయాన్ని అందించాడు. స్పెయిన్‌కు ఇది నాలుగో యూరో కప్ టైటిల్ కావడం విశేషం. కాగా 1964, 2008, 2012 యూరో కప్ టైటిల్స్‌ను స్పెయిన్ సొంతం చేసుకుంది.

## రుణ వడ్డీరేట్లు పెంచిన ఎస్‌బిఐ

**న్యూఢిల్లీ, జులై 15:** దేశీయ అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిధుల వ్యయం ఆధారిత రుణ వడ్డీరేట్లను పెంచుతున్నట్లు సోమవారం వెల్లడించింది. కొన్ని కాలపరిమితులపై ఎంసిఎల్ఆర్‌ను 10 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. సవరించిన రేట్లు సోమవారం నుంచే అమలయ్యాయి. యేడాది కాలవ్యవధి గత ఎంసిఎల్ఆర్‌ను 8.75శాతం నుంచి 8.85శాతానికి, ఆరు నెలల కాలవ్యవధికి 8.65 శాతం నుంచి 8.75 శాతానికి, రెండేళ్లకు 8.85 శాతం నుంచి 8.95 శాతానికి, మూడేళ్ల కాలపరిమితి 8.95శాతం నుంచి 9 శాతానికి ఎస్‌బిఐ పెంచింది. దీంతో ఎంసిఎల్ఆర్ ఆధారిత లోన్ల ఇఎంఐలు మరింత భారం కానున్నాయి. ఎస్‌బిఐ ఆటో రుణాలు ఒక సంవత్సరం, వ్యక్తిగత రుణాలు 2 సంవత్సరాల ఎంసిఎల్ఆర్‌కు అనుసంధానించి ఉన్నాయి. ఎంసిఎల్ఆర్ అనేది ప్రామాణిక రుణ రేటు. నిధుల సేకరణకు బ్యాంకులకు అయ్యే వ్యయం, నిర్వహణ వ్యయం, క్యాష్ రిజర్వు రేషియో (సిఆర్ఆర్), కాలపరిమితి, ప్రీమియంలను పరిగణలోకి తీసుకుని



ఎంసిఎల్ఆర్‌ను లెక్కిస్తారు. బ్యాంకులు ఎంసిఎల్ఆర్ కంటే తక్కువకు రుణం అందించే అవకాశం ఉండదు. వివిధ కాలపరిమితులకు ఎంసిఎల్ఆర్ వేర్వేరుగా ఉంటుంది. ఎస్‌బిఐ ప్రస్తుతం గృహ రుణాలను ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేట్స్ ఆధారంగా ఇస్తోంది. దీంట్లో మాత్రం ఎలాంటి సవరణలు చేయలేదు. ప్రస్తుతం ఈ ఇబిఎల్ఆర్ 9.15శాతం ప్లస్ సిఆర్‌పి ప్లస్ బిఎస్‌పి వద్ద స్థిరంగా ఉంచింది. ప్రస్తుతం ఎస్‌బిఐ హోంలోన్ వడ్డీరేటు 8.50శాతం నుంచి 9.65శాతం మధ్య కొనసాగుతోంది. సిబిల్ స్కోర్ సహా ఇతర అర్హతలను బట్టి ఇది మారుతుంది.

## బడ్జెట్‌పైనే వేతన జీవుల ఆశలు..

**న్యూఢిల్లీ, జులై 15:** ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్10 (13ఎ) ప్రకా రం వేతన జీవులు మునుపటి సంవత్సరంలో చెల్లించిన ఇంటి అద్దెపై పన్ను మినహాయింపును కోరే అవకాశం ఉంది. వేతనంలో హెచ్‌ఆర్ఎ భాగమై ఉంటేనే దీనికి అర్హులు. ఆదాయపు పన్ను నిబంధనలు 1962 లోని రూల్ 2ఎ ప్రకారం హెచ్‌ఆర్ఎ మినహాయింపు మొత్తాన్ని నిర్ణయిస్తారు. ప్రస్తుత హెచ్‌ఆర్ఎ మినహాయింపు పరిమితిని చాలా కాలం క్రితం నిర్ణయించారు. మెట్రో, మెట్రోయేతర నగరాల్లో అద్దె చెల్లింపులు విపరీతంగా పెరగడం వల్ల ఈ మినహాయింపును ఈ సారి కేంద్ర బడ్జెట్లో క్రమబద్ధీకరించాలని వేతన జీవులు కోరుతున్నారు. ప్రస్తుతం మెట్రో నగరాలైన చెన్నై,




ముంబై, కోల్‌కతా, ఢిల్లీలో మూల వేతనంలో 50 శాతంపై హెచ్‌ఆర్ఎ మినహాయింపు కోరవచ్చు. బెంగళూరు, అహ్మదాబాద్, పుణె వంటి ఇతర పెద్ద నగరాల్లో ఇది 40శాతంగా కొనసాగుతోంది. అద్దె భారం భారీగా పెరిగిన నేపథ్యంలో 50శాతం పరిమితిని అన్ని నగరాలకు వర్తింపచేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మరోవైపు అద్దె చెల్లింపుల నుంచి మూల వేతనంలో 10శాతాన్ని తీసివేయగా వచ్చిన మొత్తాన్ని మినహాయింపు వర్తించే మొత్తం పెరుగుతుంది. వీటితో పాటు కొత్త పన్ను విధానంలోనూ హెచ్‌ఆర్ఎ మినహాయింపును అనుమతించాలని కోరుతున్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈ నెల 22 నుంచి ఆగస్టు 12 వరకు జరగనున్నాయి. 23న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 22న ఆర్థిక సర్వేను సభకు సమర్పిస్తారు. ఈ యేడాది ఎన్నికల సంవత్సరం కావడంతో ఫిబ్రవరి 1న 2024-25కి సంబంధించిన ఓటాన్ అకౌంట్ ప్రవేశపెట్టారు. ఇప్పుడు పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. భారత్‌ను ప్రపంచ దేశాలతో పోటీపడేలా ముందుకు నడిపించడమే ఈ సారి తన లక్ష్యమని ప్రధాని మోడీ ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో కొత్త బడ్జెట్‌పై అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## రిటైల్ డిజిటల్ చెల్లింపులు రూ.584 లక్షల కోట్లు!




**న్యూఢిల్లీ, జులై 15:** దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు అత్యంత వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో రిటైల్ డిజిటల్ చెల్లింపు 2030 నాటికి ప్రస్తుతం కంటే రెట్టింపు స్థాయిలో ఏడు లక్షల కోట్ల డాలర్లు అంటే రూ.584.6 లక్షల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని కెయిర్నె, అమెజాన్ పే సంయుక్త అధ్యయనం పేర్కొంది. 'హౌ అర్బన్ ఇండియాపేస్' పేరుతో విడుదల చేసిన నివేదికలో డిజిటల్ చెల్లింపుల అవకాశాలు వినియోగదారుల కొనుగోళ్ల ధోరణిలో సమగ్ర మార్పులకు ఎలా దారి తీశాయనే అంశాలను పేర్కొంది. డిజిటల్ చెల్లింపుల పెరుగుదల కారణంగా ఇ-కామర్స్ రంగం 2022లో రూ.6.3 లక్షల కోట్ల నుంచి 2030 నాటికి రూ.6.7 లక్షల కోట్లకు చేరనుంది. డిజిటల్ చెల్లింపుల మద్దతుతో ఈ రంగం యేటా 21 శాతం పెరుగుతుందని అంచనా. గడచిన ఐదేళ్లలోనూ రిటైల్ డిజిటల్ చెల్లింపులు గణనీయంగా పుంజుకున్నాయి. 2012-18లో రూ.25 లక్షల కోట్ల నుంచి 2023-24లో రూ.300 లక్షల కోట్లకు పెరగడం విశేషం. 2030 నాటికి ఇది రూ.584 లక్షల కోట్లను దాటనుందని నివేదిక అంచనా వేస్తోంది. దీనికి యుపిఐ వ్యవస్థ కీలక మద్దతుగా ఉండనుంది. ముఖ్యంగా కార్డులు, డిజిటల్ వ్యాలెట్ సహా ఇతర సాధనాలు ఎక్కువ వినియోగంలోకి రానున్నాయి. ప్రస్తుతం ఇవి డిజిటల్ లావాదేవీల్లో 10శాతం వాటా కలిగి ఉన్నాయి. ముఖ్యంగా డిజిటల్ చెల్లింపులు ఇప్పుడు చిన్న పట్టణాలకు కూడా విస్తరించాయి. ఈ పట్టణాల్లోని ప్రజలు తమ రోజు వారీ లావాదేవీల్లో 65శాతం డిజిటల్‌గానే జరుగుతున్నాయని చెబుతున్నారు. పెద్ద నగరాల్లో ఇది 75శాతం వరకు ఉంది.

## శాన్‌స్టార్ రూ.510 కోట్ల సమీకరణ..

**ముంబై, జులై 15:** శాన్‌స్టార్ లిమిటెడ్ ఐపిఒ ఈ నెల 19-23 తేదీల్లో జరగనుంది. రూ.510.15 కోట్లు సమీకరించాలన్నది లక్ష్యం. 4.18 కోట్ల కొత్త షేర్ల జారీ ద్వారా రూ.397.10 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ (ఒఎఫ్ఎస్)లో 1.19 కోట్ల షేర్ల విక్రయం ద్వారా రూ.113.05 కోట్లు సేకరించనుంది. ఈ ఇష్యూకు ధరల శ్రేణి రూ.90-05. రిటైల్ ఇన్వెస్టర్లు రూ.14,250తో కనీసం 150 షేర్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఐపిఒ ద్వారా సమీకరించిన నిధుల్లో రూ.181.55 కోట్లు కంపెనీ తయారీ సామర్థ్యం పెంపునకు కావాల్సిన మూలధన వ్యయం కింద ఉపయోగించుకోనున్నట్లు శాన్‌స్టార్ లిమిటెడ్ తెలిపింది. మరో రూ.100 కోట్లు రుణ చెల్లింపులకు వినియోగించుకోనుంది. మరికొన్ని నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలకు వాడుకోనుంది. అహ్మదాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీ మొక్కల ఆధారిత ప్రత్యేక ఉత్పత్తులను తయారుచేస్తోంది. ఆహార పదార్థాల్లో అదనపు రుచి, పోషకాల కోసం కావాల్సిన స్టెబిలైజర్లు, స్వీటెనర్లు, థికెనింగ్ ఏజెంట్లు సహా వివిధ రకాల వస్తువులను అంద చేస్తుంటుంది. మహారాష్ట్రలోని ధూలె, గుజరాత్‌లోని కచ్ ప్రాంతంలో శాన్‌స్టార్ లిమిటెడ్‌కు తయారీ కేంద్రాలున్నాయి. రోజు 1100 టన్నుల తయారీ సామ ర్థ్యం ఉంది. కంపెనీ తమ ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా 49 దేశాలకు ఎగుమతి చేస్తోంది. భారత్‌లో 22 రాష్ట్రాల్లో పంపిణీ చేస్తోంది. 2021-22లో రూ.504.40 కోట్లుగా ఉన్న కంపెనీ కార్యకలాపాల ఆదాయం 2023-24 నాటికి రూ.1067.27 కోట్లకు పెరిగింది. అదే సమయంలో పన్నేతర లాభం రూ.15.92 కోట్ల నుంచి రూ.66.77 కోట్లకు చేరింది. ఈ కంపెనీ షేర్లు బిఎస్ఇ, ఎన్ఎస్ఇ ఎక్ఛేంజీల్లో నమోదు కానున్నాయి.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో సెషన్‌లో లాభాలను దక్కించుకున్నాయి. విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు, దిగ్గజ రంగాల షేర్లలో కొనుగోళ్లతో సోమవారం ఆద్యంతం సూచీలు లాభాల్లోనే కదలాడాయి. అయితే త్రైమాసిక ఫలితాల సీజను మొదలు కావడంతో పాటు టోకు ద్రవ్యోల్బణ గణాంకాలపై దృష్టిపెట్టిన ఇన్వెస్టర్లు కొంత అప్రమత్తత పాటించారు. దీంతో సూచీలు స్వల్ప లాభాలకే పరిమితమయ్యాయి. చివరికి సెన్సెక్స్ 145.52 పాయింట్ల లాభంతో 80,664.86 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 84.50 పాయింట్లు పెరిగి 24,586.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 9 పైసలు తగ్గి రూ.83.60గా ముగిసింది. ఐటి మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు రాణించాయి. నిఫ్టీలో ఒఎన్‌జిసి, శ్రీరామ్‌ఫైనాన్స్, ఎస్‌బిఐలైఫ్ ఇన్సూరెన్స్, బజాజ్ ఆటో, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, ఏసియన్ పెయింట్స్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# వాణిజ్యం

## జొమాటో, స్విగ్గీ ప్లాట్‌ఫామ్ ఫీజు పెంపు

**న్యూఢిల్లీ, జులై 15:** ఫుడ్ డెలివరీ యాప్‌లు జొమాటో, స్విగ్గీ ప్లాట్‌ఫామ్ ఫీజును పెంచాయి. ఢిల్లీ, బెంగళూరు వంటి డిమాండ్ ఉన్న నగరాల్లో ఇకపై రూ.6వసూరు చేయనున్నాయి. ఇప్పటి వరకూ ఈ ఫీజు రూ.5గా ఉంది. దీంతో 20శాతం పెంచినట్లయింది. బెంగళూరులో ప్లాట్‌ఫామ్ ఫీజును స్విగ్గీ రూ.7గా పేర్కొంది. రాయితీ తర్వాత దాన్ని రూ.6కు తగ్గించింది. జొమాటో, స్విగ్గీ ఇలా ప్లాట్‌ఫామ్ ఫీజులను పెంచడం ఇది తొలిసారేమీ కాదు. ఈ రెండు కంపెనీలు ఈ తరహా ఫీజును 2023లో ప్రవేశపెట్టాయి. రూ.2తో దీన్ని ప్రారంభించాయి. క్రమంగా పెంచుతూ వచ్చాయి. ఏప్రిల్‌లో జొమాటో 25శాతం పెంచి రూ.5 చేసింది. ఢిల్లీ, బెంగళూరు, ముంబై, హైదరాబాద్, లక్నో నగరాలకు ఈ పెంపును




వర్తింపచేసింది. వేగవంతమైన డెలివరీ కోసం ప్రియారిటీ ఫీజు పేరిట జొమాటో ప్రత్యేక రుసుమును కూడా వసూలు చేస్తోంది. ఒక్కో ఆర్డర్‌పై పొందే ఆదాయాన్ని పెంచుకోవడం కోసం ఫుడ్ డెలివరీ యాప్‌లు ఈ ఫీజును ప్రవేశపెట్టాయి. ప్రస్తుతం మార్కెట్లో జొమాటో, స్విగ్గీలదే పైచేయి. ఈ నేపథ్యంలో క్రమపద్ధతిలో ఫీజును పెంచుతూ మార్కెట్ వర్గాల స్పందనను పసిగడుతున్నాయి. తద్వారా ఆదాయంతో పాటు లాభాలను పెంచుకునేందుకు యత్నిస్తున్నాయి. జొమాటో, స్విగ్గీలకు చెందిన క్విక్ కామర్స్ వేదికలైన బ్లింకిట్, ఇన్‌స్టామార్ట్ కూడా హ్యాండ్లింగ్ ఛార్జీల పేరిట ఫీజు వసూలు చేస్తున్నాయి. బెంగళూరులో బ్లింకిట్ ఒక్కో ఆర్డర్‌పై రూ.4, ఇన్‌స్టామార్ట్ రూ.5 వసూలు చేస్తోంది. ఢిల్లీలో ఈ ఛార్జీలు వరుసగా రూ.16, రూ.5గా ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.